ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
విశాఖ సిటీ
మంగళవారం 22 ఆగస్టు 2017 | 16





హనుమంతవాక జంక్షన్

చెవులకు చిల్లులు

శబ్ద కాలుష్యం స్థాయి	
వాహనం	వచ్చే శబ్దం (డెసిబుల్స్)
ద్విచక్ర వాహనం	75- 80
మూడు చక్రాల వాహనాలు	77-80
కారు	75
భారీ వాహనం (12 టన్నుల వరకు)	80
భారీ వాహనం (12 టన్నులు దాటి)	83



నగరంలోని ప్రధాన కూడళ్లలో శబ్ద కాలుష్యం

- ప్రమాదకరస్థాయిలో హనుమంతువాక, గాజువాక జంక్షన్లు
- అదేదారిలో ఎన్ఏడీ, మద్దిలపాలెం
- ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం
- నరాలు పాడై చెవుడు వచ్చే అవకాశం వుందంటున్న వైద్యులు
- ప్రజారవాణా వ్యవస్థతోనే చెక్
- సొంత వాహనాల వినియోగం తగ్గాలంటున్న నిపుణులు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

నగరంలోని ప్రధాన కూడళ్లలో శబ్ద కాలుష్యం పరిమితికి మించిపోయింది. విశాఖలో వాయు కాలుష్యం ప్రమాదకరంగా వుందని ఇప్పటికే పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు శబ్ద కాలుష్యం కూడా ప్రమాదకర స్థాయికి చేరుకుందని నిపుణుల అధ్యయనాలు చెబుతున్నాయి. ఆంధ్ర విశ్వవిద్యాలయం పర్యావరణ విభాగానికి చెందిన విద్యార్థులు ఇటీవల నిర్వహించిన సర్వేలో ఈ విషయం తేలింది.

అధ్యయనం నిర్వహించిన కూడళ్లు ఇవి

నగరంలో వాహనాల రద్దీ ఎక్కువగా వుండే హనుమంతువాక, మద్దిలపాలెం, తాటిచెట్లపాలెం, ఎన్ఏడీ, షీలానగర్, గాజువాక జంక్షన్లను విద్యార్థులు ఇందుకు ఎంపిక చేసుకున్నారు. ప్రతిరోజు ఉదయం ఏడు నుంచి పది గంటల వరకూ, సాయంత్రం ఐదు నుంచి ఎనిమిది గంటల మధ్య ఈ జంక్షన్లలో ... మిగతా 14వ పేజీలో

భవనాలకు ఆన్‌లైన్‌లో అనుమతులు



వుడా వీసీ బసంత్‌కుమార్

- ఎన్ఏడీ ఫ్లైఓవర్‌కు రెండు టెండర్లు
- త్వరలో ఖరారు
- 18 నెలల సమయం... రూ.120-150 కోట్ల వ్యయం
- లీజు విధానంలో రో హౌసింగ్
- తెన్నేటి పార్కు నుంచి రుషికొండ వరకూ రూ.9 కోట్లతో ఫుట్‌పాత్‌ల నిర్మాణం

7

అవినీతి అంతస్థులకు రెవెన్యూ అండ



పాతగాజువాక జంక్షన్‌లో పరదాల చాటున జరుగుతున్న నిర్మాణపనులు


- ప్లాన్లు లేని కమర్షియల్ భవనాలకు ఆస్తి పన్నులు
- 100 శాతం జరిమానా వేసే అవకాశం వున్నా... మచ్చుకైనా విధించని సిబ్బంది
- పన్నుల విషయంలో నిబంధనలు పాటిస్తేనే అక్రమాలకు చెక్
- పాతగాజువాక జంక్షన్‌లోనే అనేక నిర్మాణాలు
- ఇక్కడి అక్రమ నిర్మాణాలపై హైకోర్టు అక్షింతలు
- యథాతథంగా కొనసాగుతున్న పనులు

(ఆంధ్రజ్యోతి-గాజువాక)

మహా విశాఖ ఐదో జోన్ పరిధిలో అక్రమ కట్టడాలకు జీవీఎంసీ రెవెన్యూ యంత్రాంగం పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందజేస్తోంది. అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణకు కీలకమైన ఆస్తి పన్ను విషయంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ జేబులు నింపుకుంటోంది. వాస్తవానికి ఇంటి పన్ను వేసే సమయంలో ... మిగతా 6వ పేజీలో

విగ్రహాల ఎత్తుపైనా ఆంక్షలు

8 అడుగులు దాటితే ఎక్కడికక్కడే నిమజ్జనం



- పీఓపీతో తయారుచేసిన విగ్రహాల ఏర్పాటుకు అనుమతి నిరాకరణ
- రద్దీ వేదికల వద్ద సీసీ కెమెరాలు అమర్చాలి
- దర్శన వేళలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలి
- శబ్ద కాలుష్యానికి కారకులైతే జరిమానా, జైలుశిక్ష
- మందుగుండు, డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమాలను నో

11

రేడియో పాఠాలు



అక్కయ్యపాలెం ప్రాథమిక పాఠశాలలో రేడియో పాఠాలు వింటున్న విద్యార్థులు

... మెయిన్‌లో

మాజీ ఎమ్మెల్యేపై పోలీసులకు ఫిర్యాదు



- బాకీ అడిగితే చంపేస్తానని బెదిరించారని పారిశ్రామికవేత్త ఆరోపణ

10



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీ యోగానంద్, కెన్ ఫౌండేషన్, జూమ్ కార్స్ ప్రతినిధులు

రోడ్డు ప్రమాదాల అవగాహన సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలి : సీపీ యోగానంద్

విశాఖపట్నం, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి):: కెన్ ఫౌండేషన్, జూమ్ కార్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన రోడ్ సేఫ్టీ అవగాహన సదస్సును నిర్వహిస్తున్నారు. లోకల్ వైర్ సంస్థ మద్దతుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను సోమవారం నగర పోలీస్ కమిషనర్ టి.యోగానంద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై మరిన్ని అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. 27వ తేదీ ఆదివారం ఆర్కే బీచ్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు.



బీజేపీ నగర అధ్యక్షుడు నాగేంద్ర నుంచి నియామక ఉత్తర్వులు అందుకుంటున్న విశ్వతేజ

బీజేపీ సోషల్ మీడియా కో-కన్వీనర్‌గా విశ్వతేజ

విశాఖపట్నం, ఆగస్టు 21: భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సోషల్ మీడియా కో-కన్వీనర్‌గా విశాఖపట్నానికి చెందిన నేమాలి విశ్వతేజ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ నగర అధ్యక్షుడు ఎం.నాగేంద్ర సోమవారం ఉదయం పార్టీ కార్యాలయంలో విశ్వతేజకు ఉత్తర్వులు అందజేశారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు హరిబాబు, యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డికి విశ్వతేజ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

అల్లిపురం, ఆగస్టు 21: అఖిల భారత తెలుగు సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో పలు రంగాల్లో స్ఫూర్తిదాయకంగా నిలిచే తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రతిభావంతుల నుంచి ప్రతిభా పురస్కార అవార్డులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు సంస్థ వ్యవస్థాపక జాతీయ కన్వీనర్ జి.విజయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. భారతీయ సంప్రదాయ కళలు, క్రీడలు, సమాజ సేవ, విద్య, వైద్య, విధి నిర్వహణ, ఉపాధి కల్పన తదితర రంగాల్లో స్ఫూర్తిదాయకంగా నిలిచే వారినుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఆసక్తిగలవారు రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో తమ కార్యాలయ చిరునామాకు వచ్చేనెల 27లోగా అందించాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం 9391379903 సెల్ నంబర్‌ను సంప్రదించాలని కోరారు.



చిన్న ఉద్యోగులకు వరం.. ఈఎస్ఐ స్మార్ట్ కార్డులు

కుటుంబ సభ్యులందరి ఆరోగ్యానికి భరోసా • దేశంలో ఎక్కడైనా చికిత్సలు పొందే అవకాశం

భీమునిపట్నం-రూరల్, ఆగస్టు 21: కర్మాగారాల్లో పనిచేసే కార్మికులకు కార్మిక రాజ్య బీమా సదుపాయం ఉంది. దీనివల్ల చిన్న స్థాయి ఉద్యోగులు, కార్మికులు కార్మికశాఖ ఆధీనంలో ఉన్న ఈఎస్ఐ ఆస్పత్రుల ద్వారా ఉచిత వైద్య సదుపాయాలు పొందవచ్చు. ప్రతి వారం అవసరమైన మందులను ఉచితంగా తీసుకునే అవకాశం కూడా ఉంది. ఈ సదుపాయాన్ని ప్రభుత్వ గుర్తింపు పొందిన కంపెనీలు, ప్రైవేట్ యాజమాన్య నిర్వహణలో ఉన్న సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా వర్తింపజేస్తున్నారు. ఆయా సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు స్మార్ట్ కార్డులను జారీ చేసే కార్యక్రమాన్ని కార్మికశాఖ చేపట్టింది. ఉద్యోగులకు, కార్మికులకు ప్రభుత్వపరంగా పలు సదుపాయాలు కల్పిస్తున్నారు.

ఉద్యోగపర్వం

ఇప్పటి వరకు రోజువారి కూలీ పనులు చేస్తున్న కార్మికులకు మాత్రమే వర్తింపజేస్తున్న వివిధ సదుపాయాలను ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్) కటింగ్ చేస్తున్న చిన్నస్థాయి ఉద్యోగులకు కూడా కల్పిస్తున్నారు. ఇందువల్ల వేలాది మంది చిన్న ఉద్యోగులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. ఈ ప్రయోజనాలు పొందడానికి గాను స్మార్ట్ కార్డుల పేరుతో ప్రత్యేక గుర్తింపు కార్డులను జారీ చేస్తున్నారు. ఈ కార్డులు కలిగినవారు జిల్లాలో వివిధ ప్రాంతాలలో ఉన్న ఈఎస్ఐ ఆస్పత్రులలో ఎక్కడైనా వైద్య సదుపాయాలను పొందవచ్చు.

సాధారణ కార్మికులకు, ఉద్యోగులకు వైద్య సదుపాయాలు కల్పించరు. కేవలం ఈ కార్డులు ఉన్నవారు మాత్రమే ఈ వైద్యసేవలు పొందడానికి అర్హులు. అందువల్ల అన్ని స్థాయి ఉద్యోగులకు, కార్మికులకు ఈ కార్డులను జారీ చేయడానికి అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.

ఈ కార్డులెంతో ఉపయోగకరం



ఉద్యోగులు, కార్మికులకు అందించే స్మార్ట్ కార్డుల వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయి. కార్మికులు దేశంలో ఎక్క డకు వెళ్లినా చికిత్సలు అవసరమైతే ఆయా ప్రాంతాలలో ఉన్న ఈఎస్ఐ ఆస్పత్రులలో ఈ కార్డుల ఆధారంగా చికిత్స పొందవచ్చు. ఇప్పటివరకు కార్మికులకు మాత్రమే పరిమితమైన ఈ విధానం కార్మాగారాలు, కంపెనీలలో పని చేసే చిన్నస్థాయి ఉద్యోగులకు కూడా వర్తింపజేయడం వల్ల చాలామంది లబ్ధి పొందుతున్నారు. కార్మికులు నేరుగా ఈ కార్డులు తీసుకునే విధానాన్ని మార్పు చేసి యాజమాన్యాలే తమవద్ద పనిచేసే ఉద్యోగులకు ఈ కార్డులను అందించే విధానాన్ని అమలు చేయాలి.

-అల్లు బాబూరావు, కార్మిక సంఘ నాయకుడు, తగరపువలస



స్మార్ట్ కార్డుల వల్ల ఉపయోగాలు

- ఉద్యోగులు, కార్మికులకు జారీ చేసిన స్మార్ట్ కార్డులు వారు ఉద్యోగంలో ఉన్నంతవరకు పనిచేస్తాయి.
- ఉద్యోగి పేరుతో జారీ అయిన స్మార్ట్ కార్డులను అతనితో పాటు అతని కుటుంబ సభ్యులందరూ వినియోగించుకునే అవకాశం ఉంది.
- ఉద్యోగులు ఏ ప్రాంతంలో పనిచేస్తున్నా ఈ కార్డుల ఆధారంగా దేశంలో ఎక్కడి ఈఎస్ఐ ఆస్పత్రిలోనైనా చికిత్సలు పొందవచ్చు.
- ఒకసారి ఈ కార్డు తీసుకున్న తర్వాత రెన్యూవల్ చేయించనవసరం లేదు. ఉద్యోగి/కార్మికుడు తాను బతికి ఉన్నంతవరకు వినియోగించుకునే అవకాశం ఉంది.
- ఒక కంపెనీ నుంచి మరో కంపెనీకి మారినప్పుడు మళ్లీ కొత్తకార్డును తీసుకోవాల్సిన అవసరం లేదు. ఒకసారి తీసు కున్న కార్డును ఎన్ని కంపెనీలు మారినా వినియోగించుకోవచ్చు.
- కార్డు తీసుకున్న తర్వాత ఉద్యోగి తమ కుటుంబ సభ్యుల పేర్లు, ఇతర వివరాలను సులభంగా మార్చుకోవడానికి అవకాశం ఉంది. పెళ్లి కాక ముందు కార్డు తీసుకుంటే పెళ్లయిన తర్వాత భార్య పేరును కొత్తగా చేర్చుకోవచ్చు.
- ఉద్యోగి ఈ కార్డు తీసుకున్న తర్వాత ఇతర ఇన్సూరెన్స్‌లను తీసుకున్నా వాటి ద్వారా వచ్చే అదనపు పరిహారాలను పొందేందుకు ఎటువంటి అభ్యంతరాలుండవు.
- ఇంతవరకు కంపెనీలలో శాశ్వత ఉద్యోగులుగా ఉన్నవారికి మాత్రమే ఈ కార్డులను వినియోగించుకునే అవకాశం ఉండేది. అయితే ఇప్పుడు టెంపరరీ ఉద్యోగులు కూడా ఈ కార్డు ద్వారా ప్రయోజనం పొందే అవకాశం కల్పించారు.

స్మార్ట్ కార్డులు జారీ గురించి..

- ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఈఎస్ఐసీ) సంస్థ ద్వారా ఉద్యోగులు, కార్మికులు మాత్రమే స్మార్ట్ కార్డులు పొందడానికి అర్హులు .
- వివిధ కర్మాగారాలు, చిన్న పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులు తమ కంపెనీల ద్వారా ఈఎస్ఐలో సభ్యులుగా పేర్లు నమోదు చేసుకోవాలి. ఆ తర్వాత కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలి.
- విశాఖ నగరంలోని మల్కాపురంలో ఉన్న ప్రాంతీయ కార్యాలయంలో బయోమెట్రిక్ పద్ధతిలో ఫొటోలు తీయించుకోవాలి. వీటి ఆధారంగా ఉద్యోగికి స్మార్ట్ కార్డులను జారీ చేస్తారు.
- వివిధ పరిశ్రమలు, కంపెనీల్లో నెలసరి వేతనం రూ.21,000 కంటే తక్కువ పొందుతున్న కార్మికులు, ఉద్యోగులకు మాత్రమే ఈ అవకాశాన్ని కల్పిస్తున్నారు. గతంలో రూ.15,000 లిమిట్ వుండగా, ఈ ఏడాది జనవరి నుంచి ఈ మొత్తాన్ని రూ.21,000కు పెంచడంతో మరింత మంది లబ్ధి పొందే అవకాశం కలిగింది.

- ఉద్యోగి తన స్థూల వేతనంపై 1.75 శాతం చందాగా చెల్లిస్తే యాజమాన్యం 4.75 శాతం కలిపి ప్రభుత్వానికి జమ చేస్తుంది. ఇలా చెల్లించిన వారికే స్మార్ట్ కార్డులను పొందడానికి అవకాశం ఉంది.
- ఉద్యోగులు 40 శాతం పైబడిన వికలాంగులైతే యాజమాన్యం చెలించవలసిన చందాను కేంద్ర ప్రభుత్వమే భరించి స్మార్ట్ కార్డులు జారీ చేస్తుంది.

స్మార్ట్ కార్డులను ఎలా పొందాలంటే..

ప్రభుత్వం నుంచి లైసెన్స్ పొంది కంపెనీ యాక్టు ప్రకారం వ్యాపారం చేస్తున్న సంస్థలు, ఇతర చిన్న కర్మాగారాలలో పనిచేస్తున్న వారు ఈ కార్డులను పొందే అవకాశం ఉంది. రోజువారి కార్మికులే కాకుండా గుమస్తాలు, ఎల్‌డీసీలు వంటి కిందిస్థాయి ఉద్యోగులు కూడా ఈ కార్డులను పొందవచ్చు. అయితే ఈ ఉద్యో గులకు సంబంధించిన యాజమాన్యం చెల్లించవలసిన ప్రీమియం సొమ్మును ఆయా కంపెనీలు కార్మికశాఖకు ప్రతి ఏడాది తప్పనిసరిగా చెల్లిస్తుండాలి. కార్డు పొందవలసిన వ్యక్తి తాను ఎక్కడ పనిచేస్తున్నదీ వివరాలతో కూడిన ప్లే స్లిప్పును జత చేయాలి తన చిరునామా ధ్రువీకరణకు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీని అందించాలి. యాజమాన్యం నుంచి తాను ఈఎస్ఐ పరిధిలో ఉన్నట్టు ధ్రువీకరణ తీసుకోవాలి. వీటితోపాటు రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలను జత చేయాలి.

వీటి ఆధారంగా జిల్లా కేంద్రంలో ఉన్న ఈఎస్ఐ ప్రధాన కార్యాలయానికి ఆదివారం మినహా మిగతా రోజులలో వెళ్లి దరఖాస్లులను అందిస్తే ఉద్యోగుల వేలిముద్రలు, కంటి ఐరిష్‌ను తీసుకుంటారు. వారి సిఫారసు మేరకు రాష్ట్ర కార్మికశాఖ అధికారుల సంతకంతో కార్డులను జారీ చేస్తారు. ఈ విధంగా జారీ చేసే కార్డుకు ఒక నంబర్‌ను కూడా కేటాయిస్తారు. ఇలా జారీ చేసే కార్డుకు ఎటువంటి సొమ్ము చెల్లించనవసరం లేదు. కానీ కార్డు లామినేషన్ కోసం పది రూపాయలు చెల్లించాలి. స్మార్ట్ కార్డుతో పాటు గుర్తింపు కార్డు మాదిరిగా ఉండే మరో కార్డులను కూడా కార్మికశాఖ అధికారులు అందిస్తున్నారు. వీటిని కూడా కార్మికులు తీసుకోవలసి ఉంటుంది.

యాజమాన్యాలకు ఆదేశాలివ్వాలి



విశాఖలోని చాలా కర్మాగారాలలో పని చేస్తున్న ఉద్యోగుల కోసం ప్రభుత్వానికి చెల్లించవలసిన ప్రీమియం మొత్తాలను యాజమాన్యాలు సక్రమంగా చెల్లించడం లేదు. అందువల్ల స్మార్ట్ కార్డులు తీసుకోవడానికి చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కార్మిక శాఖ ఈ కార్డులను జారీ చేస్తున్నందున ప్రీమియం విషయంలో యాజమాన్యాలకు కూడా సత్వర ఉత్తర్వులను అమలు జరిపేలా ఆదేశాలను జారీ చేయాలి కార్మిక, ఉద్యోగ సంఘాలు ఈ కార్డులను తమ సభ్యులకు అందించడానికి చొరవ తీసుకోవాలి. వీటి వినియోగం, ప్రయోజనం గురించి ప్రచారం చేయాలి.

-నాగోతి అప్పలరాజు, ఏఐటీయూసీ కార్యదర్శి, చిట్టివలస

వెబ్‌ల్యాండ్‌లో వుడా భూములు

(ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం)

ఇప్పటివరకు ప్రభుత్వ భూముల వివరాలు మాత్రమే వెబ్‌ల్యాండ్‌లో లభిస్తున్నాయి. ప్రైవేటు భూములైతే యజమానుల పేర్లు నమోదు చేస్తున్నారు. విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థ (వుడా)కు మాత్రం ఇప్పటివరకు ఆ ఏర్పాటు లేదు. ప్రభుత్వం నుంచి వుడా పెద్ద ఎత్తున భూములు తీసుకుంది. వాటిలో అత్యధికం వుడా దగ్గరే వున్నాయి. వాటి వివరాలు వెబ్‌ల్యాండ్‌లో చూస్తే ప్రభుత్వ భూములుగానే కనిపిస్తున్నాయి. వుడా పేరు ఎక్కడా కనిపించడం లేదు. దీన్ని సరిదిద్దాలని భూములపై ఎవరికి హక్కులు వుంటే వారి పేర్లు మత్రమే వెబ్‌ల్యాండ్‌లో వుండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సృజన సూచించడంతో వుడా అధికారులు దానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. భూముల కుంభకోణం వెలుగు చూసిన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం మొత్తం భూములపై దృష్టి సారించింది. వుడాకు ఇచ్చిన భూములు, వాటిలో వెనక్కి తిరిగి తీసుకున్నవి... అన్నింటికి లెక్కలు వేస్తున్నది. ఇటువైపు వుడాలోను ఆ కసరత్తు జరుగుతోంది.



- జాయింట్ కలెక్టర్ సృజన ఆదేశం
- లెక్కలు తేలుస్తున్న వుడా
- సిట్ నుంచి 22 కేసులు

ఆరు బృందాలతో సర్వే

వుడా అధికారులు రెండు నెలల నుంచి ఆరు బృందాలతో భూములను సర్వే చేయిస్తున్నారు. వుడాకు సేకరించిన భూములు, ప్రభుత్వం నుంచి తీసుకున్నవి, వాటి క్షేత్రస్థాయి పరిస్థితి ఏమిటనేది పరిశీలిస్తున్నారు. కొంతవరకు సమాచారం రాగా, సిట్ దర్యాప్తు ముమ్మరమైన నేపథ్యంలో రెవెన్యూ సిబ్బంది ఆ పనుల్లో నిమగ్నమయ్యారు. వారితో కలిసి చేయాల్సిన కొన్ని సర్వే పనులు తాత్కాలికంగా నిలిచిపోయాయి. వాటిని కూడా పూర్తి చేశాక... భూముల లెక్కలన్నీ తేల్చి వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేస్తామని, ఇకపై వుడాకు చెందిన భూములైతే అక్కడ యజమాని పేరు వుడాగా వస్తుందని వుడా ఎస్టేట్ అధికారి వసంతరాయుడు తెలిపారు.

సిట్ నుంచి 22 కేసులు

భూముల వివాదాలకు సంబంధించి సిట్‌కు పలు ఫిర్యాదులు రాగా, వాటిలో 22 కేసులకు సంబంధించిన వివరాలు సమర్పించాలని వుడాను సిట్ కోరింది. వీటిలో అత్యధికం వ్యక్తిగత వివాదాలు, లేఅవుట్ డెవలపర్, కొనుగోలుదారులకు సంబంధించినవి వున్నాయని వుడా వీసీ బసంత కుమార్ తెలిపారు. వీటిలో ఇప్పటివరకు ఆరు కేసులకు సంబంధించి వివరాలు సమర్పించామన్నారు.

వుడా భూముల సమాచారం

మొత్తం భూములు	10,390.36 ఎకరాలు
ఖాళీగా వున్నవి	3,138.07 ఎకరాలు
లే అవుట్లు వేసినవి	1,604.61 ఎకరాలు
ఇతర శాఖలకు ఇచ్చినవి	3,750.59 ఎకరాలు
ఆక్రమణలు, వివాదాలు	621.24 ఎకరాలు
ఇంకా గుర్తించాల్సినవి	1,286.00 ఎకరాలు

ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

సీతమ్మధార: పోలాల అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం నగర పరిధి 14వ వార్డు నక్కవానిపాలెంలో గల ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయంలో మహాశివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రామారావు శర్మ, అర్చక బృందం పూజ కార్యక్రమంలో పాల్గొని వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. పంచామృతాభిషేకం, వివిధ సుంగంధ ద్రవ్యాలు, పాలతో మహాశివలింగానికి అభిషేకాలు చేపట్టారు. మహాశివలింగానికి నాగభరణంతో ప్రత్యేకంగా అలంకరించి పుట్టువస్త్రాలతో సుందరంగా అలంకరించి ప్రత్యేక హారతులు ఇచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.





పాదల్లో కనిపించిన ఊసరవెల్లి

అబ్బురపరచిన ఊసరవెల్లి

పచ్చదనంతో ఉండడంతో కొత్త జీవిగా భావించిన స్థానికులు

ఆరిలోవ : హనుమంతవాక జంక్షన్ సమీపంలో గల విజయ దుర్గా కాలనీలో సోమవారం సాయంత్రం కొందరు పిల్లలు ఆడుకుంటుండగా తుప్పల్లో తొండను పోలిన ఆకు పచ్చని జీవి కనిపించింది. ఇదేదో వింతగా ఉందంటూ వారు పొదల్లో నుంచి బయటకు తీశారు. పరిసర వాసులు కూడా గమనించి ఇలాంటి జీవిని ఇంతవరకూ చూడలేదంటూ చర్చించుకున్నారు. దీంతో కొందరు ఈ జీవి ఫొటోను తీసి జూ వైద్యుడు శ్రీనివాస్‌కు పంపించారు. ఆ ఫొటోను పరిశీలించిన వైద్యుడు ఆ జీవి విభిన్న రకానికి చెందిన ఊసరవెల్లిగా నిర్ధారించారు. అనంతరం.. వైద్యుడి సలహా మేరకు ఊసరవెల్లిని చెట్ల మధ్యలో విడిచి పెట్టారు.

ఎల్‌ఈడీ బల్బుల మార్పిడికి అవకాశం

సీతమ్మధార : మరమ్మతుకు గురైన ఎల్‌ఈడీ బల్బులను ఈపీడీసీఎల్ కేంద్రం మార్చుతున్నారు. విద్యుత్తు ఆదా కోసం కొన్నేళ్ల కిందట రెండేసి ఎల్‌ఈడీ బల్బులు చాలా వరకు పాడవడం, కాలిపోవడంతో వాటి స్థానంలో కొత్తవి ఇస్తున్నారు. ఈ ప్రక్రియను కొన్నేళ్ల కిందటే ప్రారంభించినప్పటికీ బల్బుల లభ్యత ఆధారంగా కొనసాగిస్తున్నారు. ఇటీవల వరకూ నిలిపి వేసిన ఎల్‌ఈడీ మార్పిడిని కొన్ని రోజుల కిందటే పునఃప్రారంభించారు.

ఈపీడీసీఎల్ కేంద్రం వద్ద ప్రత్యేక కౌంటర్

విద్యుత్తు బిల్లు చూపిస్తే చాలు

ఏం చేయాలి..?

విద్యుత్తు వినియోగదారులు లోగడ ఈపీడీసీఎల్ ఇచ్చిన బల్బులు పాడైపోతే వాటిని తీసుకుని సీతమ్మధారలోని ఈపీడీసీఎల్ కేంద్ర కార్యాలయం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లలో అందించాలి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కౌంటర్ తెరచి ఉంటుంది. ఆదివారం, ప్రభుత్వ సెలువు దినాల్లో ఈ కేంద్రం పని చేయదు.



సీతమ్మధారలోని ఈపీడీసీఎల్ ప్రధాన కార్యాలయం వద్ద బల్బులను అందిస్తున్న సిబ్బంది

తీసుకురావాల్సినవి..

కేవలం విద్యుత్తు బిల్లును తెస్తే సరిపోతుంది. ఆ బిల్లు నంబర్ నమోదు చేసుకుని, వెంటనే బల్బులను అందిస్తారు. మరెలాంటి ఆధారాలు అవసరం లేదు. కేవలం ఒక్క బల్బు పాడైన వారు కూడా బల్బు మార్పిడికి అవకాశం ఉంది.

ఎక్కడ..?

కేవలం సీతమ్మధారలోని ఈపీడీసీఎల్ కార్యాలయం వద్ద ఇస్తున్నారు. నగరంలోని ఏ ప్రాంతంలోని వారైనా ఇక్కడే మార్చుకోవాలి. ఈ బల్బులను పూర్తిగా ఉచితంగా మార్పిడి చేస్తున్నారు. ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243 ikm.krishnamurty@gmail.com

• భీమిలిలో పందుల బెడద

పర్యాటకుల రాకపోకలతో ప్రత్యేకత సంతరించుకున్న భీమిలిలో పందుల సంచారం ఎక్కువగా ఉంది. ఇవి అన్ని వార్డుల్లో కలియ తిరుగుతున్నాయి. పందుల పెంపకందారులు పట్టణ శివారు ప్రాంతాల్లో ఉంటూ వీటిని పట్టణంలోకి విడిచిపెడుతున్నారు. వీటిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ అధికారులకు అనేకమార్లు ఫిర్యాదు చేశాం. ఇప్పటికైనా వారు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నాం.

-టి.సూర్యారావు, భీమునిపట్నం

మట్టి గణపతి ప్రతిమలపై అవగాహన పోస్టర్



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జడ్జీ సన్యాసినాయుడు

భీమునిపట్నం: పర్యావరణ పరిరక్షణకు దోహదపడే మట్టి వినాయక ప్రతిమలపై ప్రజలకు అవగాహన కలిగించేలా స్టూడెంట్స్ యునైటెడ్ నెట్‌వర్క్ అధ్యక్షుడు బసవ కృష్ణమూర్తి పోస్టర్‌ను రూపొందించారు. ఈ మేరకు బీమిలి జడ్జీ సన్యాసినాయుడు తన చాంబర్‌లో సోమవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ ఏసీపీ ఉమామహేశ్వరరావు, టీపీఆర్వో శ్రీనివాసరావు, ఏఈలు స్నేహ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

అలంకారప్రాయంగా హైమాస్ట్ లైట్లు

మధురవాడ : జీవీఎంసీ 5వ వార్డు పరిధిలోని మారికివలస రాజీవ్‌గృహకల్ప కొత్తకాలనీలో పలుచోట్ల ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు వెలగక పోవడంతో రాత్రి వేళల్లో రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు.ఈ కాలనీలో 106-155 బ్లాకుల మధ్య ఐదుచోట్ల హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయగా, ప్రస్తుతం ఇవి వెలగడం లేదు. రాత్రి వేళల్లో అంధకారం అలుముకుంటోందని, వీధికుక్కల సంచారంతో పాటు పాములు, విషపురుగులు రోడ్డుపైకి వచ్చేస్తున్నాయని కాలనీవాసులు తెలిపారు. జీవీఎంసీ వీధి దీపాల నిర్వహణ అధికారులు స్పందించి వాటికి మరమ్మతులు చేపట్టాలని కోరారు.

స్కూల్ విద్యార్థులకు రేడియో పాఠాలు

మహారాణిపేట: జీవీఎంసీ 21వ వార్డు అఫీషియల్ కాలనీలోని జీవీఎంసీ అచ్యుతరామ పాఠశాలలో నాల్గవ తరగతి విద్యార్థులకు రేడియో ద్వారా పాఠాలు వినిపించే కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. రోజూ ఉదయం 11 నుంచి 11.30 వరకు ఈ కార్యక్రమం ఉంటుంది. ప్రారంభ కార్యక్రమంలో భాగంగా వినాయక చవితిపై విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా స్కూల్స్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ సువర్ణకుమారి మాట్లాడుతూ ఒకటి నుంచి ఐదవ తరగతి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో రేడియో ద్వారా పాఠాలు వినిపిస్తామన్నారు. వారానికి ఒకసారి ఉపాధ్యాయులకు కూడా ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తామని చెప్పారు.

గండిగుండంలో ప్రపంచ బ్యాంకు బృందం సర్వే

ఆనందపురం: మండలంలోని గండిగుండం గ్రామంలో గ్రామీణ జీవనోపాధి సేవలపై ప్రపంచ బ్యాంకు బృందం సభ్యులు సోమవారం సర్వే నిర్వహించారు. సర్పంచ్ గండ్రెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పటం ద్వారా గ్రామంలో అమలవుతున్న వివిధ రకాల సేవలతో పాటు ప్రభుత్వ పరంగా అందుతున్న సేవలపై సర్వే నిర్వహించి మహిళల నుంచి వివరాలు సేకరించారు.ప్రపంచ బ్యాంకు బృందం ప్రతినిధి పరమేశ్‌షా (గ్లోబల్ లీడ్ ఎంటర్ ప్రైజెస్) మధూష్‌గౌతమ్ (రెన్‌లాస్ ఎకనోమిస్ట్)మహిళలతో ముఖాముఖి మాట్లాడారు. గ్రామంలో జీవనోపాధి ఏ విధంగా అమలవుతోంది?, ఎంత మంది సొంత వ్యాపారాలు నిర్వహిస్తున్నారు?, మిగిలిన వారు ఏ విధంగా ఉపాధి పొందుతున్నారు? అన్న అంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పరంగా ఇంకా ఏ విధమైన సర్వీసులు కావాలి అన్న విషయాలను కూడా పరిశీలించారు.ముందుగా పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్, పెద్దలు, చిన్న వ్యాపారులు, మహిళలతో సమావేశం నిర్వహించారు. వారి నుంచి తగిన సమాచారం తీసుకున్న అనంతరం ఇంటింటికీ వెళ్లి జీవనోపాధి సర్వే నిర్వహించారు. ఈ నివేదికను ప్రభుత్వానికి అందించనున్నట్లు ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యుడు గండ్రెడ్డి శ్రీనివాసరావు, వెలుగు ఏపీడీ రామ్మోహన్, అసిస్టెంట్ క్లస్టర్ వైదేహి, ఏపీఎం సాయిప్రసాద్, వార్డు సభ్యులు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.



డ్వాక్రా మహిళల నుంచి వివరాలు సేకరిస్తున్న బృందం

గీతం ఇంజనీరింగ్ విద్యార్థులకు రెడ్‌హ్యాట్ శిక్షణ

సాగర్‌నగర్: గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ద్వారా కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మిడిల్‌వేర్, క్లౌడ్‌ఫామ్స్, ఓపెన్ స్టాక్, లీనక్స్, స్టోరేజ్, శాటిలైట్, ఎంటర్‌ప్రైజ్ వర్చువలైజేషన్ వంటి అంశాలపై ప్రపంచశ్రేణి శిక్షణ అందించడానికి రెడ్‌హ్యాట్ ఇండియా ఆసక్తిని కనబరిచింది. దీనికి సంబంధించి సోమవారం విశ్వవిద్యాలయంలో జరిగిన ప్రారంభ కార్యక్రమంలో రెడ్‌హ్యాట్ సంస్థ సీనియర్ టెక్నికల్ కన్సల్టెంట్ మనోజ్ ముఖ్యఅతిథిగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐటీ రంగానికి ప్రస్తుతం అవసరమైన నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థుల్లో పెంచడానికి కృషిచేస్తున్నామన్నారు.రెడ్‌హ్యాట్ సంస్థలు పలు శిక్షణ కార్యక్రమాలను రూపొందించిందని ముఖ్యంగా రెడ్‌హ్యాట్ సర్టిఫైడ్ సిస్టమ్స్ అడ్మినిస్ట్రేటర్, రెడ్‌హ్యాట్ సర్టిఫైడ్ ఇంజనీర్, సర్టిఫైడ్ సెక్యూరిటీ స్పెషలిస్టు వంటి కార్యక్రమాల ద్వారా ప్రపంచవ్యాప్తంగా గీతం విద్యార్థులకు అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు.గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ దేశంలోని ఐటీ రంగం నిపుణత, సమకాలీన పరిశ్రమ అవసరాలపై అవగాహన గల యువ ఇంజనీర్లను కోరుకుంటోందని తెలిపారు. గీతం విశ్వవిద్యాలయం ఇంటర్నల్ క్వాలిటీ ఎస్యూరెన్స్ సెల్ డైరెక్టర్ డాక్టర్ కె.తమ్మిరెడ్డి మాట్లాడుతూ ఐటీ రంగంలో ఎదగాలనుకునే ఇంజనీరింగ్ విద్యార్థులు తమను తాము సుశిక్షితులుగా తీర్చిదిద్దుకోవాలని, ముఖ్యంగా సమకాలీన అంశాలపై సర్టిఫికేట్ కోర్సులను పూర్తి చేసి ఉండాలని తెలిపారు. కంప్యూటర్ సైన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ పి.వి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



రెడ్‌హ్యాట్‌శిక్షణకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మనోజ్

అభ్యసనా మెలకువలపై టీచర్లకు టెలీకాన్ఫరెన్స్

పద్మనాభం: మండలంలోని పలు స్కూల్ కాంప్లెక్స్‌లలో అభ్యసన మెలకువలపై ఉపాధ్యాయులకు సోమవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయం నుంచి విద్యాశాఖ అధికారులు నిర్వహించిన ఈ కాన్ఫరెన్స్ ద్వారా విద్యార్థులు అభ్యసన చేయాల్సిన పద్ధతులపై వారికి వివరించారు. మెరుగైన బోధనా పద్ధతులు వివరించారు. పద్మనాభం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో అనంతవరం, పద్మనాభం కాంప్లెక్స్‌లకు చెందిన ఉపాధ్యాయులు, రేవిడి, బి.తాళ్లవలస, రెడ్డిపల్లి తదితర కాంప్లెక్సుల పరిధిలోని ఉపాధ్యాయులు ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

సంప్రదాయబద్ధంగా గ్రామ బలిహరణ పూజలు

సింహాచలం : వరాహలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో సోమవారం శ్రావణమాస అమావాస్యను పురస్కరించుకుని ప్రత్యేక గ్రామ బలిహరణ పూజలు చేశారు. దీనిలో భాగంగా మధ్యాహ్నం రాజబోగం నివేదన సమయంలో ఆలయ ప్రాంగణంలోని హోమకుండంలో విశేష హోమాన్ని దేవాలయ ఇన్‌చార్జి ప్రధానార్చకుడు గొడవర్తి గోపాల కృష్ణమాచార్యుల పర్యవేక్షణలో నిర్వహించారు.

అనంతరం సుదర్శన పెరుమాళ్‌ను పల్లకీలో ఉంచి సింహగిరి మాడవీధుల్లో తిరువీధి నిర్వహించారు. ఇదే సమయంలో మాడవీధులోని అష్టదిక్పాలకులకు ఆరాధనలు చేసి గ్రామబలిహరణ జరిపారు.



బలిహరణ పూజలు చేస్తున్న అర్చకులు

ఉచిత నేత్ర పరీక్షలు

భీమునిపట్నం: భీమిలి సత్య సాయి బాబా సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహించారు. విశాఖ ఐ ఆస్పత్రి టెక్నీషియన్లు ఇ.సాయికృష్ణ, సుజాత, డి.ధనలక్ష్మి, ప్రభాకర్ 90 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సమితి కన్వీనర్ బాలా మాస్టార్, కో-కన్వీనర్ ఆర్.కరుణాకర్, మాజీ సమితి అధ్యక్షుడు పల్లా బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

ఆనందపురం: మండలం గిడిజాల పంచాయతీ దిబ్బడిపాలెం గ్రామ శివారు తోటలో పేకాట ఆడుతున్న ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.8వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. తోటలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న సీఐ ఆర్.గోవిందరావు, ఎస్ఐ గణేష్ దాడి చేసి లగుడు.అర్జునరావు, లగుడు.సతీష్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.8వేలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

విద్యుత్తు తీగల ఏర్పాటు పనులు

భీమునిపట్నం(రూరల్): మండలంలో విద్యుత్తు తీగలను మారుస్తున్నారు. పాత తీగలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేస్తున్నారు. నిర్వహణ పనుల వల్ల ఆయా ఫీడర్ల పరిధిలో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ సరఫరా నిలిపివేస్తున్నారు. అయితే నిర్వహణ పనుల వల్ల సరఫరా నిలిపివేస్తున్నట్టు అధికారులు ముందస్తు సమాచారం అందించాలని వినియోగదారులు కోరుతున్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

కొమ్మాది : సాయిరాంకాలనీలోని గౌరీ శంకర ఆలయంలో శ్రావణ బహుళ అమావ్యాస, సోమవారాన్ని పురస్కరించుకుని స్వామికి పంచామృత అభిషేకం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఆలయ ధర్మకర్త బోర చిరంజీవి రెడ్డి, గుమ్మడి మధు, జి.యోగేశ్వరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సినిమా గైడ్

తగరపువలస
తాతా: మాయా మహల్

చిట్టివలస
సప్తగిరి: ఫిదా

గణేష్: గౌతమ్ నంద

మధురవాడ
దుర్గ: నక్షత్రం

భీమిలి బీచ్‌ను సుందరంగా తీర్చిదిద్దాలి



జడ్పీ సన్యాసినాయుడికి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

భీమునిపట్నం: భీమిలి బీచ్‌ను సుందరంగా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకోవాలని టీడీపీ భీమిలి జోన్ నాయకులు జోనల్ కమిషనర్ బంటు సన్యాసినాయుడిని కోరారు. ఈ మేరకు సోమవారం గ్రీవెన్స్‌లో భీమిలి జోన్ టీడీపీ అధ్యక్షుడు గంటా నూకరాజు వినతిపత్రం సమర్పించారు. హుద్‌హుద్‌కు ముందు బీచ్ ఎంతో ఆకర్షణీయంగా వుండేదని, ఇప్పుడు కళావిహీనంగా తయారైందని ఆవేదన చెందారు. అందువల్ల, టూరిజం నిధులతోగాని, జీవీఎంసీ నిధులతో గాని తీరాన్ని అందంగా తీర్చిదిద్దాలని కోరారు. అలాగే పట్టణంలో పాడుబడిన మంచినీటి బావుల పైకప్పులపై ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో టీడీపీ నాయకులు పెంటపల్లి యోగేశ్వరరావు, కనకల అప్పలనాయుడు, గిడుతూరి శ్రీనివాసరావు, మారోజు సంజీవికుమార్ ఉన్నారు.

జపాన్ సదస్సుకు గీతం ప్రొఫెసర్



సాగర్‌నగర్: జపాన్‌లోని క్యోటో నగరంలో 27వ తేదీ నుంచి జరగనున్న అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో ప్రసంగించేందుకు గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ రసాయనశాస్త్రం విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం.శరత్‌చంద్రబాబు ఆహ్వానం అందుకున్నారు.ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ మెటీరియల్స్ రీసెర్చ్ సొసైటీ, జపాన్ మెటీరియల్స్ రీసెర్చి సొసైటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ సదస్సులో నోబెల్ బహుమతి గ్రహీత సుజూకుతో పాటు జరిగే చర్చాగోష్ఠిలో ప్రొఫెసర్ శరత్‌చంద్రబాబు కార్బన్‌బేస్డ్ నానో మెటీరియల్స్ అండ్ నానో కాంపోజిట్స్ ఫర్ హైడ్రోజన్ స్టోరేజ్ అనే అంశం పై ప్రసంగించనున్నారు. ప్రొఫెసర్ శరత్‌చంద్రబాబును గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.అరుణలక్ష్మి అభినందించారు.

అప్పన్నను దర్శించుకున్న దివ్యదర్శనం యాత్రా బృంద సభ్యులు



ఆలయంలో దివ్యదర్శనం భక్తులు

సింహాచలం : రాష్ట్ర దేవాదాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దివ్యదర్శనం పథకంలో భాగంగా సోమవారం సింహాద్రి అప్పన్నను 180 మంది భక్తుల బృందం దర్శించుకుంది. వీరంతా శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలం శ్రీముఖలింగం, నడిగిరిపేట తదితర ప్రాంతాలకు చెందిన వారు. దివ్యదర్శనం యాత్రాబృందం సభ్యులకు రాజగోపురం ద్వారా ప్రవేశం కల్పించి స్వామివారి దర్శనాలు కల్పించారు. వారికి స్వామి ప్రసాదం అందించారు.

డిజిటల్ ఇండియాలో భీమునిపట్నం

భీమిలిలో జీఐఎస్ సర్వే ప్రారంభం

భీమునిపట్నం: డిజిటల్ ఇండియాలో ఇక నుంచి భీమునిపట్నంను కూడా చూడొచ్చు. ఈ పట్టణంలో ఏ ఒక్కరి అడ్రస్‌ను తెలుసుకోవడానికి ఇబ్బందులు పడనవసరం లేదు. గూగుల్‌లోకి వెళ్లి నేరుగా సంబంధిత చిరునామాకు చేరుకోవచ్చు. దీని కోసం పట్టణంలో జియోలాజిల్ ఇన్‌ఫర్మేషన్ సిస్టం జీఐఎస్ సర్వే ప్రారంభమైంది. ఈ సర్వేలో శాటిలైట్ ద్వారా మొత్తం రహదారులు, వీధి దీపాలు, డ్రైనేజీల నుంచి ఇంటి వివరాలతో సహా పూర్తి వివరాలను కంప్యూటరీకరణ చేస్తారు. ఈ సర్వేలో ఆన్‌లైన్‌లో ప్రతి ఇంటికి శాస్త్రీయ పద్ధతిలో రూపొందించిన ఒక కొత్త ఇంటి నంబరు కేటాయిస్తారు. ఈ నంబరు రాష్ట్రంలో ఒక క్రమపద్ధతిలో ఉంటుందని జోనల్ కమిషనర్ బంటు సన్యాసినాయుడు తెలిపారు. ఈ సర్వే వల్ల



జీఐఎస్ సర్వేపై జడ్పీతో చర్చిస్తున్న దారషా ప్రతినిధుల

భవిష్యత్తులో భీమిలి జోన్ ప్రజలకు పౌరసేవలు తక్షణం అందేలా, పట్టణ సమగ్ర అభివృద్ధికి, జోన్‌ను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడానికి ఎంతో దోహదపడుతుందని చెప్పారు. ఈ సర్వేకు ప్రపంచ బ్యాంకు నిధులు సమకూరుస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ సర్వే దారషా కంపెనీ నిర్వహిస్తోందని చెప్పారు. పూర్తి వివరాలను ఆ కంపెనీ సేకరిస్తుందని, అందువల్ల ఇంటింటికీ వచ్చే ఈ కంపెనీ ప్రతినిధులకు ప్రజలు వివరాలు అందించి డిజిటల్ ఇండియాలో భీమునిపట్నం చేరేలా, అభివృద్ధికి దోహదపడాలని కోరారు.

ఈ విషయమై, భీమిలి జోనల్ కార్యాలయంలో జడ్పీ బి.సన్యాసినాయుడుకు ఆ కంపెనీ ప్రతినిధులు ఒక ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో దారషా కంపెనీ ప్రతినిధులు శ్రీనివాస్, లీలాప్రసాద్, ఇంద్రలీలా రెడ్డి, ఏపీఎండీసీ ఓఎస్‌డీ వెంకటేశ్వర్లు, టీటీసీపీ జీఐఎస్ సెల్ ప్రతినిధులు పి.శ్రీనివాస్, సుధాకర్, చలపతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

స్మార్ట్‌సిటీ హ్యాక్‌థాన్‌లో గీతం విద్యార్థుల ప్రతిభ

నానో పెయింటింగ్‌తో సౌరశక్తి ఉత్పాదన

సాగర్‌నగర్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి, హైదరాబాద్‌లోని అమెరికన్ కాన్సులేట్ జనరల్ కార్యాలయం, గర్ల్స్‌ఇన్‌టెక్ ఫౌండేషన్ సంస్థ, వేవ్ ల్యాబ్స్, ఏఐసీటీఈ, ఐబీఎం సంస్థ సంయుక్తంగా నగరంలో ఆదివారం నిర్వహించిన స్మార్ట్‌సిటీ హ్యాక్‌థాన్‌లో గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.దాదాపు 450 మంది విద్యార్థులు 49 బృందాలుగా ఏర్పడ్డారు. ఈ హ్యాక్‌థాన్‌లో ఆకర్షణీయ నగరాలకు సరికొత్త సాంకేతిక ఆలోచనలు అందించే విధంగా యువతకు పోటీలు నిర్వహించారు.ఇందులో గీతం విశ్వవిద్యాలయం ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థినులు డి.విలేఖ, వికృష్ణమేఘన, ఎస్.శ్వేత కంప్యూటర్ , సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థినులు సంతోషి రక్షిత, ఆర్.శివంగి, నుపూర్‌బిశ్వాస్ ఒక బృందంగా ఏర్పడి ఈ పోటీలలో పాల్గొన్నారు. గీతం విద్యార్థినులు నానో సోల్ పేరిట నానో మెటీరియల్‌తో తయారైన పెయింట్‌లను వివిధ నిర్మాణాలలో, వస్తువులలో ఉపరితలంపై పూయడం ద్వారా సౌరశక్తిని విద్యుత్ శక్తిగా అవసరాలకు తగిన విధంగా మార్చుకోవచ్చునని నివేదికను సమర్పించారు.ఈ నానో పెయింటింగ్ ద్వారా సౌరశక్తి



ప్రతిభ కనబరిచిన గీతం విద్యార్థులు

బ్యాటరీలలో నిల్వ ఉండి అవసరమైనప్పుడు వాడుకోవచ్చునని, తద్వారా ప్రజల విద్యుత్ బిల్లుల్లో భారం తగ్గుతుందన్నారు. ఇలా ఉత్పత్తి అయిన విద్యుత్‌ను నేషనల్ పవర్ గ్రిడ్‌కు అనుసంధానం చేసుకోవచ్చునని తెలిపారు.దీనికి సంబంధించి ప్రత్యేకంగా మొబైల్ యాప్‌ను సైతం విద్యార్థినులు ఈపోటీలలో భాగంగా తయారు చేసి ప్రదర్శించారు. గీతం విద్యార్థినుల ఆలోచనలను అత్యుత్తమమైనవిగా న్యాయ నిర్ణేతలు నిర్ణయించి బహుమతి అందజేశారు. కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, ఈసీసీ విభాగాధిపతి ప్రొఫెసర్ పి.వి.వై.జయశ్రీ తదితరులు విద్యార్థినుల ప్రతిభను అభినందించారు.

మండలంలో మందకొడిగా వరి నాట్లు

పద్మనాభం : వర్షాభావం వల్ల మండలంలో కరవు ఛాయలు అలముకుంటున్నాయి. ఈఖరీఫ్ కాలంలో చాలినంత వర్షాలు కురవకపోవడంతో ఆగస్టు నెల గడచిపోతున్నా, వరినాట్లు మందకొడిగా సాగుతున్నాయి. వేలాది రూపాయలు వెచ్చించి భూమికి సత్తువ కల్పించడంతో పాటు అనేక కష్టాలను అనుభవించి వరినారు వేయగలిగినా, నాట్లు మాత్రం వేయలేకపోయారు. ఈమండలంలోని పల్లపు పంటలలో వరి ప్రధాన పంట కాగా, 21 పంచాయతీలలో సుమారు ఆరు వేల ఎకరాలలో ఈపంటను సాగుచేస్తున్నారు. కాగా చాలా గ్రామాలలో నేటికీ నీటివసతి లేక నాట్లు వేయలేక పోయారు. ఇప్పటి వరకు సుమారు వెయ్యి ఎకరాలలోపు వరినాట్లు వేశారు. అది కూడా విలాస్‌ఖాన్‌పాలెం, మద్ది, పాండ్రంగి, కృష్ణాపురం తదితర గ్రామాలలో బోరుబావులు ఉన్నచోట్ల మాత్రమే వరినాట్లు వేయగలిగారు. సుమారు 17 పంచాయతీలలో నాట్లు వేయడం కోసం ఆకాశం



బోరుబావులు ఉన్న చోట్ల నాట్లు వేస్తున్న దృశ్యం

వైపు ఆశగా ఎదురు చూస్తున్నారు. గత మూడు నెలలుగా సరైన వర్షాలు కురవకపోవడంతో చెరువులు నిండలేదు. దీంతో ఆయా చెరువుల ఆయకట్టుకింద ఉన్న భూములు బీడువారుతున్నాయి. అలాగే మెట్ట పంటలైన వేరుశనగ, కంది పంటల విస్తీర్ణం కూడా ఈ మండలంలో గణనీయంగా తగ్గిపోయింది.

జిల్లా స్థాయి కరాటే, యోగాలో భీమిలి విద్యార్థుల ప్రతిభ

భీమునిపట్నం: గాజువాక రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి కరాటే, సీతమ్మధార శ్రీకృష్ణమందిరంలో జరిగిన జిల్లా స్థాయి యోగా పోటీల్లో భీమిలికి చెందిన పలు విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొని విశేష ప్రతిభ కనబర్చడంతో పతకాలు కైవశం చేసుకున్నారు.

భీమిలి ది సన్ స్కూల్ విద్యార్థులు కరాటేలో ఎస్.హేమంత్, వి.రోహిత్, ఎన్.ద్రాక్షాయిని, ఎస్.జాన్‌మనోహర్‌లు బంగారుపతకాలను, వై.శ్యామ్, కె.వంశీ, ఎం.జయరావు సిల్వర్ పతకాలను కైవశం చేసుకున్నారు. వీరిని ఆ స్కూల్ కరస్పాండెంట్ కె.శ్రీనివాసరావు అభినందించారు. అలాగే, భీమిలి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయానికి చెందిన విద్యార్థినులు కరాటేలో ఎ.లహిత, ఎ.రమ, కె.భవ్య, డి.శిరీష, కె.పద్మ బహుమతులు పొందారని ఆ స్కూల్ ప్రత్యేకాధికారిణి గ్రేస్ లిల్లీ తెలిపారు. కరాటే మాస్టర్ ఎం.వి.రమణను అభినందించారు.

భీమిలి జెజే పవర్ జిమ్ విద్యార్థినులు జి.గౌరమ్మ, బి.లక్ష్మి, కె.వైష్ణవి యోగాలో ప్రథమ స్థానాన్ని పొందడంతో పాటు సెప్టెంబర్‌లో తిరుపతిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని జిమ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి నల్లా శ్రీనివాసరావు తెలిపారు. తర్ఫీదు ఇచ్చిన ఎం.వి.రమణను అభినందించారు.

సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలి

- ఉద్యోగులకు పెన్షన్ విధానాన్నే అమలు చేయాలి
- ఏపీటీఎఫ్ ఉత్తరాంధ్ర గౌరవాధ్యక్షుడు సింహాద్రప్పడు

సీతమ్మధార : ఉద్యోగులకు పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, కొత్తగా అమలులో తెచ్చిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ (సీపీఎస్) విధానాన్ని రద్దు చేయాలని ఏపీటీఎఫ్ ఉత్తరాంధ్ర గౌరవాధ్యక్షుడు జి.సింహాద్రప్పడు కోరారు. సీతమ్మధార పీ అండ్ టీ కాలనీలో గల ఎన్ఎంసీహెచ్ పాఠశాలలో గ్రేటర్ విశాఖ ఏపీసీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం మిలియన్ మార్చ్ పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సింహాద్రప్పడు మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 1న విజయవాడలో 1.87 లక్షల ఉద్యోగులతో మిలియన్ మార్చ్‌ను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎన్జీవోలు, ఉద్యోగులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మిలయన్ మార్చ్‌కు ఏపీ ఎన్‌జీఎంఎస్, ఏపీ జేఏసీ, అమరావతి, ఎఫ్ఎఫ్‌టీవో అండ్ జేఏసీటీవో ఇతర అన్ని ఉద్యోగ సంఘాలు మద్దతు ప్రకటించాయన్నారు. సీపీఎస్ విధానం రద్దు చేసి ఉపాధ్యా, ఉద్యోగులదరికీ పాత పెన్షన్ విధానం కొనసాగించాలని ఉపాధ్యాయులంతా ఏకకంఠంతో కోరారు.

ఈ కార్యక్రమంలో ఏపీసీపీఎస్ఈఎ విశాఖ అర్బన్ అధ్యక్షుడు బి.దేముడుబాబు, ప్రధాన కార్యదర్శి ఎస్.కరణాకర్, ఎన్ఎంసీహెచ్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు డి.రాంప్రసాద్, ఇతర పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

వారానికో పంచాయతీలో బస

జిల్లా అధికారులకు

కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆదేశం

24 నుంచి అమలు

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని, అధికారులు పల్లెకు వెళ్లి రాత్రిబస చేసి సంక్షేమ పథకాల అమలుతీరును తెలుసుకోవాలని కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మీకోసం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అధికారులనుద్దేశించి మాట్లాడారు. ప్రజలే ముందు- ప్రజా సంక్షేమమే ధ్యేయం నినాదంతో ప్రభుత్వం ముందుకెళుతున్నదని, ఈవారం నుంచి ప్రతి అధికారి పల్లెల్లో ఒక్కరోజు రాత్రి బస చేసి సమస్యలు తెలుసుకోవాలని కోరారు. గురువారం నుంచే ప్రతి అధికారి వారంలో ఒక రోజు ఒక గ్రామ పంచాయతీలో రాత్రి బస చేసేలా షెడ్యూల్‌ను రూపొందించుకోవాలని సూచించారు. పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో కాలినడకన తిరిగి, అభివృద్ధి పనులను సమీక్షించాలన్నారు. క్షేత్ర పర్యటనలతోనే ప్రజా సమస్యలపై అవగాహన ఏర్పడుతుందన్నారు. పంచాయతీ కార్యాలయం, పాఠశాలలు, వసతిగృహాలు, ఆస్పత్రులు,



ప్రజావాణిలో వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్

ఇతర ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ చేసి ఉద్యోగుల పనితీరును సమీక్షించాలన్నారు.

మీకోసం-ప్రజావాణికి 315 దరఖాస్తులు

కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన మీకోసం-ప్రజావాణి కార్యక్రమానికి 315మంది హాజరై సమస్యలపై వినతులు అందజేశారు. కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జేసీ సృజన ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. గృహాలు, భూ వివాదాలు, పింఛన్ల మంజూరు ఇతర సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు.

డయల్ యువర్ కలెక్టర్‌కు 13 ఫోన్‌కాల్స్

కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన డయల్‌యువర్ కలెక్టర్ కార్యక్రమానికి 13 ఫోన్‌కాల్స్ నుంచి 15 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదులకు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జేసీ సృజన, డిప్యూటీ కలెక్టర్లు సత్తిబాబు, గోవిందరాజులు సమాధానాలిచ్చారు. విశాఖలో 23వ వార్డు నుంచి ఈశ్వరరావు మాట్లాడుతూ ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారని, పాదచారులకు ఇబ్బందిగా ఉందన్నారు. దీనిపై అధికారులతో పరిశీలించి చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. నగర పరిధిలో 6 ఫోన్‌కాల్స్ రాగా, గ్రామీణ మండలం నుంచి 9 ఫిర్యాదులు అందాయి.

అక్రమార్కులపై విచారణ ?

కూర్మన్నపాలెం: జీవీఎంసీ 55వ వార్డు జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం నివాస గృహాల విషయంలో అక్రమాలకు పాల్పడిన వారిని దువ్వాడ పోలీసులు గుర్తించి విచారణ నిర్వహిస్తున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం గృహాల కేటాయింపులో పలు అక్రమాలు చోటు చేసుకున్నాయని గతంలో పలుమార్లు స్థానికులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో గతంలో అధికారులు ఈ విషయంపై విచారణ జరిపారు.

ఇప్పుడు అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకునేందుకు పోలీసులు విచారణ నిర్వహిస్తున్నట్టు తెలిసింది. ఈవిషయంపై దువ్వాడ సీఐ ఎన్.సాయిని సంప్రదించగా దీనిపై దర్యాప్తు నిర్వహిస్తున్నామని సంబంధిత పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.

కార్మిక సంక్షేమమే ఎన్‌ఎంయూ లక్ష్యం

యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు

విశాఖపట్నం: ఆర్టీసీ కార్మిక సంక్షేమం కోసం నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్‌ఎంయూ) కృషి చేస్తుందని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై శ్రీనివాసరావు అన్నారు. యూనియన్ ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా యూనియన్ విశాఖ రీజనల్ కమిటీ సోమవారం మద్దిపాలెం డిపో ఆవరణలో గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహించింది. ఈ సభకు శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై యూనియన్ వ్యవస్థాపకులు రామ్మోహన్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీకి అనుబంధం కాకుండా ఆర్టీసీ కార్మికులతోనే అనుబంధం పెంచుకొని నిరంతరం వారి బాగోగుల కోసం ఎన్‌ఎంయూ పనిచేస్తుందన్నారు. యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.నందగోపాల్, జోనల్ అధ్యక్షులు కె శ్రీనివాసరాజు, జోనల్ కార్యదర్శి పీవీవీ మోహన్ యూనియన్ నాయకులు ఎంవీఆర్ మూర్తి, పీపీఎం రాజు, వి. అప్పారావు, ఎస్‌ఎస్ బాబు, ఏకే శివాజీ, జేఎం నాయుడు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు

అవినీతి అంతస్థులకు రెవెన్యూ అండ!

(మొదటి పేజీ తరువాయి)

స్థలానికి సంబంధించిన పత్రాలు, ఇంటి ప్లాను పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించాలి. ఆ తరువాతే పన్ను నిర్ణయించాలి. ఈ సమయంలో సవాలక్ష ప్రశ్నలు వేస్తారు. పదేపదే కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటారు. కానీ వాగులు, గెడ్డలు, ప్రభుత్వ స్థలాల్లో చేపట్టే నిర్మాణాలకు మాత్రం రెవెన్యూ సిబ్బంది కిమ్మనకుండా పన్నులు వేసేస్తున్నారు. ఈ ఆస్తి పన్ను ఆధారంగా ఆక్రమణదారులు విద్యుత్ కనెక్షన్లు పొందుతున్నారు.

నూరుశాతం జరిమానా విధించవచ్చు

అక్రమంగా చేపట్టే నిర్మాణాలకు జీవీఎంసీ రెవెన్యూ అధికారులు ఇంటి పన్ను నూరు శాతం అదనంగా (జరిమానా కింద) విధించవచ్చు. కానీ ఆ విధంగా ఒక్కటంటే ఒక్క వాణిజ్య భవనానికి కూడా విధించిన దాఖలాలు లేవు. పత్రాలన్నీ సక్రమంగా సమర్పించినట్టే పన్నులు వేసుకుంటూ పోతున్నారు. కమర్షియల్ భవనాలకు నూరుశాతం జరిమానా విధించే ప్రక్రియను అమలు చేస్తే..ఒక్క భవనం కూడా అక్రమంగా వెలిసే ప్రసక్తి వుండదు. కానీ అక్రమ సంపాదనను వదులుకోలేక సిబ్బంది అక్రమ కట్టడాల నిర్మాణదారులను ప్రోత్సహిస్తున్నారు. ప్రభుత్వ స్థలాల్లో చేపట్టే నిర్మాణాలకు ఆస్తి పన్ను వేసేందుకు రూ.ఐదు వేల నుంచి పైన వసూలు చేస్తున్నారు. మరి కమర్షియల్ భవనాల నుంచి ఎంత వసూలు చేస్తూ మిన్నకుంటున్నారో..ఉన్నతాధికారులే నిగ్గు తేల్చాలి.

న్యాయస్థానం మొట్టికాయలు వేస్తున్నా...

నగరంలో ఎక్కడా లేని విధంగా గాజువాక ప్రాంతంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై



పాతగాజువాక జంక్షన్‌లో నిర్మాణపనులు

న్యాయస్థానాలు మొట్టికాయలు వేస్తున్నా...జీవీఎంసీ సిబ్బందికి పట్టడం లేదు. ప్రభుత్వ స్థలాలు, వుడా స్థలాల్లో అడ్డగోలుగా చేపట్టిన నిర్మాణాలపై గత ఏడాది హైకోర్టు సీరియస్ అయిన సందర్భాలు వున్నాయి. ఆయా భూముల్లో నిర్మాణాలను క్రమబద్ధీకరించవద్దని, పలు నిర్మాణాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీఅయ్యాయి. సర్వే నంబరు 67లోని ప్రభుత్వ స్థలంలో, వుడా స్థలంలో చేపట్టిన నిర్మాణాల విషయంలో ఈ విధంగా ఆదేశాలు జారీచేసింది. అయినప్పటికీ ఇక్కడి నిర్మాణాలకు ఎటువంటి బ్రేకులు పడడం లేదు. కూర్మన్నపాలెంలోని ఒక హోటల్ నిర్మాణంపైనా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించినా..కేవలం పారాపెట్ వాల్ తొలగించి సిబ్బంది చేతులుదులుపుకున్నారు. ఆ తర్వాత సదరు నిర్మాణదారుడు మళ్లీ కోర్టును ఆశ్రయించి స్టేను పొందాడు.

పరదాల చాటున కొనసాగుతున్న పనులు

అక్రమ నిర్మాణాలపై సోమవారం 'అవినీతి అంతస్థులు' శీర్షికన 'ఆంధ్రజ్యోతి' కథనం ప్రచురించినా నిర్మాణదారుల్లో ఇసుమంతైనా మార్పు కనిపించలేదు. అధికారులపై వారికున్న నమ్మకమో? లేక రాజకీయ పలుకుబడి కారణమో తెలియదుగానీ...పరదాల చాటున అనేక నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. సినిమా థియేటర్ జంక్షన్‌లో పలు అక్రమ నిర్మాణాల వెనుక ఒక ప్రజాప్రతినిధి అనుచరుడి హస్తం వున్నట్టు చెబుతున్నారు. బడా నిర్మాణాలకు రూ.పది లక్షలకు బేరం కుదుర్చుకుని..అధికారులకు రూ.ఆరు లక్షలు..సదరు బ్రోకర్ రూ.నాలుగు లక్షలు చొప్పున పంచుకుంటున్నారు.

నిర్మాణాలకు ముందే అగ్రిమెంట్లు

భవన నిర్మాణాలు పూర్తికాకమునుపే వ్యాపార సంస్థలతో భవన యజమానులు అగ్రిమెంట్లు చేసుకుంటున్నారు. నెలనెలా లక్షల్లో అద్దెలు తీసుకుంటూ అడ్వాన్సులుగా మరికొన్ని లక్షలు తీసుకుని భవనాలపై పెట్టుబడులు పెడుతున్నారు. సెల్లార్ పూర్తి కాగానే..పై అంతస్థుల్లో పనులు జరుగుతుండగానే మరోవైపు వ్యాపార సంస్థలను తెరిచేస్తున్నారు. జీవీఎంసీ ఖజానాకు మాత్రం పైసా జమకావడం లేదు. పాత గాజువాక జంక్షన్‌లో వుడా డబుల్ రోడ్డులో ఎటువంటి సెల్లార్లు విడిచిపెట్టకుండా భారీ నిర్మాణాలు చేపడుతున్నారు. వాటిల్లో వ్యాపార సంస్థలు తెరుచుకున్నాక పార్కింగ్ సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. ఒక్క పాత గాజువాక జంక్షన్‌లోనే అరడజనుకుపైగా అక్రమ నిర్మాణాలు జరిగిపోతున్నాయి. అధికారులు ఆయా నిర్మాణాలపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.



పూజలు నిర్వహిస్తున్న మంత్రి గంటాశ్రీనివాసరావు దంపతులు

భైరవవాకకు పక్కా రోడ్డు నిర్మాణానికి కృషి

మంత్రి గంటా శ్రీనివాసరావు

సింహాచలం: వరాహలక్ష్మీ నృసింహస్వామి దేవస్థానం ఉపాలయంగా ఉన్న భైరవస్వామి దేవాలయానికి శాశ్వత ప్రాతిపదికన రహదారి నిర్మాణానికి కృషి చేస్తానని రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. ఆయన సతీసమేతంగా సోమవారం రాత్రి భైరవస్వామిని దర్శించుకుని పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అడివివరం సహకార సంఘం పాలక మండలి అధ్యక్షులు కర్రి అప్పలస్వామి భైరవస్వామి ఆలయానికి భక్తుల తాకిడి పెరిగిందని, అందుకు తగినట్టుగా మౌలిక వసతులు కల్పించాలని మంత్రిని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి గంటా దేవస్థానం ఈవో రామచంద్రమోహన్‌తో మాట్లాడి రోడ్డు నిర్మాణానికి గల ఇబ్బందులను తెలుసుకుని, వాటిని జిల్లా అటవీ శాఖ అధికారులతో చర్చించి, రాష్ట్ర అటవీశాఖామంత్రి దృష్టికి కూడా తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.



భైరవస్వామి ఆలయంలో గుమ్మడి దీపారాధనలు

భైరవస్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు

సింహాచలం: సింహాచలంలోని భైరవస్వామి దర్శనానికి సోమవారం భక్తులు పోటెత్తారు. అమావాస్య కావడంతో రాష్ట్రం నలుమూల నుంచే కాకుండా ఒడిశా రాష్ట్రానికి చెందిన వేలాదిమంది భక్తులు తరలి రావడంతో తెల్లవారుజామునుంచే ఆలయ పరిసరాల్లో సందడి నెలకొంది. భైరవస్వామికి భక్తులు పంచామృతాభిషేకాలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు. బూడిద గుమ్మడి కాయలలో నువ్వుల నూనెతో ప్రత్యేక దీపారాధనలు చేశారు. దేవస్థానం అధికారులు భైవరస్వామి ఆలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

కనకమహాలక్ష్మికి విశేష పూజలు



కనకమహాలక్ష్మి ఆలయంలో హోమం నిర్వహిస్తున్న అధికారులు

వన్‌టౌన్: కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో నెలరోజులుగా నిర్వహిస్తున్న శ్రావణమాస ప్రత్యేక కుంకుమ పూజలు సోమవారంతో ముగిశాయి. సోమవారం చివరిరోజు కావడంతో పెద్ద సంఖ్యలో ఉభయదాతలు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ మండపంలో లక్ష్మీహోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి ఉదయం, మధ్యాహ్నా, సాయంత్ర సమయాల్లో విశేష పంచామృతాభిషేకాలు చేశారు. చుట్టపక్కల ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థాన ఈవో ఎస్.జ్యోతిమాధవి అన్ని ఏర్పాట్లు చేశారు.



ఏయూ ఇంజనీరింగ్ మైదానం ఇలా..

సభలు, సమావేశాలకు స్వస్తి

ప్లాటినం జూబ్లీ గెస్ట్ హౌస్‌లో వివాహాలకు చెక్

ఏయూ మైదానాలు ఇక క్రీడలకే..

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రధాన మైదానాలు రెండింటిని సభలు, సమావేశాలకు ఇవ్వరాదని పాలకులు నిర్ణయం తీసుకున్నారు. ఇంజనీరింగ్ కళాశాల, గోల్డెన్ జూబ్లీ మైదానాలు పూర్తిగా ఆటలకు మాత్రమే వినియోగించనున్నారు. వైవీఎస్ మూర్తి ఆడిటోరియానికి పడమరగా, మద్దిలపాలెం గేటుకు ఆనుకుని మైదానం, ఏయూ పాఠశాలకు ఆనుకుని ఖాళీస్థలం ప్రైవేటు వ్యక్తులకు ఇస్తారు. ఇంజనీరింగ్ కళాశాల మైదానం ప్రస్తుతం అధ్వానంగా ఉంది. ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఇటీవల తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహించిన విషయం తెలిసిందే. మహానాడుకు ఏర్పాటుచేసిన ట్రాన్స్‌ఫార్మర్, రెండు టెలిఫోన్ టవర్లు, బయోటాయిలెట్లు అక్కడే వుంచేశారు. మహానాడు కాంట్రాక్టు తీసుకున్న కాంట్రాక్టరు వీటిని తీసుకెళ్లాలి. అయితే మైదానం యథావిధిగా ఇస్తామని చెప్పిన టీడీపీ వర్గాలు కూడా పట్టించుకోలేదు. ఏయూ పాలకులు టీడీపీకి లేఖ రాసినా ఫలితం లేకపోయింది. మైదానం అధ్వానంగా ఉండడంతో విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఇంజనీరింగ్ కళాశాల మైదానం సభలు, సమావేశాలు, ఎగ్జిబిషన్లకు ఇవ్వరాదని నిర్ణయించారు. ఇంకా సౌత్ క్యాంపస్‌లో గోల్డెన్ జూబ్లీ మైదానం కూడా బయట వ్యక్తులకు ఇవ్వరాదని నిర్ణయం తీసుకున్నారు. రెండు ప్రధాన మైదానాలను పూర్తిగా క్రీడలకు కేటాయిస్తారు. ఈ ఏడాదిలో సౌత్‌జోన్ క్రికెట్ టోర్నీ, టెన్నిస్ పోటీలకు ఏయూ వేదికగా నిర్ణయించారు. దక్షిణ భారత దేశం లోని అనేక విద్యా సంస్థల నుంచి క్రీడాకారులు రానున్న నేపథ్యంలో రెండు ప్రధాన మైదానాలను అందుకు తగ్గట్టుగా అభివృద్ధి చేస్తారు. ఇంజనీరింగ్ కళాశాల మైదానానికి ఉత్తర వైపున ప్రధాన రోడ్డును ఆనుకుని గోడ, లోపల చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మిస్తారు. క్రికెట్ పోటీలకు అనుగుణంగా మైదానం అభివృద్ధికి నిధులు కేటాయించారు. రూ.1.7 కోట్లతో గోల్డెన్ జూబ్లీ మైదానం అభివృద్ధి, జిమ్, విద్యార్థులకు హాస్టల్ నిర్మాణం చేపడుతున్నారు. టోర్నమెంట్లు లేని సమయాల్లో రెండు ప్రధాన మైదానాలను పిల్లలకు క్రీడల కోసం కేటాయిస్తారు. వర్సిటీతోపాటు బయట విద్యార్థులు, యువకులు క్రికెట్, ఫుట్‌బాల్, ఇతర క్రీడలకు అవకాశం ఇస్తామని ఉపకులపతి ఆచార్య జి.నాగేశ్వరరావు తెలిపారు. వైవీఎస్ మూర్తి ఆడిటోరియం పక్కనున్న ఖాళీ స్థలం, ఉన్నతపాఠశాల సమీపంలో ఖాళీ స్థలంలో సభలు, ఎగ్జిబిషన్ల నిర్వహణకు అనుమతి ఇస్తామన్నారు. అయితే ఇప్పటికే ఎవరైనా కార్యక్రమాల నిర్వహణకు డబ్బులు చెల్లించి వుంటే వారికి అవకాశం ఇస్తామన్నారు. కాగా ప్లాటినం జూబ్లీ అతిథి గృహం వివాహాలు, ఇతర విందులకు ఇవ్వరాదని నిర్ణయించారు. అకడమిక్‌కు సంబంధించిన సదస్సులు, గోష్ఠిలు, ప్రదర్శనలకు మాత్రం అతిథిగృహం హాళ్లు కేటాయిస్తారు. ఇటీవల వివాహాలకు కేటాయించడంతో అతిథిగృహం పరిసరాలు అధ్వానంగా తయారయ్యాయి. ఇతర వర్సిటీల నుంచి వచ్చే ఆచార్యుల బస, అకడమిక్ కార్యక్రమాల కోసం నిర్మించిన గెస్ట్ హౌస్‌లో ఇతర కార్యక్రమాలను అనుమతించడంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో పాలకులు కీలక నిర్ణయం తీసుకున్నారు. అయితే ఎంతో ఉదారతతో పూర్వ విద్యార్థి కుటుంబం నిర్మించిన వైవీఎస్ మూర్తి ఆడిటోరియం పెళ్లిళ్లకు ఇవ్వాలని కొందరు ఉద్యోగులు ఒత్తిడి తీసుకురావడంతో పాలకులు అప్రమత్తమయ్యారు. కేవలం విద్యావిషయాల కోసం నిర్మించిన ఆడిటోరియాలు, అతిథి గృహాల కేటాయింపులో కఠినంగా వుండాలని నిర్ణయించారు. భవిష్యత్తులో కాన్వొకేషన్ హాలు, అసెంబ్లీ హాలు కేటాయింపుపై మార్గదర్శకాలు రూపొందించాలని పాలకులు నిర్ణయించారు.

ఏయూ పాలకుల కీలక నిర్ణయం





మహానాడుకు ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్, వాష్‌బేసిన్లు



శతాధిక వృద్ధురాలిని సత్కరిస్తున్న కుటుంబ సభ్యులు

శతాధిక వృద్ధురాలికి ఆత్మీయ సత్కారం

జగదాంబ సెంటర్: శతాధిక వృద్ధురాలిని ఆమె కుటుంబ సభ్యులు సోమవారం ఘనంగా సత్కరించారు. లాసన్స్‌బే కాలనీకి చెందిన వెంకటరత్నం 1918వ ఏడాది మే 13న బరంపురంలో జన్మించారు. ఆమెకు 13వ ఏట డబ్బీరు రామారావుతో వివాహమైంది. వీరికి 8 మంది కుమారులు, నలుగురు కుమార్తెలు. 42 సంవత్సరాల క్రితం వెంకటరత్నం భర్త మరణించారు. ప్రస్తుతం ఐదు తరాల వారసులు, వారసురాళ్లు, మనుమలు, ముని మనుమలు కలిపి మొత్తం 150 మంది ఉన్నారు. వీరందరూ స్థానిక హోటల్‌లో వెంకటరత్నంను ఘనంగా సత్కరించి బహుమతులు అందజేశారు. ఆటపాటలుతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో వెంకటరత్నం కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు పాల్గొన్నారు.



33వ వార్డులో చేపడుతున్న అక్రమ నిర్మాణం

అడ్డగోలు నిర్మాణాలు

● వివాదాస్పద స్థలంలో యథేచ్ఛగా కట్టడాలు

విశాఖపట్నం, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): నగరంలో అడ్డగోలు నిర్మాణాలు పెరిగిపోతున్నాయి. ఆన్‌లైన్ ప్లాన్‌ను ఆసరాగా తీసుకుని యథేచ్ఛగా నిర్మాణాలు సాగించేస్తున్నారు. టౌన్‌ప్లానింగ్ అధికారులు చూసీచూడనట్టు వదిలేస్తున్నారు. తాజాగా 33వ వార్డు పరిధిలోని అక్కయ్యపాలెం శ్రీనివాసనగర్‌లో 120 గజాల స్థలంతోపాటు ప్రభుత్వస్థలాన్ని ఆక్రమించుకుని ఒకరు అపార్ట్‌మెంట్ నిర్మిస్తున్నారంటూ జి.పార్వతి అనే మహిళ సోమవారం గ్రీవెన్స్‌కు ఫిర్యాదు చేశారు. 26 అడుగుల రోడ్డును 30 అడుగులుగా చూపించి జీ+5 నిర్మాణానికి ఆన్‌లైన్‌లో అనుమతి తెచ్చుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో కమిషనర్ హరినారాయణన్ స్పందించి తక్షణం నిర్మాణాన్ని ఆపించడంతోపాటు శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్టు తెలిసింది. 10వ వార్డులో కృష్ణాకాలేజీ రోడ్డులో పాత ఇల్లు వున్నప్పటికీ ఖాళీస్థలంగా చూపించి ఆన్‌లైన్‌లో జీ+3 నిర్మాణానికి అనుమతి తెచ్చుకోవడం వివాదాస్పదంగా మారింది.

భవనాలకు ఆన్‌లైన్‌లో అనుమతులు

● ఎన్‌ఏడీ ఫ్లైఓవర్‌కు రెండు టెండర్లు
● త్వరలో ఖరారు
● రూ.120-150 కోట్ల వ్యయం
● వుడా వీసీ బసంత్‌కుమార్



విశాఖపట్నం, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థ (వుడా) కూడా భవన నిర్మాణాలకు ఆన్‌లైన్‌లో అనుమతులు ఇవ్వనున్నదని వైస్ ఛైర్మన్ బసంత్‌కుమార్ తెలిపారు. ఆయన సోమవారం విలేఖరులతో మాట్లాడుతూ ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. వుడా పరిధిలోకి వచ్చే నాలుగు జిల్లాల్లోను జి+కి మించి భవనాలు నిర్మించేవారు ఎవరైనా సరే వుడా నుంచే అనుమతి పొందాల్సి వుంటుందన్నారు. వుడా దగ్గర పేర్లు నమోదు చేయించుకున్న సాంకేతిక నిపుణుల సహకారంతో భవన నిర్మాణం వివరాలు అప్‌లోడ్ చేయించాలని, 24 గంటల్లోనే వారికి ప్రాథమిక అనుమతులు మంజూరవుతాయన్నారు. గతంలో మాదిరిగా వాటిని పరిశీలించడానికి ఎక్కువ సమయం తీసుకునే అవకాశం సిబ్బందికి వుండదని, వెంటవెంటనే ఆ భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించి, ఫొటోలు తీసి డిజిటల్ సంతకంతో అప్‌లోడ్ చేయాల్సి వుంటుందన్నారు. నిర్మాణదారుడు రెండు ఫీజులకు సంబంధించిన రెండు చలానాలు కట్టిన తరువాత అన్నీ సక్రమంగా వుంటే పూర్తిస్థాయి అనుమతులు మంజూరవుతాయని వివరించారు. ఈ ఆన్‌లైన్ విధానం అమలు చేయడానికి వుడాకు సంబంధించిన పూర్తి సమాచారం (మాస్టర్ డేటా) వెబ్‌సైట్‌కు ఫీడ్ చేస్తున్నారని, దీనికి పూణేకు సంబంధించిన సాఫ్ట్ టెక్ నిపుణుల సహకారం తీసుకుంటున్నామన్నారు. ఈ అనుమతులకు సంబంధించిన వివరాలపై దరఖాస్తుదారుడికి ఎప్పటికప్పుడు సమాచారం ఎస్ఎంఎస్‌ల రూపంలో వెళుతుందన్నారు. ఈ విధానాన్ని జిల్లా మంత్రితో వారం రోజుల్లో ప్రారంభిస్తామని స్పష్టంచేశారు. ఇందులో లోటుపాట్లను గమనించి, ఆ తరువాత లేఅవుట్లకు కూడా ఆన్‌లైన్ విధానం తీసుకువస్తామని పేర్కొన్నారు. ఇవన్నీ వుడాలోని ప్లానింగ్ విభాగమే చూస్తుందన్నారు.

రో హౌసింగ్‌పై నేడు నిర్ణయం

రుషికొండ రో హౌసింగ్‌లో మిగిలిన 20 గృహాలను ఏపీ మానవ వనరుల అభివృద్ధి సంస్థకు లీజు విధానంలో ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నామని వీసీ పేర్కొన్నారు. దీనిపై అమరావతిలో చీఫ్ సెక్రటరీ వద్ద మంగళవారం సమావేశం వుందని, అక్కడ నిర్ణయం జరుగుతుందని పేర్కొన్నారు. త్వరలోనే వారికి పూర్తి సౌకర్యాలతో రుషికొండలో ఆరు ఎకరాల విస్తీర్ణంలో కార్యాలయ సముదాయం నిర్మించే ప్రణాళిక వుందని వివరించారు.

ఎన్‌ఏడీ ఫ్లైఓవర్‌కు 2 టెండర్లు

ఎన్‌ఏడీ జంక్షన్‌లో ఫ్లైఓవర్‌కు టెండర్లు ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ ఇవ్వగా కేవలం రెండు కంపెనీలు మాత్రమే టెండర్లు దాఖలు చేశాయి. అందులో ఒకటి ఎం.వెంకటరావుకు చెందిన కంపెనీ కాగా మరొకటి విజయనిర్మాణ్ కంపెనీ. ఎం.వెంకటరావు గతంలో ఆశీల్‌మెట్టలో తెలుగుతల్లి ఫ్లైఓవర్‌ను నిర్మించారు. పలు రాష్ట్రాల్లో ఫ్లైఓవర్లు నిర్మించిన అనుభవం వుందనే ట్రాక్ రికార్డుతో ఆయన టెండర్ సమర్పించారు. సూరపనేని విజయకుమార్‌కు చెందిన విజయ నిర్మాణ్ కంపెనీ మరో టెండర్ దాఖలు చేసింది. ఈ కంపెనీకి భవనాలను తప్ప ఫ్లైఓవర్లను ఇప్పటివరకు నిర్మించలేదు. ఇది లభిస్తే మొదటి ప్రయోగమవుతుంది. ఈపీఎస్ విధానంలో టెండర్లను ఆహ్వానించినందున డిజైన్లు కూడా వారే రూపొందించి ఇస్తారు. వీటిని నిపుణులకు సమర్పించి, వారి సలహాలు, సూచనల మేరకు టెక్నికల్, ఫైనాన్సియల్ బిడ్ల ద్వారా ఒకరిని ఎంపికచేస్తారు. ఎవరు టెండర్ దక్కించుకున్నా 18 నెలల్లో పూర్తిచేసి ఇవ్వాల్సి వుంటుందని వీసీ స్పష్టంచేశారు. దీనికి రూ.120 నుంచి రూ.150 కోట్ల వరకు వ్యయం అవుతుందని అంచనా.

బీచ్‌లో రూ.9 కోట్లతో ఫుట్‌పాత్‌లు

విశాఖపట్నంలో తెన్నేటి పార్క్ నుంచి రుషికొండ ఐటీ సెజ్ వరకు ఫుట్‌పాత్‌ల నిర్మాణానికి రూ.9 కోట్లు కేటాయించామని, పనులు దశలవారీగా చేపడతామని వీసీ తెలిపారు. విశాఖపట్నం విమానాశ్రయంలో గ్రీన్ విశాఖలో భాగంగా పచ్చదనం పెంచే పనులు చేపడతామన్నారు. ఈ సమావేశంలో చీఫ్ ఇంజనీర్ చంద్రయ్య, వుడా సీయూపీ భవానీ శంకర్, ఎస్టేట్ అధికారి వసంతరాయుడు, పీఓలు దేవి కుమారి, రెవెన్యూ సలహాదారు డీవీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో రూపొందించిన విగ్రహాలు

మట్టి వినాయకునికే జై

- ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారుచేసిన విగ్రహాలకు ప్రజలు దూరం
- కొనుగోలుదారుల కోసం తయారీదారుల ఎదురు చూపు
- పది శాతం కూడా బుక్ కాలేదని ఆవేదన
- గత ఏడాది ఇప్పటికే 60 శాతం బుకింగ్



ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం

ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌పై జనానికి మోజు తగ్గిందా...మట్టి వినాయక ప్రతిమలనే వాడాలన్న ప్రచారం ఫలిస్తోందా...ఏమో ప్రస్తుతం నగర మార్కెట్ పరిస్థితి చూస్తే అలాగే అనిపిస్తోంది. నగరంలో చవితి సందడి ప్రారంభమైంది. మండపాల ఏర్పాట్లు మొదలయ్యాయి. అదే సమయంలో వ్యాపారుల వద్ద వివిధ ఆకృతుల్లో గణనాథులు సిద్ధమయ్యారు. భక్తుల కోరిక, వారి ఇష్టాలకు అనుగుణంగా కళాకారులు విభిన్న రీతుల్లో గణనాథులను తీర్చిదిద్ది విక్రయించేందుకు సిద్ధంగా ఉంచారు. కానీ అనుకున్న డిమాండ్ మాత్రం కానరాక పోవడంతో ఖిన్నులవుతున్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు డిమాండ్ తగ్గడం వల్లే వ్యాపారం డల్‌గా ఉందని వ్యాపారులు చెబుతున్నారు.

వాటిపై విముఖం



పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రజల్లో అవగాహన పెరిగిందో లేక మట్టి విగ్రహాలను ఒకసారి వినియోగించి చూద్దామన్న భావనో తెలియదుగాని నగరంలోని చాలాచోట్ల ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన విగ్రహాలు ఆశించిన స్థాయిలో అమ్ముడు కావడం లేదు. వినాయక చవితికి పది రోజుల ముందు నుంచి వివిధ ప్రాంతాల భక్తులు తమకు కావాల్సిన డిజైన్లు, ఎత్తులను ముందుగానే ఆర్డర్లు ఇచ్చేవారని, ఈ ఏడాది అటువంటి ఆర్డర్లు చాలా వరకు తగ్గాయని వ్యాపారులు చెబుతున్నారు. ఏటా వినాయక చవితికి మూడు రోజుల ముందు నాటికే తయారు చేసిన విగ్రహాల్లో 60 శాతం వరకు బుక్ అయ్యేవని, ఈ ఏడాది పది శాతం కూడా బుక్ కాలేదని చెబుతున్నారు. గత కొన్నేళ్లుగా స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణ ప్రేమికులు చేసిన ప్రచారాన్ని ప్రజలు మన్నించారో, ఇంకా సమయం ఉందని వేచి చూస్తున్నారో మరో రెండు రోజులు ఆగితేగాని తెలియదు. పోలీసుల ఆంక్షలు, ఇతర కారణాల వల్ల గతంతో పోల్చితే పందిళ్ల సంఖ్య తగ్గడమేకాకుండా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల సంఖ్య కూడా చాలావరకు తగ్గే అవకాశం ఉందని పర్యావరణ వేత్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ట్రెండీ గణనాథులు

ఏటా విభిన్న రూపాల్లో ఉండే గణనాథులను తయారు చేసి భక్తులను ఆకర్షిస్తుంటారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా ట్రెండీ గణనాథులను రూపొందించి విక్రయాలు సాగిస్తున్నారు. ఇందుకోసం మహారాష్ట్ర, గుజరాత్, కోల్‌కతా తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేకంగా కళకారులను తీసుకువచ్చి విగ్రహాలు తయారు చేయించి విక్రయాలు సాగిస్తున్నారు. ఇప్పటికే నగరంలోని మద్దిపాలెం, పెదవాల్తేరు, ఇసుకతోట, ఎంవీపీ కాలనీ, అక్కయ్యపాలెం, పెదవాల్తేరు, బీచ్ రోడ్డు, వన్‌టౌన్, గాజువాక తదితర ప్రాంతాల్లో తాత్కాలిక ఆవాసాలు ఏర్పాటు చేసుకుని ఈ విగ్రహాలను తయారు చేస్తున్నారు. ఈ ఏడాది సైక్లింగ్ వినాయకుడు, బాహుబలి, మోదీ, విష్ణురూప, ఫొటో షూట్, కుమారస్వామి, బుద్ధ అవతార, ఫ్యాషన్ డ్రెస్ వినాయకుడు, సెల్ఫీ గణనాథులు, మహాత్మాగాంధీ, శివుడు, వెంకటేశ్వరుడు...ఇలా విభిన్న రూపాలు, డిఫరెంట్ స్టైల్స్‌లో ఉండేలా గణనాథులను తీర్చిదిద్ది విక్రయాలు సాగిస్తున్నారు. ఆయా విగ్రహాల పొడవునుబట్టి రూ.2 వేల నుంచి రూ.5 వేల వరకు ధరల్లో విక్రయిస్తున్నారు. ఆర్డర్‌లను బట్టి 20 అడుగులపై వరకు విగ్రహాలను తయారు చేసి అందిస్తున్నారు.





కళ తప్పిన జనపథం

మనసు వికసిస్తే మాట పాట రూపాన్ని ధరిస్తుంది. శరీరం కష్టపడుతుంటే హృదయ స్పందన వేగవంత మవుతుంది. గుండె వేగం తగ్గాలంటే మనసును కట్టడి చేయాలి. మనసు కట్టడిలోకి రావాలంటే మాట పాటై దాన్ని పరవశింపజేయాలి. ఈ అల్లికలోంచి పుట్టినవే జానపదాలు. ఓ పాట జీవితానికి దర్పణం కావచ్చు. ఓ పద బంధనం కన్నీటి వ్యథకు సాక్ష్యం కావచ్చు. మనసులోని భావాలే పాటగా మారి, పాటకు ఆకట్టుకునే ప్రదర్శన ఇచ్చి పల్లెజనాన్ని పరవశింపజేసే జానపద కళది ఏళ్లనాటి చరిత్ర. పల్లె మానస పుత్రిక జానపద కళ. జానపదానికి రాగం, తాళంతో పనిలేదు. పరవశింపజేసే ప్రకృతిలోని ప్రతి వర్ణణ జానపదానికి రాగం, తాళం, పల్లవే. పల్లెజనం హృదయాంతరాళలో ఓ వెలుగు వెలిగిన కళ నేడు ఆదరణ కోసం ఎదురు చూడడమే విషాదం - ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం



'ఏం పిల్లడో ఎల్దుమొస్తవ...
ఏం పిల్లో ఎల్దామొస్తవా...
సికాకులంలో సీమ కొండకు'...
'బాయ బాయో
బంగారు రవణమ్మ...
బాయి సెరువుకాడ
బోరింగ్ రమణమ్మ'...

పల్లె జనాలు మనసుకు నచ్చి మెచ్చి పాడుకునే జానపద గీతాలు ఇవి. మాటే పాటగా మారి మనుషుల మధ్య సంబంధాలను, సరసాలను, చాణక్యాన్ని, వెక్కిరింపులు, వేళాకోలాలను పాటలు, నృత్యాల రూపంలో చూపేవే జానపద కళలు. ప్రజల కష్టాలు, కన్నీళ్లు, ఈతిబాధలు, ఇబ్బందులు, సంతోషాలు, సరదాల మిశ్రమం జానపద కళ. వ్యవసాయ కూలీలు ఏరువాక, ఉడుపులు, గాబుతీత, కోతల సందర్భాల్లో అలవోకగా జానపద గీతాలు పాడుకుంటూ శ్రమను మర్చిపోయే వారంటే వీటి ప్రభావం ఏ స్థాయిలో ఉండేదో అర్థం చేసుకోవచ్చు. వేల సంవత్సరాల క్రితం పుట్టి పల్లెజనం జీవితంలో భాగంగా శతాబ్దాలపాటు గ్రామీణ ప్రజల జీవితంలో భాగంగా విరాజిల్లిన జానపదం నేడు ఆదరణ కోల్పోయి, ఆదరించే వారు కరువై అంతరించే స్థాయికి చేరుకుంది. జానపద కళలే వృత్తిగా బతికిన ఎన్నో కుటుంబాలకు నమ్ముకున్న కళ పట్టెడు అన్నం కూడా పెట్టలేని స్థాయికి చేరుకుంది. కళను నమ్ముకుంటే కడుపు నిండని పరిస్థితుల్లో ఎంతో మంది కళాకారులు వృత్తికి స్వస్తిచెప్పి ప్రత్యామ్నాయ మార్గాలు వెదుక్కోవడం దశాబ్దన్నర క్రితమే ప్రారంభమైంది. క్రమేనా వీరి సంఖ్య పెరగడంతో ఇప్పుడు జానపద వృత్తిని జీవనోపాధిగా నమ్ముకున్న వారి సంఖ్య ఒకటి రెండు శాతానికి మించి ఉండదంటే అతిశయోక్తి కాదు. కొన్నేళ్ల క్రితం ఉత్తరాంధ్రలో ఓ వెలుగు వెలిగిన జానపద కళలు, కళాకారులు ప్రస్తుతం క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. నేడు జానపద కళల దినోత్సవం సందర్భంగా పలువురు కళారంగ ప్రముఖులతో మాట్లాడి 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న ప్రత్యేక కథనం ఇది.

పండగైనా ఉత్సవమైనా...



పట్టణీకరణ పెరగక ముందు గ్రామాల్లో అమ్మవారి పండగలు, ఉత్సవాల, సంబరాలు, జాతర్లు ప్రధాన భూమిక పోషించేవి. గ్రామీణ ప్రజలు ఓ సందర్భం, సమయం, మొక్కులు తీర్చుకునేందుకు జరుపుకునే ఈ పండుగలు, ఉత్సవాలకు ఎంతో ప్రాధాన్యం ఉండేది. ఈ ఉత్సవాల్లో జానపద కళలే ప్రధాన వినోద సాధనాలు. కోయ డ్యాన్స్‌లు, తప్పెటగుళ్లు, చెక్క భజనలు, బిందెల డ్యాన్స్‌లు, కోలాటం, గంగిరెద్దులు, గరగ నృత్యాలు, హరిదాసులు, బుడబుక్కలు, పులివేషాలు, బుర్రకథ, హరికథ, కొమ్మదాసరోళ్లు, జంగమయ్య ప్రదర్శనలు నాటి జానపద కళలకు ప్రతీకలు. ప్రాచీణ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు, గ్రామీణ ప్రజల జీవనసౌరభానికి ప్రతీకలుగా జానపదాలు నిలిచేవంటే అతిశయోక్తి కాదు. జానపద కళాకారులను పల్లె జనం గుండెల్లో పెట్టుకుని చూసుకునే వారు. వారి జీవనోపాధికి తమవంతు సాయం అందించడం బాధ్యతగా భావించే వారు. ఇప్పుడా పరిస్థితి మచ్చుకైనా లేదు. వెండితెర రాక, బుల్లితెర ప్రాధామ్యం పెరిగాక ఆధునిక కళలే రాజ్యమేలుతున్నాయి. పల్లె సంస్కృతిని, ఆచార సంప్రదాయాలను ప్రతిబింబించే జానపదాలు ఆసక్తిలేని కార్యక్రమాలుగా మారిపోవడం కాలం తెచ్చిన మార్పు.





- సాయం అందించి అక్కున చేర్చుకునే పల్లె జనం



- కాలంతోపాటు మారిన పరిస్థితులు
- ఆదరణా లేదు... ఆదరించే వారు కరువు
- వెండితెర, బుల్లి తెర ప్రభావం కూడా
- కూడుపెట్టని వృత్తికి కళాకారులు రాంరాం
- ప్రత్యామ్నాయ వృత్తుల్లోకి ఎంతోమంది వలస
- వేళ్లపై లెక్కపెట్టే స్థాయికి చేరిన కళా రూపాలు
- ప్రభుత్వ ఆదరణపై బతుకీడుస్తున్న వైనం

నేడు జానపద కళల దినోత్సవం

అలవోకగా పుట్టినవే...

పాటంటే సాహిత్య ప్రతిభ...రాగంతాళం మిళితమైన సంగీత సౌరభం...గానం అద్భుత ప్రతిభకు నిదర్శనం. ఇది ఇప్పటి మాట. జానపదం జనం పాట. మనసులోని భావాల సాహితీ ప్రక్రియ. అది కవితాత్మకమా కాదా అన్నది సంబంధం లేదు. రాగతాళయుక్తమన్న దానితో పోలిక లేదు. పల్లెజనం తమకు తోచిన రీతిలో అలవోకగా పాడుకునేవే జానపద గీతాలు. అక్షరాలు పుట్టకముందే జానపద గీతాలు పుట్టాయని చెబుతారు. ఒకప్పుడు వ్యవసాయం, వృత్తి జీవనమే ప్రజల జీవనాధారం. ఆయా వృత్తుల్లో కష్టజీవులు శ్రమను మర్చిపోయేందుకు, ఉషారుగా పనిచేసేందుకు కొన్ని మాటలను పాటలుగా మార్చుకునే వారు. జీవన గమనంలో ఎదురయ్యే ప్రతి సంఘటనను తమలోని భావాలతో అనుసంధానించి మాట రూపంలో తీసుకువచ్చి పాటగా పాడేవారు. ఒక చోట పుట్టిన పాట బంధువుల ఇళ్లకు వెళ్లేటప్పుడు, పనుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే సందర్భంలో ఆయా ప్రాంతాలకు చేరేవి.

ఎక్కడికక్కడే పుట్టినవి

ప్రాంతాలు, వృత్తులు, ఆయా సంప్రదాయాలను బట్టి జానపదాలు పుట్టాయి. ఉత్తరాంధ్రలో దాదాపు 150కి పైగా జానపద కళారూపాలు కొన్నేళ్లపాటు విరాజిల్లాయి. ఆయా వృత్తుల్లోని సంప్రదాయాలు, ఇబ్బందులే కళగా మారాయి. ఉత్తరాంధ్ర ప్రాంతాలను తీసుకుంటే మత్స్యకార, అటవీ, గ్రామీణ ప్రజలు నచ్చి, మెచ్చిన కళలే ఎక్కువ. దళిత, గిరిజన సంప్రదాయ కళలకు ప్రాధాన్యం ఉంది. తొలి రోజుల్లో పాటకే ప్రాధాన్యం. ఆ పాటకు చిన్నచిన్న శబ్దాలు చేసే పరికరాలు తోడయ్యాయి. ఆ తర్వాత వాటికి వేషాలు అనుసంధానించి కళగా మారాయి. వృత్తులో శ్రమను మర్చిపోయేందుకు పాడుకునే పాటలు క్రమేణా కొందరి జీవనోపాధి వృత్తులుగా మారాయి. ఆయా గ్రామాలకే పరిమితమైన కళలు కాలక్రమంలో వివిధ ప్రాంతాలకు విస్తరించాయి. ఆయా జానపద కళారూపాలకు అనుగుణంగా కొన్ని రకాల వాయిద్య పరికరాలను చేర్చి వినూత్న పద్ధతిలో ఊరు, వాడా తిరుగుతూ ప్రజల్లోకి వీటిని తీసుకెళ్లారు. ఇలా తెలుగునాట ప్రాంతానికి కొన్ని చొప్పున వందల రకాల జానపద కళారూపాలు ఆవిర్భంచాయి. కాలక్రమంలో వీటికి ఆదరణ తగ్గడం, వృత్తుల వారసత్వాన్ని స్వీకరించేవారు లేకపోవడంతో ఇప్పుడు జానపదం అంతరించే కళగా మారింది.

ఉత్తరాంధ్ర జానపదాలు

ఉత్తరాంధ్ర జానపద కళలకు పెట్టింది పేరు. ఈ ప్రాంతంలో దాదాపు 150 వరకు జానపద కళలు ఉండేవి. కొన్ని వందల మంది కళకారులు వీటిపైనే ఆధారపడి జీవనం సాగించేవారు. ప్రస్తుతం సుమారు 30 వరకు మాత్రమే జానపద కళలు తమ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్నాయి. వాటిలో ప్రధానంగా థింసా నృత్యం, గరగ నృత్యం, శివ బాగోతం, జాలరి బాగోతం, జముకుల పాట, దాసరి పాట, హరినారాయణ పాట, కోలాటం, తప్పెట గుళ్లు, చెంచు బాగోతం, వీధి బాగోతం, చెక్క భజన, పులివేషాలు, పందిరిపాట వంటి వాటికి మాత్రమే అంతోఇంతో ఆదరణ ఉంది. ఇవి కూడా కాస్త వెనుకటి తరం వారితో నడుస్తున్న కళలు. వీటిని కొనసాగించే వారు కరువవుతుండడంతో ఏవో ఉత్సవాల్లో అరుదైన కళలుగా దర్శించుకోవడం తప్ప సంప్రదాయ ఆస్తిగా చెప్పుకునేందుకు అవకాశంగా మాత్రం కనిపించడం లేదు.

ప్రత్యామ్నాయం వైపు



సంప్రదాయ వృత్తులను స్వీకరించే పరిస్థితి ప్రస్తుతం లేకపోవడంతో ఆయా వృత్తుల నుంచి పుట్టిన జానపద కళలు కూడా అంతరించే దశకు చేరుకుంటున్నాయి. ప్రధానంగా ఆయా వృత్తులకు పల్లెల్లో ఆదరణ తగ్గడం, కళలను పోషించేవారు కానరాకపోవడంతో ఏళ్ల నుంచి జానపద కళను వృత్తిగా నమ్ముకున్నవారు ప్రత్యామ్నాయ దారులు వెతుక్కుంటున్నారు. అవసరమైతే వలస బాట పడుతున్నారు. ఈ పరిస్థితి జానపద కళలకు శాపంగా మారడమేకాదు భవిష్యత్తుతరాలకు వాటి గురించి తెలిసే అవకాశం కూడా లేని పరిస్థితిని సృష్టిస్తోంది. సంప్రదాయ వృత్తులు కూడా కనుమరుగయ్యే పరిస్థితి నెలకొంది. ఒకప్పుడు కళాకారులను తమ ఆస్తిగా, వారిని కాపాడుకోవడం తమ బాధ్యతగా గ్రామీణ ప్రజలు భావించే వారు. వారికి వస్తు రూపంలో సాయం అందించి ఆదరించే వారు. ఇప్పుడా పరిస్థితి మచ్చుకైనా కానరావడం లేదు. ఎప్పుడో ప్రదర్శన జరిగితే కళాకారులకు నగదు రూపంలో కొద్దిమొత్తం ఇచ్చి చేతులు దులిపేసుకున్న వారే అధికం. ఈ కారణంగానే వందల సంఖ్యలో ఉన్న కళా రూపాలు పదుల సంఖ్యకు చేరుకున్నాయి. వాటి భవిష్యత్తు కూడా ప్రశ్నార్థకంగా మారడంతో ప్రభుత్వమే వాటిని కాపాడుకోవాల్సిన దుస్థితి నెలకొంది.

ప్రభుత్వ పరమైన సహకారం



సీఎంగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి జానపద కళలకు అధిక ప్రాధాన్యమిస్తున్నారు. ఈ కళలను బతికించేందుకు, భవిష్యత్ తరాలకు తెలియజేసేందుకు ఎంతగానో ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వం తరపున జరిగే కార్యక్రమాల్లో జానపద కళల ప్రదర్శన ఉండేలా చూస్తున్నారు. ఇప్పటికే పలువురు కళాకారులకు ప్రభుత్వం పింఛన్ అందిస్తోంది. కొంతమంది కళాకారులకు గుర్తింపు కార్డులను కూడా అందించారు. మరింత మందికి ఇవ్వాల్సి ఉంది. జానపద కళలను భవిష్యత్ తరాలకు తెలియజేసే కార్యక్రమాలతోపాటు కళాకారులను కూడా ప్రోత్సహించే చర్యలను చేపట్టనున్నారు.

- డి.హరినాథ్, భాషా సాంస్కృతిక శాఖ జిల్లా కో ఆర్డినేటర్

కళ అంతరించే దశకు చేరుకుంది



జానపద కళలు నేడు అంతరించే దశకు చేరుకున్నాయి. ప్రధానంగా ప్రభుత్వాల నుంచి కళలకు, కళాకారులకు సరైన సహకారం, ప్రోత్సాహం లేకపోవడం వల్లే ఇదంతా జరుగుతోంది. తెలుగు భాషను బతికించుకోవాలంటే జానపద కళలను కూడా బతికించుకోవాలి. లేకపోతే జాతి మూలాలే దెబ్బతినే అవకాశం ఉంది. ఉత్తరాంధ్రలో ఇప్పటికే చాలా కళలు అంతరించే దశకు చేరుకున్నాయి. మిగిలిన వాటిని కాపాడాలంటే ప్రభుత్వాల ప్రోత్సాహం చాలా అవసరం. ఇందుకోసం పాఠశాల స్థాయి నుంచి కళాశాల స్థాయి వరకు ఉన్న విద్యలో జానపద కళలను కూడా బోధించేలా చూడాలి. ఏయూ థియేటర్ ఆర్ట్స్ విభాగంలో జానపద కళలకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు నేర్పించే బాధ్యతను అప్పగించారు. ఇదే విధంగా మిగిలిన చోట్ల చర్యలు తీసుకుంటే మరింత కాలం జానపద కళలు బతికేందుకు అవకాశముంది. **- జానపద కళారత్న వంగపండు ప్రసాదరావు,** ఉత్తరాంధ్ర జానపద కళాకారుడు



సినిమా గైడ్




- **ఆనందోబ్రహ్మ :** విమ్యాక్స్-2, శారద, శ్రీకన్య, సత్యం (గోపాలపట్నం)
- **ప్రతిక్షణం :** శ్రీ వెంకటేశ్వర, పరమేశ్వరి (కంచరపాలెం), శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **అనబెల్ :** మెలోడీ, రమాదేవి (ఇంగ్లీష్)
- **లై :** వెంకటేశ్వర, సంగం, లక్ష్మీనరసింహ స్క్రీన్-2 (104 ఏరియా), శంకర (గోపాలపట్నం)
- **నేనే రాజు నేనే మంత్రి :** జోతి, విమ్యాక్స్-3, శ్రీరామ, కామేశ్వరి (2 ఆటలు), ఊర్వశి (గోపాలపట్నం), సుకన్య (గోపాలపట్నం)
- **జయ జానకి నాయక :** విమ్యాక్స్-1, శరత్, కామేశ్వరి (2 ఆటలు), శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-1 (104 ఏరియా), మౌర్య (గోపాలపట్నం)
- **ఫిదా :** జగదాంబ, కిన్నెర, సౌజన్య (గోపాలపట్నం)
- **గౌతమ్‌నంద :** లీలామహల్
- **గోకుల్ :** నిన్ను కోరి

రైతు బజార్‌లో ధరలు

ధరలు		(కిలో/ రూ.ల్లో)	
అల్లం (కొత్తది)	48	గోరుచిక్కుడు	24
ఆగాకర	84	చేమదుంపలు	26
ఆగాకర(హైబ్రీడ్)	34	కంద	34
చిలకడదుంప	24	కాకరకాయలు	22
ఆనప	10	పచ్చి బఠాణి	100
అరటికాయ (పె)	8	పొటల్స్	34
అరటికాయ (చి)	6	పొట్లకాయ	12
బీరకాయలు	20	బంగాళాదుంపలు	11
బెండకాయలు	26	ఉల్లిపాయలు	29
బరబాటి	32	ఉల్లిపాయలు (దేశవాళి)	26
బీన్స్	42		
బీన్స్ పిక్కలు	52	టమాటా	46
బీట్‌రూట్	22	టమాటా(హైబ్రీడ్)	50
వంకాయలు (తెలుపు)	26	మునగకాయలు (కిలో)	34
వంకాయలు (నలుపు)	26	క్యారెట్ పెండలం	20
		పెండలం	24
		చిక్కుడు	40
వంకాయలు (వెల్లంకి)	36	దేవుడు చిక్కుడు	50
క్యారట్	26	పచ్చిబఠాని	95
క్యాబేజీ	18	వెల్లుల్లి	55
క్యాబేజీ (అరకు)	19	కాలీఫ్లవర్	32
కాప్సికమ్	40	మిర్చి (నలుపు)	42
దొండకాయలు	26	మిర్చి (తెలుపు)	24
దోసకాయలు	18	మిర్చి (బజ్జీ)	38
కీరదోస	18	ముల్లంగి	18

చికెన్ ధరలు




	వెంకాబ్	బ్యాగ్
లైవ్ ధర	93.00	90.00
విత్ స్కిన్	130.00	150.00
స్కిన్ లెస్	153.00	160.00

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)



విశాఖపట్నం	362
విజయనగరం	366
శ్రీకాకుళం	366

రైల్వే సమాచారం



రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం...	139
ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు	182
విశాఖ రైల్వే పోలీసు స్టేషన్...	0891-2746211

మాజీ ఎమ్మెల్యేపై పోలీసులకు ఫిర్యాదు

- బాకీ అడిగితే చంపేస్తానని బెదిరించారంటూ పారిశ్రామికవేత్త ఆరోపణ



పోలీసులకు ఫిర్యాదు అందజేస్తున్న రాజన్‌బాబు

సీతంపేట, ఆగస్టు 21 : తన వద్ద అప్పుగా తీసుకున్న రూ.50 లక్షలను తిరిగి ఇవ్వాలని కోరితే చేయి చేసుకోవడంతో పాటు చంపేస్తానని బెదిరించారంటూ ఎలమంచిలి మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజుపై ఒక పారిశ్రామికవేత్త సోమవారం ద్వారకానగర్ పోలీసులకు ఫిర్యాదుచేశారు. దీనికి సంబంధించి బాధితుడు తెలిపిన వివరాలిలా వున్నాయి...పి.రాజన్‌బాబు ద్వారకానగర్ మొదటి లైన్‌లో సరోజిని ఇంజనీరింగ్ వర్క్స్ పేరుతో ఫెర్రో ఎల్లాయిస్ ప్రాజెక్టులు నిర్వహిస్తుంటారు. ఆయన 2010లో అచ్యుతాపురంలో అబిజిత్ ఫెర్రోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్టు కాంట్రాక్టు పనులు దక్కించుకున్నారు. ఆ సమయంలో అప్పటి ఎలమంచిలి ఎమ్మెల్యేగా వున్న యువీ రమణమూర్తిరాజు (కన్నబాబు) ప్రాజెక్టుకు తన వాహనాలను పెట్టుకోవాలని రాజన్‌బాబును కోరారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య పరిచయం పెరిగింది. ఈ నేపథ్యంలో అచ్యుతాపురంలో ల్యాండ్ కొనుగోలు చేసేందుకు డబ్బు అవసరమని, రూ.50 లక్షలు సర్దుబాటు చేస్తే వారం రోజుల్లో తిరిగి ఇచ్చేస్తానని కన్నబాబురాజు కోరారు. ఆ మొత్తాన్ని అదే సంవత్సరం సెప్టెంబర్ పదిన కన్నబాబు మేనల్లుడైన ఉజ్వలరాజుకు చెందిన యూనియన్ బ్యాంక్ ఖాతాకు యాక్సిస్ బ్యాంక్ నుంచి ట్రాన్స్‌ఫర్ చేశారు. తర్వాత ఆ మొత్తాన్ని అడిగితే ఇదిగో...అదిగో అంటూ కన్నబాబు చెప్పుకుంటూ వచ్చారు. కొంతకాలానికి సీబీఐ తన బ్యాంకు ఖాతాలను సీజ్ చేసిందని, సర్దుమణగగానే ఇచ్చేస్తానని చెప్పారు. ఆరు నెలల క్రితం డబ్బులు ఇవ్వాలని కన్నబాబును అడిగితే ఆగస్టులో ఇస్తానని తెలిపారు. ఆగస్టు ఐదున సీతమ్మధారలోని కన్నబాబురాజు ఇంటికి వెళ్లి డబ్బులు అడిగితే బాగానే మాట్లాడి 20 తేదీన వస్తే డబ్బు ఇస్తానని చెప్పారు. దీంతో రాజన్‌బాబు సోమవారం ఉదయం 11 గంటల సమయంలో సీతమ్మధారలోని కన్నబాబు ఇంటికి వెళ్లారు. అయితే రాజన్‌బాబుని చూడగానే...'ఫోన్ చేయకుండా ఎందుకువచ్చావు...నేను బయటకు వెళుతున్నాను. ఈసారి వచ్చినప్పుడు ఫోన్ చేసి రా.' అని కన్నబాబురాజు చెప్పారు. దీంతో తనకు డబ్బులు ఇస్తే గానీ ఇక్కడి నుంచి కదలనని తాను అనగా కన్నబాబు ఆగ్రహంతో...గట్టిగా మాట్లాడుతున్నావేంటంటూ మెడపై చేయి వేసి తోసి చెంపపై కొట్టారని రాజన్‌బాబు చెబుతున్నారు. గన్‌తో కాల్చి చంపేస్తానంటూ బెదిరించారని, వాచ్‌మన్, డ్రైవర్‌ను పిలిచి బయటకు గెంటివేయించారని, అయినప్పటికీ కారుకు అడ్డంగా నిలబడగా ఢీకొట్టి చంపేస్తానంటూ బెదిరించారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. రాజన్‌బాబు సోమవారం సాయంత్రం ద్వారకా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. రాజన్‌బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సెక్షన్ 420, 352, 506 సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని దర్యాప్తు చేపడుతున్నామని సీఐ రాంబాబు తెలిపారు.

24న ప్రైవేటు విద్యాసంస్థల బంద్



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరావు

అక్కయ్యపాలెం: విశాఖ ప్రైవేటు అన్-ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 24న ప్రైవేటు పాఠశాలల బంద్ నిర్వహించనున్నట్టు అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.వెంకటరావు తెలిపారు. వాగ్దేవి పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లాలోని కట్టమంచి రామలింగేశ్వరరెడ్డి పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని ఈ నెల 18న హాస్టల్‌లో ఆత్మహత్య చేసుకుందని, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వెళ్లిన ఏపీ అన్- ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పుల్లయ్య, కర్నూలు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిలపై ఎస్ఎఫ్ఐ నాయకులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారన్నారు. ప్రస్తుతం వారు ఆస్పత్రిలో చావుబతుకుల్లో ఉన్నారన్నారు. ఆ ఘటనకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు విద్యాసంస్థలు బంద్ నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఉదయం పది గంటలకు ఆయా ప్రైవేటు పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు ర్యాలీగా జిల్లా కలెక్టరేట్ వరకు వెళ్లనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, కోశాధికారి ఎంవీవీ సత్య నారాయణ, నాయకులు శంకరరావు నాయుడు, ఎల్.రాజాజీ, ఈ.భాస్కరరావు, వెంకటేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఉక్కు కాంట్రాక్ట్ కార్మికుడి మృతి

- గాయాలతో బయట పడిన మరో కార్మికుడు
- స్టీల్‌ప్లాంట్ ఫ్లై ఓవర్‌పై ఘటన
- ప్రమాదానికి గురైన బైక్‌లో మద్యం సీసాలు లభ్యం



సంఘటనా స్థలంలో మృతదేహం వద్ద గుమిగూడిన జనం



బైక్‌లో ఉన్న మద్యం సీసాలు

పెదగంట్యాడ : స్టీల్‌ప్లాంట్ ఫ్లై ఓవర్‌పై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉక్కు కాంట్రాక్ట్ కార్మికుడు అక్కడికక్కడే మృతి చెందగా, మరో కార్మికుడు గాయాలతో బయట పడ్డారు. ఇందుకు సంబంధించిన వివరాలు వున్నాయి.

స్థానిక దల్లివానిపాలెం గ్రామానికి చెందిన తిప్పల అప్పలరెడ్డి (42), దయాళ్‌నగర్ ప్రాంతానికి చెందిన అమ్మతల్లి నాయుడు స్నేహితులు.వీరిద్దరూ స్టీల్‌ప్లాంట్‌లో కాంట్రాక్టు కార్మికులుగా పని చేస్తున్నారు. కొంతకాలంగా అప్పలరెడ్డి గోపాలపట్నం సమీపంలోని వెంకటాపురంలోని తమ అత్త వారింట్లో ఉంటున్నాడు. అతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ఈ ఇద్దరు స్నేహితులు విధి నిర్వహణ నిమిత్తం సోమవారం ఉదయం బైక్‌పై బయలుదేరారు. వీరు స్టీల్‌ప్లాంట్ ఫ్లైవర్ పైకి వచ్చేసరికి బైక్ అదుపు తప్పడంతో అప్పలరెడ్డి పక్కనే ఉన్న ఫుట్‌పాత్‌ను బలంగా ఢీకొన్నాడు. దీంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు.

ఈ ప్రమాదంలో అమ్మతల్లి నాయుడు గాయాలతో బయట పడ్డాడు. న్యూపోర్టు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని అమ్మతల్ల నాయుడును చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అప్పలరెడ్డి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు.

మృతుడి కుటుంబసభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. సీఐ సోమశేఖర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇదిలావుండగా, ప్రమాదానికి గురైన బైక్‌లో నాలుగు మద్యం సీసాలు లభించాయి. ప్రమాదానికి గురైన ఇద్దరూ మద్యం మత్తులో ఉన్నట్టు పోలీసులు భావిస్తున్నారు.

ఆర్మీ ర్యాలీకి ఉచిత శిక్షణ

కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): విజయనగరంలో అక్టోబరు 6వ తేదీ నుంచి నిర్వహించనున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో పాల్గొనే అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్టు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. శిక్షణ పొందాలనుకొనే అభ్యర్థులు ఈ నెల 31వ తేదీ ఉదయం 9 గంటలకు హాజరుకావాలని చెప్పారు. అనకాపల్లి మున్సిపల్ స్టేడియం, నర్సీపట్నం డివిజన్‌కు చెందిన అన్ని మండలాల అభ్యర్థులు సెప్టెంబరు 1న నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, విశాఖపట్నం డివిజన్‌లోని అభ్యర్థులు, పాడేరు డివిజన్‌లోని అన్ని మండలాల అభ్యర్థులు సెప్టెంబరు 6నవిశాఖ ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో జరిగే ఎంపికల్లో పాల్గొనాలని సూచించారు.

ఆత్మహత్యాయత్నం నుంచి మహిళను రక్షించిన ఏఎస్ఐ

బీచ్ రోడ్డు : ఆర్కే బీచ్‌లో పాండురంగస్వామి జంక్షన్ ఎదురుగా వున్న తీరంలో సోమవారం మధ్యాహ్నం ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఓ మహిళను ఏఎస్ఐ రక్షించి మూడో పట్టణ పోలీసులకు తీసుకెళ్లి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. పాండురంగ స్వామి జంక్షన్ ఎదురుగా తీరంలో మధ్యాహ్నం రెండు గంటలకు ఓ మహిళ సముద్రంలో దూకి ఆత్మహత్యకు యత్నించింది. దీన్ని గమనించిన ఓ యువకుడు కేకలు వేయడంతో సమీపంలో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ అప్పారావు వెంటనే అక్కడకు చేరుకుని సదరు మహిళను రక్షించి ఒడ్డుకు తీసుకొచ్చారు.

ఆత్మహత్యాయత్నానికి గల కారణాలను తెలుసుకుని, ఆమెను మూడో పట్టణ పోలీసుస్టేషన్‌కు తరలించారు. శీలానగర్‌కు చెందిన సదరు మహిళ కొంత కాలంగా మనోవేదనతో బాధపడుతుందని తెలుసుకున్నారు.

కొట్లాట కేసులో ఇరు వర్గాలపై కేసు

ఆరిలోవ : ముడసర్లలోవ పార్కు వద్ద ఆదివారం మద్యం సేవించికొట్లాటకు పాల్పడిన ఇరు వర్గాలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఇరువర్గాలకు చెందిన వారు ఒకే సామా జిక వర్గానికి చెందిన వారు కావడంతో కొందరు ఇద్దరి మధ్య రాజీ కుదర్చినట్టు సమాచారం. కాగా, సోమవారం మద్యం తాగి గొడవ చేస్తున్న 25 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

నంద్యాల ఎన్నికల విధులకు ఎస్పీ

విశాఖపట్నం: నంద్యాల ఉప ఎన్నికల విధుల్లో పాల్గొనేందుకు జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ వెళ్లారు. ఆయన వచ్చేవరకు ఓఎస్‌డీ సిద్ధార్థ కౌశిల్‌కు అదనపు ఎస్పీగా బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

సినిమా గైడ్



- **ఆనందోబ్రహ్మ :** విమ్యాక్స్-2, శారద, శ్రీకన్య, సత్యం (గోపాలపట్నం)
- **ప్రతిక్షణం :** శ్రీ వెంకటేశ్వర, పరమేశ్వరి (కంచరపాలెం), శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **అనబెల్ :** మెలోడి, రమాదేవి (ఇంగ్లీష్)
- **లై :** వెంకటేశ్వర, సంగం, లక్ష్మీనరసింహా స్క్రీన్-2 (104 ఏరియా), శంకర (గోపాలపట్నం)
- **నేనే రాజు నేనే మంత్రి :** జోతి, విమ్యాక్స్-3, శ్రీరామ, కామేశ్వరి (2 ఆటలు), ఊర్వశి (గోపాలపట్నం), సుకన్య (గోపాలపట్నం)
- **జయ జానకి నాయక :** విమ్యాక్స్-1, శరత్, కామేశ్వరి (2 ఆటలు), శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-1 (104 ఏరియా), మౌర్య (గోపాలపట్నం)
- **ఫిదా :** జగదాంబ, కిన్నెర, సౌజన్య (గోపాలపట్నం)
- **గౌతమ్‌నంద :** లీలామహల్
- **గోకుల్ :** నిన్ను కోరి

రైతు బజార్‌లో ధరలు

ధరలు		(కిలో/ రూ.ల్లో)	
అల్లం (కొత్తది)	48	గోరుచిక్కుడు	24
ఆగాకర	84	చేమదుంపలు	26
ఆగాకర(హైబ్రీడ్)	34	కంద	34
చిలకడదుంప	24	కాకరకాయలు	22
ఆనప	10	పచ్చి బఠాణి	100
అరటికాయ (పె)	8	పొటల్స్	34
అరటికాయ (చి)	6	పొట్లకాయ	12
బీరకాయలు	20	బంగాళాదుంపలు	11
బెండకాయలు	26	ఉల్లిపాయలు	29
బరబాటి	32	ఉల్లిపాయలు (దేశీవాళి)	26
బీన్స్	42	టమాటా	46
బీన్స్ పిక్కలు	52	టమాటా(హైబ్రీడ్)	50
బీట్‌రూట్	22	మునగకాయలు (కిలో)	34
వంకాయలు (తెలుపు)	26	కర్రపెండలం	20
వంకాయలు (నలుపు)	26	పెండలం	24
వంకాయలు (వెల్లంకి)	36	చిక్కుడు	40
క్యారట్	26	దేవుడు చిక్కుడు	50
క్యాబేజీ	18	పచ్చబఠాని	95
క్యాబేజీ (అరకు)	19	వెల్లుల్లి	55
కాప్సికమ్	40	కాలీఫ్లవర్	32
దొండకాయలు	26	మిర్చి (నలుపు)	42
దోసకాయలు	18	మిర్చి (తెలుపు)	24
కీరదోస	18	మిర్చి (బజ్జీ)	38
		ముల్లంగి	18

చికెన్ ధరలు

	వెంకాబ్	బ్యాగ్
లైవ్ ధర	93.00	90.00
విత్ స్కిన్	130.00	150.00
స్కిన్ లెస్	153.00	160.00

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)

విశాఖపట్నం	362
విజయనగరం	366
శ్రీకాకుళం	366

రైల్వే సమాచారం

రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం...	139
ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు	182
విశాఖ రైల్వే పోలీసు స్టేషన్...	0891-2746211

మాజీ ఎమ్మెల్యేపై పోలీసులకు ఫిర్యాదు

- బాకీ అడిగితే చంపేస్తానని బెదిరించారంటూ పారిశ్రామికవేత్త ఆరోపణ



పోలీసులకు ఫిర్యాదు అందజేస్తున్న రాజన్‌బాబు

సీతంపేట, ఆగస్టు 21 : తన వద్ద అప్పుగా తీసుకున్న రూ.50 లక్షలను తిరిగి ఇవ్వాలని కోరితే చేయి చేసుకోవడంతో పాటు చంపేస్తానని బెదిరించారంటూ ఎలమంచిలి మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజుపై ఒక పారిశ్రామికవేత్త సోమవారం ద్వారకానగర్ పోలీసులకు ఫిర్యాదుచేశారు. దీనికి సంబంధించి బాధితుడు తెలిపిన వివరాలిలా వున్నాయి...పి.రాజన్ బాబు ద్వారకానగర్ మొదటి లైన్‌లో సరోజిని ఇంజనీరింగ్ వర్క్స్ పేరుతో ఫెర్రో ఎల్లాయిస్ ప్రాజెక్టులు నిర్వహిస్తుంటారు. ఆయన 2010లో అచ్యుతాపురంలో అభిజిత్ ఫెర్రోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్టు కాంట్రాక్టు పనులు దక్కించుకున్నారు. ఆ సమయంలో అప్పటి ఎలమంచిలి ఎమ్మెల్యేగా వున్న యువీ రమణమూర్తిరాజు (కన్నబాబు) ప్రాజెక్టుకు తన వాహనాలను పెట్టుకోవాలని రాజన్‌బాబును కోరారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య పరిచయం పెరిగింది. ఈ నేపథ్యంలో అచ్యుతాపురంలో ల్యాండ్ కొనుగోలు చేసేందుకు డబ్బు అవసరమని, రూ.50 లక్షలు సర్దుబాటు చేస్తే వారం రోజుల్లో తిరిగి ఇచ్చేస్తానని కన్నబాబురాజు కోరారు. ఆ మొత్తాన్ని అదే సంవత్సరం సెప్టెంబర్ పదిన కన్నబాబు మేనల్లుడైన ఉజ్వలరాజుకు చెందిన యూనియన్ బ్యాంక్ ఖాతాకు యాక్సిస్ బ్యాంక్ నుంచి ట్రాన్స్‌ఫర్ చేశారు. తర్వాత ఆ మొత్తాన్ని అడిగితే ఇదిగో...అదిగో అంటూ కన్నబాబు చెప్పుకుంటూ వచ్చారు. కొంత కాలానికి సీబీఐ తన బ్యాంకు ఖాతాలను సీజ్ చేసిందని, సర్దుమణగగానే ఇచ్చేస్తానని చెప్పారు. ఆరు నెలల క్రితం డబ్బులు ఇవ్వాలని కన్నబాబును అడిగితే ఆగస్టులో ఇస్తానని తెలిపారు. ఆగస్టు ఐదున సీతమ్మధారలోని కన్నబాబురాజు ఇంటికి వెళ్లి డబ్బులు అడిగితే బాగానే మాట్లాడి 20 తేదీన వస్తే డబ్బు ఇస్తానని చెప్పారు. దీంతో రాజన్‌బాబు సోమవారం ఉదయం 11 గంటల సమయంలో సీతమ్మధారలోని కన్నబాబు ఇంటికి వెళ్లారు. అయితే రాజన్‌బాబుని చూడగానే...'ఫోన్ చేయకుండా ఎందుకువచ్చావు...నేను బయటకు వెళుతున్నాను. ఈసారి వచ్చినప్పుడు ఫోన్ చేసి రా.' అని కన్నబాబురాజు చెప్పారు. దీంతో తనకు డబ్బులు ఇస్తే గానీ ఇక్కడి నుంచి కదలనని తాను అనగా కన్నబాబు ఆగ్రహంతో...గట్టిగా మాట్లాడుతున్నావేంటంటూ మెడపై చేయి వేసి తోసి చెంపపై కొట్టారని రాజన్‌బాబు చెబుతున్నారు. గన్‌తో కాల్చి చంపేస్తానంటూ బెదిరించారని, వాచ్‌మన్, డ్రైవర్‌ను పిలిచి బయటకు గెంటివేయించారని, అయినప్పటికీ కారుకు అడ్డంగా నిలబడగా ఢీకొట్టి చంపేస్తానంటూ బెదిరించారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. రాజన్ బాబు సోమవారం సాయంత్రం ద్వారకా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. రాజన్‌బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సెక్షన్ 420, 352, 506 సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని దర్యాప్తు చేపడుతున్నామని సీఐ రాంబాబు తెలిపారు.

24న ప్రైవేటు విద్యాసంస్థల బంద్



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరావు

అక్కయ్యపాలెం: విశాఖ ప్రైవేటు అన్-ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 24న ప్రైవేటు పాఠశాలల బంద్ నిర్వహించనున్నట్టు అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.వెంకటరావు తెలిపారు. వాగ్దేవి పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లాలోని కట్టమంచి రామలింగేశ్వరరెడ్డి పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని ఈ నెల 18న హాస్టల్‌లో ఆత్మహత్య చేసుకుందని, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వెళ్లిన ఏపీ అన్- ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పుల్లయ్య, కర్నూలు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిలపై ఎస్ఎఫ్ఐ నాయకులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచార న్నారు. ప్రస్తుతం వారు ఆస్పత్రిలో చావుబతుకుల్లో ఉన్నా రన్నారు. ఆ ఘటనకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు విద్యాసంస్థలు బంద్ నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఉదయం పది గంటలకు ఆయా ప్రైవేటు పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు ర్యాలీగా జిల్లా కలెక్టరేట్ వరకు వెళ్లనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, కోశాధికారి ఎంవీవీ సత్య నారాయణ, నాయకులు శంకరరావు నాయుడు, ఎల్.రాజాజీ, ఈ.భాస్కరరావు, వెంకటేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఉక్కు కాంట్రాక్ట్ కార్మికుడి మృతి

- గాయాలతో బయట పడిన మరో కార్మికుడు
- స్టీల్‌ప్లాంట్ ఫ్లై ఓవర్‌పై ఘటన
- ప్రమాదానికి గురైన బైక్‌లో మద్యం సీసాలు లభ్యం



సంఘటనా స్థలంలో మృతదేహం వద్ద గుమిగూడిన జనం



బైక్‌లో ఉన్న మద్యం సీసాలు

పెదగంట్యాడ : స్టీల్‌ప్లాంట్ ఫ్లై ఓవర్‌పై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉక్కు కాంట్రాక్ట్ కార్మికుడు అక్కడికక్కడే మృతి చెందగా, మరో కార్మికుడు గాయాలతో బయట పడ్డారు. ఇందుకు సంబంధించిన వివరాలు వున్నాయి.

స్థానిక దల్లివానిపాలెం గ్రామానికి చెందిన తిప్పల అప్పలరెడ్డి (42), దయాళ్‌నగర్ ప్రాంతానికి చెందిన అమ్మతల్లి నాయుడు స్నేహితులు.వీరిద్దరూ స్టీల్‌ప్లాంట్‌లో కాంట్రాక్టు కార్మికులుగా పని చేస్తున్నారు. కొంతకాలంగా అప్పలరెడ్డి గోపాలపట్నం సమీపంలోని వెంకటాపురంలోని తమ అత్త వారింట్లో ఉంటున్నాడు. అతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ఈ ఇద్దరు స్నేహితులు విధి నిర్వహణ నిమిత్తం సోమవారం ఉదయం బైక్‌పై బయలుదేరారు. వీరు స్టీల్‌ప్లాంట్ ఫ్లైఓవర్ పైకి వచ్చేసరికి బైక్ అదుపు తప్పడంతో అప్పలరెడ్డి పక్కనే ఉన్న ఫుట్‌పాత్‌ను బలంగా ఢీకొన్నాడు. దీంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు.

ఈ ప్రమాదంలో అమ్మతల్లి నాయుడు గాయాలతో బయట పడ్డాడు. న్యూపోర్టు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని అమ్మతల్ల నాయుడును చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అప్పలరెడ్డి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం కెజీహెచ్‌కు తరలించారు.

మృతుడి కుటుంబసభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. సీఐ సోమశేఖర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇదిలావుండగా, ప్రమాదానికి గురైన బైక్‌లో నాలుగు మద్యం సీసాలు లభించాయి. ప్రమాదానికి గురైన ఇద్దరూ మద్యం మత్తులో ఉన్నట్టు పోలీసులు భావిస్తున్నారు.

ఆర్మీ ర్యాలీకి ఉచిత శిక్షణ

కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): విజయనగరంలో అక్టోబరు 6వ తేదీ నుంచి నిర్వహించనున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో పాల్గొనే అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్టు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. శిక్షణ పొందాలనుకొనే అభ్యర్థులు ఈ నెల 31వ తేదీ ఉదయం 9 గంటలకు హాజరుకావాలని చెప్పారు. అనకాపల్లి మున్సిపల్ స్టేడియం, నర్సీపట్నం డివిజన్‌కు చెందిన అన్ని మండలాల అభ్యర్థులు సెప్టెంబరు 1న నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, విశాఖపట్నం డివిజన్ లోని అభ్యర్థులు, పాడేరు డివిజన్‌లోని అన్ని మండలాల అభ్యర్థులు సెప్టెంబరు 6నవిశాఖ ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో జరిగే ఎంపికల్లో పాల్గొనాలని సూచించారు.

కొట్లాట కేసులో ఇరు వర్గాలపై కేసు

ఆరిలోవ : ముడసర్లలోవ పార్కు వద్ద ఆదివారం మద్యం సేవించికొట్లాటకు పాల్పడిన ఇరు వర్గాలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఇరువర్గాలకు చెందిన వారు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో కొందరు ఇద్దరి మధ్య రాజీ కుదర్చినట్టు సమాచారం. కాగా, సోమవారం మద్యం తాగి గొడవ చేస్తున్న 25 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

నంద్యాల ఎన్నికల విధులకు ఎస్పీ

విశాఖపట్నం: నంద్యాల ఉప ఎన్నికల విధుల్లో పాల్గొనేందుకు జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ వెళ్లారు. ఆయన వచ్చేవరకు ఓఎస్‌డీ సిద్దార్థ కౌషిల్‌కు అదనపు ఎస్పీగా బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

ఆత్మహత్యాయత్నం నుంచి మహిళను రక్షించిన ఏఎస్ఐ

బీచ్ రోడ్డు : ఆర్కే బీచ్‌లో పాండురంగస్వామి జంక్షన్ ఎదురుగా వున్న తీరంలో సోమవారం మధ్యాహ్నం ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఓ మహిళను ఏఎస్ఐ రక్షించి మూడో పట్టణ పోలీసులకు తీసుకెళ్లి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. పాండురంగ స్వామి జంక్షన్ ఎదురుగా తీరంలో మధ్యాహ్నం రెండు గంటలకు ఓ మహిళ సముద్రంలో దూకి ఆత్మహత్యకు యత్నించింది. దీన్ని గమనించిన ఓ యువకుడు కేకలు వేయడంతో సమీపంలో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ అప్పారావు వెంటనే అక్కడకు చేరుకుని సదరు మహిళను రక్షించి ఒడ్డుకు తీసుకొచ్చారు.

ఆత్మయత్నానికి గల కారణాలను తెలుసుకుని, ఆమెను మూడో పట్టణ పోలీసుస్టేషన్‌కు తరలించారు. షీలానగర్‌కు చెందిన సదరు మహిళ కొంత కాలంగా మనోవేదనతో బాధ పడుతుందని తెలుసుకున్నారు.

అభ్యున్నతికి బాసటగా..

కాపు కార్పొరేషన్ ద్వారా పలు సంక్షేమ పథకాల అమలు

కాపు, తెలగ, బలిజ, ఒంటరి సామాజిక వర్గాల వారికి విద్య, ఉపాధి పథకాలు

లబ్ధి పొందుతున్న యువత • పోటీ పరీక్షల్లో దూసుకుపోతున్న విద్యార్థులు





(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

కాపుల సంక్షేమానికి బాసటగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. కాపుల అభివృద్ధికి ప్రత్యేకంగా కాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన ప్రభుత్వం భారీ మొత్తంలో నిధులను విడుదల చేస్తూ పలు సంక్షేమ పథకాలను అందిస్తోంది. ఆర్థికంగా వెనుకబడిన కాపు, తెలగ, బలిజ, ఒంటరి సామాజిక వర్గాలకు చెందిన వారికి కాపు కార్పొరేషన్ సంక్షేమ ఫలాలను అందిస్తోంది. గత కొన్నేళ్లుగా ప్రోత్సాహం కరువై వెనుకబడిన కాపు, తెలగ, బలిజ, ఒంటరి సామాజిక వర్గాలకు చెందిన ప్రజలను ఆర్థికంగా, సామాజికంగా ఉన్నత స్థితికి తీసుకువెళ్లాలన్న ఉద్దేశంతో జిల్లాల వారీగా భారీ మొత్తాలను కేటాయిస్తూ ఆయా పథకాలను అమలు చేస్తోంది. కాపు కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న పలు సంక్షేమ పథకాలపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు ఎంఎస్ఎంఈ

ఆయా సామాజిక వర్గాలకు చెందిన యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంఎస్ఎంఈ పథకాన్ని ప్రారంభించింది. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు, మధ్యతరగతికి చెందిన పారిశ్రామికవేత్తలకు రూ.10 లక్షలను సబ్సిడీతో ఆర్థిక సహాయాన్ని ఈ స్కీమ్ ద్వారా కాపు కార్పొరేషన్ అందిస్తోంది. ముగ్గురు నుంచి ఐదుగురు కాపు పారిశ్రామికవేత్తలు కలిసి ఒక ఎంఎస్ఎంఈ పరిశ్రమను ప్రారంభిస్తే వారికి ఈ సాయాన్ని అందిస్తోంది. ప్రధానంగా కాపు సమాజిక వర్గానికి చెందినవారు గ్రూప్‌గా ఏర్పడి జీవనోపాధి మెరుగుకు, మరికొంతమందికి ఉపాధి కల్పించేందుకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతోంది. ప్రభుత్వం 2017-18 ఏడాదికిగాను నలభై యూనిట్లను జిల్లాకు మంజూరు చేసింది. అయితే గ్రూప్‌గా ఏర్పాటు చేసుకుంటున్న ప్రాజెక్టు ధర కనీసం రూ.25 లక్షలు ఉండాలి. ఇందులో రూ.10 లక్షలు సబ్సిడీగా కాపు కార్పొరేషన్ అందిస్తుంది. రూ.ఐదు లక్షలను తమ వంతు పెట్టుబడిగా మార్జిన్ మనీతో పెట్టుకోవాలి. మరో రూ.10 లక్షలు బ్యాంక్ లోన్ పొందేందుకు తోడ్పాటును అందిస్తుంది.


నైపుణ్యాభివృద్ధి పథకం

కాపు కార్పొరేషన్ ద్వారా నైపుణ్యాభివృద్ధి పథకాన్ని అమలు చేస్తోంది. ఆయా సామాజిక వర్గాలకు చెందిన డిగ్రీ, పీజీ పూర్తి చేసిన, ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థుల నైపుణ్యాలను పెంచి వారికి ఉద్యోగ, ఉపాధి కల్పించేందుకు ఈ పథకాన్ని ప్రారంభించారు. ఇందుకోసం ప్రభుత్వం పలు ప్రతిష్ఠాత్మక సంస్థలతో ఒప్పందాలను కుదుర్చుకుంది. కాపు కార్పొరేషన్ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అవ్వడం ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందులో భాగంగా అర్హులైన విద్యార్థులకు నిర్దేశిత ప్రక్రియ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. ఆయా విద్యార్థులు వివిధ రంగాల్లో నైపుణ్యం సాధించి ఉపాధి పొందే స్థాయికి చేరేలా ఈ పథకం ఎంతో ఉపకరిస్తుంది. 2016-17 ఏడాదిలో రాష్ట్రంలో 15,661 మంది విద్యార్థులను ఎంపిక చేసి నైపుణ్యాన్ని కల్పించింది. ఇందుకోసం 7.13 కోట్ల రూపాయలను వెచ్చించింది.

విద్యోన్నతి పథకం

పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుపేదలకు ఉచితంగా శిక్షణను అందించేందుకు ఈ పథకాన్ని కాపు కార్పొరేషన్ అమలు చేస్తోంది. దీనిద్వారా దేశంలోని గొప్ప కోచింగ్ కేంద్రాలలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు శిక్షణను ఇప్పిస్తారు. దేశవ్యాప్తంగా గొప్ప సంస్థలతో ఇందుకోసం కాపు కార్పొరేషన్ ఒప్పందం కుదుర్చుకుంది. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను ఎంపిక చేసి యూపీఎస్‌సీ నిర్వహించే సివిల్ సర్వీస్ పరీక్షలకు, బ్యాంకు ప్రొబేషనరీ ఆఫీసర్స్, బ్యాంకు క్లర్క్స్, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు పరీక్షలకు, స్పెషల్ ఆఫీసర్స్, స్టాఫ్ సెలక్షన్ కమిషనర్ ఆఫీసర్స్, ఇన్సూరెన్స్ ఆఫీసర్స్, ఇతర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు, ఇతర సర్వీసులకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోచింగ్‌కు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది.

రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సర్వీసెస్‌కు అయితే 750 మందిని ఎంపిక చేస్తున్నారు. తొమ్మిది నెలలపాటు శిక్షణను అందిస్తారు. శిక్షణ సంస్థలకు నేరుగా మొత్తాన్ని కార్పొరేషన్ చెల్లిస్తుంది. శిక్షణకు అవసరమన పుస్తకాలకు, స్టేషనరీ, భోజనం, వసతికి ఖర్చయ్యే మొత్తాన్ని నెలకు రూ.10 వేల చొప్పున విద్యార్థుల బ్యాంకు అకౌంట్లలో నేరుగా చెల్లిస్తారు. బ్యాంకింగ్, ఇతర ప్రవేశ పరీక్షల విద్యార్థులకు శిక్షణానంతరం రూ.ఎనిమిది వేలను స్టైఫండ్‌గా అన్నీ కలిపి అందిస్తారు. దీన్ని ఒకసారి గ్రాంట్‌గా ఇస్తారు. కోర్సు పూర్తయ్యాక ధ్రువీకరణ పత్రాన్ని చూపించాల్సి ఉంటుంది. 2016-17 ఏడాదికిగాను 3,668 మంది లబ్ధిదారులకుగాను రూ.8.89 కోట్లను కార్పొరేషన్ కేటాయించింది. ఈ ఏడాదికి అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించాల్సి ఉంది.



స్వయం ఉపాధి పథకం

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల చెందిన లబ్ధిదారులను ఎంపిక చేసి స్వయం ఉపాధి పథకం కింద రూ.లక్ష సబ్సిడీ రూపంలో ఆర్థిక సహాయాన్ని అందించనున్నారు. తద్వారా లబ్ధిదారులు కొత్త వ్యాపారాలను ప్రారంభించడానికి లేదా ఉన్న వ్యాపారాన్ని విస్తరించడానికి ఈ మొత్తాన్ని వినియోగించుకోవాల్సి ఉంటుంది. ఈ మొత్తానికి బ్యాంకు లోన్‌గా మరికొంత మొత్తాన్ని తీసుకునేందుకు కూడా అవకాశముంది. అదే సమయంలో కాపు వ్యాపారస్తులు కొత్త వ్యాపారాలను ప్రారంభించేందుకు కూడా ఈ పథకం ఎంతో ఉపకరిస్తుంది. 2015-16లో 14,355 మంది లబ్ధిదారులకు 187.95 కోట్ల రూపాయలను అందించగా, 2016-17 ఏడాదికిగాను 48,856 మందికి రూ.619.48 కోట్లు రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేషన్ ద్వారా అందించింది.

విదేశీ విద్యా దీవెన పథకం

విదేశాల్లో ఉన్నత చదువులు చదవాలన్న ఆకాంక్ష ఉన్న నిరుపేదలకు ఈ పథకం ద్వారా గొప్ప అవకాశాన్ని కాపు కార్పొరేషన్ కల్పిస్తోంది. ఈ పథకం కింద ద్వారా నిర్ణీత ప్రక్రియలో ఎంపిక చేసిన అభ్యర్థులకు రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించి విదేశాలకు ఉన్నత చదువుల కోసం పంపిస్తారు. విదేశాల్లోని విశ్వవిద్యాలయాల్లో గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్, పీహెచ్‌డీ, సీపీఏ, సీపీఎం వంటి కోర్సులను అభ్యసించవచ్చు. ఈ పథకానికి ఎంపికైన విద్యార్థులకు రెండు విడతలుగా విద్యార్థుల అకౌంట్లలోకి మొత్తాన్ని జమ చేస్తారు. ఈ పథకానికి అర్హత సాధించడానికి కుటుంబ వార్షిక ఆదాయం ఆరు లక్షల రూపాయల్లోపు ఉండాలి. 2016-17 ఏడాదికిగాను 398 మంది లబ్ధిదారులకు రూ.34.30 కోట్లను ఈ కార్పొరేషన్ ద్వారా ఖర్చు చేశారు.

కాపుల అభ్యున్నతికి పెద్దపీట



రాష్ట్ర ప్రభుత్వం కాపుల అభ్యున్నతిపై ప్రత్యేకంగా దృష్టిసారించింది. ఇందుకోసం పలు సంక్షేమ పథకాలను కార్పొరేషన్ ద్వారా అమలు చేస్తోంది. ఇప్పటికే ఆయా పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లి ప్రజలకు అవగాహన కలిగిస్తున్నాం. ముఖ్యంగా పోటీ పరీక్షలకు, విదేశాల్లో ఉన్నత చదువులు చదవాలనుకునే వారికి, స్కిల్స్ పెంచుకోవాలనుకునేవారికి పలు పథకాలు అందుబాటులో ఉన్నాయి. వీటిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి దిశగా అడుగులు వేయాలి.

-మురళీకృష్ణ, బీసీ కార్పొరేషన్ ఈడీ



విగ్రహాల ఎత్తుపైనా ఆంక్షలు

8 అడుగులు దాటితే ఎక్కడికక్కడే నిమజ్జనం

(ఆంధ్రజ్యోతి-గాజువాక)

చవితి ఉత్సవాలు సజావుగా సాగేందుకంటూ అధికారులు పలు ఆంక్షలు విధిస్తున్నారు. విగ్రహాల ఎత్తుపైనా ఈ ఏడాది కొత్త నిబంధన తెరపైకి తెచ్చారు. ఎనిమిది అడుగులకు మించి ఎత్తైన విగ్రహాన్ని ఏర్పాటుచేస్తే...అదేచోట నిమజ్జనం చేయాలని స్పష్టం చేస్తున్నారు. నిర్వాహకులు పోటాపోటీగా చేస్తున్న విగ్రహాల ఏర్పాట్ల వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఉత్సవాల నిర్వహణలో భాగంగా వివాదాలకు, ప్రమాదాలకు, అల్లర్లకు ఆస్కారం వున్న ప్రతి అంశంపైనా ఆంక్షలు విధించారు. గత ఏడాదిలాగే సముద్ర తీరంలో నిమజ్జనాల విషయంలో నిషేధాజ్ఞలు కొనసాగిస్తున్నారు. వాటికి తోడు రికార్డింగ్ డ్యాన్స్‌లు, డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమాలను నిషేధించారు.

ఈ నిబంధనలు పాటించాలి..

- సౌండ్ బాక్సులను మాత్రమే వినియోగించాలి. లౌడ్ స్పీకర్లకు అనుమతి లేదు. అలాగే ఎక్కువ సంఖ్యలో బాక్సుల ఏర్పాటుకు అనుమతి లేదు.
- ఆస్పత్రులు, విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రార్థనా మందిరాల పరిసరాల్లో సౌండ్ సిస్టమ్ వినియోగించరాదు.
- శబ్ద కాలుష్యానికి కారణమైతే రూ.నాలుగు వేలు జరిమానా విధిస్తారు. అప్పటికీ కొనసాగితే పర్యావరణ చట్టం 1986, సెక్షన్ 15 ప్రకారం ఐదేళ్ల వరకు జైలుశిక్ష పడే అవకాశం వుంది.
- మందుగుండు సామగ్రిని పూర్తిగా నిషేధించారు.
- ట్రాఫిక్‌కు అంతరాయం కలిగేలా రహదారులపై పందిళ్లు వేస్తే చర్యలు తీసుకుంటారు.
- భక్తులకు దర్శనాల్లో అసౌకర్యం కలగకుండా వలంటీర్లను నిర్వాహకులు ఏర్పాటుచేసుకోవాలి. కనీసం ఒక్కరైనా అక్కడ అందుబాటులో వుండాలి.
- దర్శనం వేళలు తెలిపే బోర్డులు ఏర్పాటుచేయాలి.
- అక్రమంగా విద్యుత్ కనెక్షన్లు తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటారు.
- చందాల పేరిట బలవంతపు వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవు.
- నిమజ్జనోత్సవాలు సాయంత్రం ఐదు నుంచి రాత్రి పది గంటల మధ్య ముగించాలి. మల్టీ ఏక్సిల్ వాహనాలను ఊరేగింపునకు ఉపయోగించాలి. వాటికి ఎంవీ ఇన్‌స్పెక్టర్ల నుంచి అనుమతి పొందాలి.
- పెద్ద వేదికల వద్ద సీసీ టీవీలు ఏర్పాటుచేయాలి. అలాగే అగ్నిమాపక పరికరాలు, జనరేటర్లు అందుబాటులో వుంచాలి.
- పీఓపీతో తయారుచేసే విగ్రహాల ఏర్పాటుకు అనుమతించరు. అదేవిధంగా జీవీఎంసీ, ఎలక్ట్రిసిటీ శాఖల నిబంధనలను వీటితోపాటు పాటించాలి. ఆయా అనుమతులు సింగిల్ విండో పద్ధతిలో లభించేలా ఏర్పాట్లు చేశారు. అందుకోసం ఇంటిగ్రేటెడ్ రిసెప్షన్ కమిటీని ఏర్పాటు చేశారు.

అతిక్రమిస్తే.. అనుమతులు రద్దు



ఉత్సవ నిర్వాహకులంతా తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలి. పై నిబంధనల్లో దేనిని అతిక్రమించినా..అనుమతులు రద్దు చేస్తాం. చట్టపరమైన చర్యలకు బాధ్యులవుతారు. పరిమితులకు లోబడి నిమజ్జనోత్సవాలను నిర్వహించాలి. ప్రజలకు అసౌకర్యం కలిగే ఏ చర్యలను ఉపేక్షించం.

-రామమోహనరావు, సౌత్ ఏసీపీ

India's largest trade partner?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. Justice Deepak Mishra, 45th Chief Justice of India, will assume office on…..
1) 27 August 2017 2) 28 August 2017
3) 29 August 2017 4) 30 August 2017
5) 31 August 2017

2. Who is the President of Kenya re-elected for second term in the August 2017 general elections?
1) Uhuru Kenyatta
2) Muhammadu Buhari 3) Jacob Zuma
4) Robert Mugabe 5) None of these

3. Ruth Pfau, popularly known as Pakistan's Mother Teresa has passed away. She hailed from which country?
1) Switzerland 2) South Sudan
3) South Africa 4) Saudi Arabia
5) Germany

4. Name the countries for first time are going to conduct Indra tri-services exercise, involving their armies, navies and the air forces in October 2017 to further ramp up military ties?
1) India and USA 2) India and UK
3) India and Russia 4) India and China
5) India and Japan

5. Usain Bolt announced retirement to athletics recently. He is widely considered to be the greatest sprinter of all time. He belongs to ……
1) Jamaica 2) Kenya 3) Zimbabwe
4) Brazil 5) None of these

6. Who was served as the Returning Officer for the 15th Presidential election held on 17 July 2017?
1) Anoop Mishra 2) Shumsher K. Sheriff
3) Hamid Ansari 4) Sumitra Mahajan
5) None of the above

7. Which of the following lines forms border between North Korea and South Korea?
1) 18th Parallel north
2) 28th Parallel north
3) 38th Parallel north
4) 48th Parallel north
5) None of the above

8. Which of the following statements correct regarding Asian Infrastructure Investment Bank (AIIB)?
1) AIIB started operation after the agreement entered into force on 25 December 2015 and opened for business on 16 January 2016.
2) The Headquarters of AIIB is in Beijing, China.
3) Jin Liqun (China) is currently President of AIIB.
4) AIIB is an multilateral development bank that aims to support the building of infrastructure in the Asia-Pacific region.
5) All of the above

9. Which of the following bank has introduced biometric attendance in the place of the existing system of signing attendance in the attendance register?
1) State Bank of India
2) Punjab National Bank
3) Corporation Bank
4) Bank of India 5) None of these

10. The Senior IAS officer from Gujarat S. Aparna is appointed as Executive Director of the …….
1) World Bank
2) International Monetary Fund
3) World Trade Organisation
4) SAARC 5) None of these

11. Who defeated China's Zulpikar Maimaitiali in the unified WBO Asia Pacific and Oriental Super Middle weight title?
1) Vijender Singh 2) Manoj Kumar
3) Jitender Kumar 4) Gurcharan Singh
5) None of these

12. Match the following?

Author	Book
A. Y.V.Reddy	(i) A Life in Science
B. C.N.R.Rao	(ii) Advice and Descent : My Life in Public Service
C. Arundhati Roy	(iii) Matoshree
D. Sumitra Mahajan	(iv) The Ministry of Utmost Happiness

	A	B	C	D
1)	(i)	(ii)	(iii)	(iv)
2)	(iv)	(iii)	(ii)	(i)
3)	(i)	(iii)	(ii)	(iv)
4)	(ii)	(i)	(iv)	(iii)
5)	(iv)	(i)	(iii)	(ii)

13. The 75th anniversary of the Quit India Movement was observed across the country on ……
1) 7th August 2017 2) 8th August 2017

FOR ALL COMPETITIVE EXAMS

3) 9th August 2017 4) 10th August 2017
5) None of these

14. The Eighth Mekong-Ganga Cooperation Ministerial Meeting (8th MGCMM) was held on 7 August 2017 in..
1) Manila, Philippines
2) Bangkok, Thailand 3) Hanoi, Vietnam
4) Phnom Penh, Cambodia
5) None of these

15. Find the Arundhati Roy's first novel?
1) The God of Small Things
2) The End of Imagination
3) The Cost of Living
4) The Greater Common Good
5) The Algebra of Infinite Justice

16. Usain Bolt, greatest sprinter, belongs to …..
1) South Africa 2) South Sudan
3) South Korea 4) Sierra Leone
5) None of these

17. World's largest Crude Oil importer?
1) China 2) USA 3) India 4) Japan
5) None of these

18. World's largest Crude Oil exporter?
1) Saudi Arabia 2) Russia 3) Iraq
4) Canada 5) None of these

19. India's largest trade partner?
1) China 2) USA 3) UAE
4) Saudi Arabia 5) None of these

20. NABARD has conferred the 'best performance award' for 2016-17 to which regional rural bank?
1) Andhra Pragathi Grameena Bank
2) Karnataka Vikas Grameena Bank
3) Telangana Grameena Bank
4) Kaveri Grameena Bank
5) None of these

21. Who is the author of book "The Adivasi Will Not Dance"?
1) Arundhati Roy
2) Hansda Sowvendra Shekhar
3) Chetan Bhagat 4) Amitav Ghosh
5) None of these

22. Which state has the highest number of elephants, as per the Elephant census report 2017, released by the Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) Karnataka 2) Assam 3) Kerala
4) Tamil Nadu 5) None of these

23. Who is the Union Minister for Environment, Forests and Climate Change?
1) Suresh Prabhu 2) Prakash Javadekar
3) Harsh Vardhan
4) Thawar Chand Gehlot
5) Radha Mohan Singh

24. India's Elephant population as per Elephant Census 2017 released by Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) 27,312 2) 37,312 3) 47,312
4) 57,312 5) None of these

25. What is the nation wide campaign to protect elephants, launched by Union Ministry of Environment and Forests on the occasion of World Elephant Day observed on 12th August 2017?
1) Project Elephant
2) Project Heritage Animal
3) Project Gaja Raja 4) Gaj Yatra
5) None of these

26. Which of the following is the India's largest Regional Rural Bank (RRB)?
1) Andhra Pragathi Grameena Bank
2) Prathama Bank
3) Allahabad UP Gramin Bank
4) Maharashtra Gramin Bank
5) Kerala Gramin Bank

27. Mercosur is a sub-regional bloc between countries of which of the following continents?
1) North America
2) South America
3) Africa 4) Asia 5) None of these

28. McMohan Line represents boundary between which following two countries?
1) India and Afghanistan
2) India and Pakistan 3) India and China
4) India and Bangladesh 5) None of these

29. Which company occupies No.1 position in Fortune Global 500 list 2017, which ranks companies by their revenues in 2016?
1) Walmart 2) State Grid
3) Sinopec Group
4) China National Petroleum
5) Toyota Motors

30. How many Indian companies listed in Fortune Global 500 companies list?
1) 6 2) 7 3) 8 4) 9 5) None of these

31. SBI's rank in the Fortune Global 500 companies list?
1) 117 2) 217 3) 317 4) 417
5) None of these

32. Match the following?

Company	Country
A. Toyota Motors	(i) USA
B. Berkshire Hathaway	(ii) Germany
C. Volkswagen	(iii) South Korea
D. Samsung Electronics	(iv) France
E. AXA	(v) Japan

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(iii)	(iv)	(ii)	(i)	(v)
3)	(iv)	(iii)	(i)	(ii)	(v)
4)	(i)	(ii)	(iii)	(iv)	(v)
5)	(v)	(i)	(ii)	(iii)	(iv)

33. First bank to introduce ATM in India was HSBC in…
1) 1957 2) 1967 3) 1977 4) 1987
5) None of these

Answers

1) 2	6) 1	11) 1	16) 5	22) 1	28) 3
2) 1	7) 3	12) 4	17) 1	23) 3	29) 1
3) 5	8) 5	13) 3	18) 1	24) 1	30) 2
4) 3	9) 2	14) 1	19) 1	25) 4	31) 2
5) 1	10) 1	15) 1	20) 2	26) 5	32) 5
			21) 2	27) 2	33) 4

Jobs ఉద్యోగాలు

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (బిఇసిఐఎల్) - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 42

- **కంటెంట్ ఆడిటర్**

ఖాళీలు: 1
అర్హత: పీజీ డిప్లొమా(జర్నలిజం/ మాస్ కమ్యూనికేషన్) + విజువల్ మీడియా లేదా న్యూస్ ఏజెన్సీ(ఎఎన్ఐ/ పిటిఐ/ యుఎన్ఐ)ల్లో మూడేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ డిప్యూటీ డైరెక్టర్ (న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

- **సీనియర్ మానిటర్**

ఖాళీలు: 3
అర్హత: పీజీ డిప్లొమా ఇన్ జర్నలిజం ఉత్తీర్ణత + మీడియా / న్యూస్ ఏజెన్సీల్లో రెండేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ అసిస్టెంట్ డైరెక్టర్(న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

- **మానిటర్**

ఖాళీలు: 38
అర్హత: గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి. పీజీ డిప్లొమా(జర్నలిజం)/డిగ్రీ(జర్నలిజం / మాస్ కమ్యూనికేషన్) పూర్తిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.becil.com

సిఎస్ఐఆర్ నెట్

కౌన్సెల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్(సిఎస్ఐఆర్)- నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్)కు ప్రకటన విడుదల చేసింది.
విభాగాలు: కెమికల్ సైన్సెస్/ ఎర్త్, అట్మాస్ఫియరిక్/ ఓషన్/ ప్లానెటరీ సైన్సెస్/ లైఫ్ సైన్సెస్/ మేథమెటికల్ సైన్సెస్/ ఫిజికల్ సైన్సెస్
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఎమ్మెస్సీ / తత్సమాన పరీక్ష/ ఇంటిగ్రేటెడ్ బిఎస్- ఎంఎస్/ నాలుగేళ్ల బిఇ/ బిటెక్/ బిఫార్మసీ/ ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జెఆర్ఎఫ్‌లకు జూలై 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. లెక్చరర్‌షిప్‌నకు వయోపరిమితి నిబంధన లేదు.
సిఎస్ఐఆర్ - యుజిసి టెస్ట్ జరిగే తేదీ: డిసెంబరు 17
పరీక్ష కేంద్రాలు: గుంటూరు, హైదరాబాద్
పరీక్ష ఫీజు: రూ.1000(ఒబిసిలకు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది.)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఫీజు డిపాజిట్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ఆన్‌లైన్ దరఖాస్తునకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 16
ఆన్‌లైన్ దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 23
వెబ్‌సైట్: www.csirhrdg.res.in

పీజెటిఎస్ఎయు

హైదరాబాద్, రాజేంద్ర నగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ (పీజెటిఎస్ఎయు)- **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 224
విభాగాలు: అగ్రికల్చర్ 186(6 పోస్టులను లైబ్రరీ సైన్స్‌కు కేటాయించారు), అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ 22, హోం సైన్స్ 16
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 29
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?

విద్యుత్

1. విద్యుత్ ప్రవాహం ------
ఎ) సదిశ రాశి బి) అదిశ రాశి
సి) ఎ, బి డి) ఎ, బి లు కావు

2. ఓం, వెబ్ ఓంల మధ్య సంబంధం?
ఎ) $1\ \Omega = 10^{10}$ ab Ω బి) $1\ \Omega = 10^{8}$ ab Ω
సి) $1\ \Omega = 10^{9}$ ab Ω డి) $1\ \Omega = 10^{7}$ ab Ω

3. మూడు నిరోధాలను శ్రేణిలో కలిపితే ఫలిత నిరోధం R_1, సమాంతరంగా కలిపితే ఫలిత నిరోధం R_2 అయితే R_1 / R_2 విలువ?
ఎ) 3 బి) 9 సి) 1/9 డి) 1/3

4. ఒక ఆదర్శ అమ్మీటర్ నిరోధం?
ఎ) సున్నా బి) అనంతం సి) 1000 Ω డి) 10 Ω

5. ఓం నియమం అనువర్తించకూడనిది?
ఎ) ఎసి వలయం
బి) అధిక ఉష్ణోగ్రత ఉన్న వాహకాలు
సి) వాహకాలు డి) అర్ధ వాహకాలు

6. ఒక నిరోధం పొడవును రెట్టింపు చేస్తే నిరోధం?
ఎ) సగమవుతుంది బి) రెట్టింపవుతుంది
సి) నాలుగోవంతవుతుంది డి) మారదు

7. ప్రామాణిక నిరోధాలు తయారుచేయడానికి వాడే పదార్థం?
ఎ) రాగి బి) కాన్‌స్టంటన్ సి) వెండి డి) టంగ్‌స్టన్

8. 1 KWH విలువ =
ఎ) 36×10^5 J బి) 36×10^5 ev
సి) 36×10^6 J డి) 36×10^3 J

9. వివిధ సంయోగాలతో రెండు ఫలిత నిరోధాలు 18 Ω, 4 Ω . అయితే ఆ నిరోధాలు Ω లలో
ఎ) 9, 9 బి) 11, 7 సి) 6, 12 డి) 10, 8

10. ఒక వాహకం ద్వారా 0.5 ఆంపియర్ విద్యుత్ ప్రవహిస్తుంది. అయితే ఒక నిముషంలో దాని ద్వారా ప్రవహించిన ఆవేశం?
ఎ) 3C బి) 0.3C సి) 33C డి) 30C

11. విద్యుత్ ప్రవాహం వల్ల అయస్కాంత ఫలితం కలుగుతుందని కనుగొన్నది?
ఎ) మాక్స్‌వెల్ బి) ఆయిర్‌స్టెడ్ సి) ఫెర్మి డి) ఫ్లెమింగ్

12. ప్రేరిత విద్యుచ్ఛాలక బలం దిశను తెలుసుకోవడానికి ఉపయోగించే నియమం?
ఎ) ఆంపియర్ ఎడమచేతి నిబంధన
బి) మాక్స్‌వెల్ నిబంధన
సి) ఫ్లెమింగ్ ఎడమచేతి నిబంధన
డి) ఫ్లెమింగ్ కుడి చేతి నిబంధన

13. స్వయం ప్రేరణ గుణకానికి, అన్యోన్య ప్రేరణ గుణకానికి ఎస్ఐ ప్రమాణాలు వరసగా?
ఎ) హెన్రీ, ఫారడ్ బి) ఫారడ్, ఫారడ్
సి) హెన్రీ, హెన్రీ డి) ఫారడ్ హెన్రీ

14. ఒక తీగచుట్ట నుంచి నిలువుగా వదలిన దండయస్కాంతం తీగచుట్టలో నుంచి కిందికి పడుతోంది. దాని త్వరణం?
ఎ) g కంటే ఎక్కువ బి) g కంటే తక్కువ
సి) g కి సమానం డి) పైవేవీ కావు

15. పాస్ఫర్ - బ్రాంజ్ ధర్మం?
ఎ) యంగ్ గుణకం ఎక్కువ, ధృఢతా గుణకం తక్కువ
బి) యంగ్ గుణకం తక్కువ, ధృఢతా గుణకం ఎక్కువ
సి) యంగ్ గుణకం ఎక్కువ, ధృఢతా గుణకం ఎక్కువ
డి) యంగ్ గుణకం తక్కువ, ధృఢతా గుణకం తక్కువ

16. ఫ్యూజ్ వైర్ ముఖ్య ధర్మాలు
ఎ) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
బి) ఎక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
సి) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
డి) ఎక్కువ నిరోధం, ఎక్కువ ద్రవీభవన స్థానం

17. 'గాస్' కు సమానమైన విలువ?
ఎ) 10^4 T బి) 10^3 T సి) 10^2 T డి) 10T

18. రెండు ఎలక్ట్రానిక్ పుంజాలు సమాంతరంగా ఒకే దిశలో ఉన్నాయి. అవి
ఎ) వికర్షించుకొంటాయి బి) ఆకర్షించుకొంటాయి
సి) వాటి వేగాలు తగ్గుతాయి
డి) ఎటువంటి అన్యోన్య ప్రభావం ఉండదు

19. అయస్కాంత అభివాహంలో మార్పు ఆగిపోయినపుడు ప్రేరిత విద్యుచ్ఛాలక బలం?
ఎ) తగ్గుతుంది బి) స్థిరం
సి) శూన్యం డి) పెరుగుతుంది

20. సమాంతరంగా షంట్ నిరోధాన్ని కలిపిన గాల్వనోమీటర్‌ను వలయంలో శ్రేణిలో కలిపితే ఆ అమరిక పేరు?
ఎ) వోల్టుమీటరు బి) అమ్మీటరు
సి) మల్టిమీటరు డి) ఓం మీటరు

21. B, H, I ల సంబంధం?
ఎ) $B = u_0 H$
బి) $B = u_0 (H + I)$
సి) $B = u_0 I + H$ డి) $B = uH$

22. కండెన్సర్ పలకల మధ్య నిరోధకాన్ని ఉంచితే స్థితి శక్తి?
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) మారుతుంది.


23. ఒక కండెన్సర్‌లో నిలువ ఉండే శక్తి?
ఎ) QV బి) QC / 2 సి) QV/2 డి) 1/2 CV/2

24. సబ్బు బుడగను ఆవేశ పరిస్తే?
ఎ) వ్యాకోచిస్తుంది బి) సంకోచిస్తుంది
సి) పేలిపోతుంది
డి) ఎటువంటి మార్పునకు లోను కాదు



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్



25. ఎలక్ట్రాన్ల శక్తిని పెంచాలి అంటే వాటిని -------
ఎ) బాగా ఎత్తునుంచి కిందికి పడవేయాలి
బి) సీసం దిమ్మె ద్వారా పంపాలి
సి) విద్యుత్ పొటెన్షియల్ ద్వారా ప్రయాణం చేయించాలి
డి) అధికంగా వేడిచేయాలి.

26. ఒక వస్తువు ఆవేశానికి, పొటెన్షియల్‌కు గల నిష్పత్తి?
ఎ) వాహకత్వం బి) కెపాసిటెన్స్
సి) ప్రేరకత్వం డి) నిరోధం

27. ఒక సర్పిలాకారపు స్ప్రింగ్ ద్వారా ఏకముఖ విద్యుత్ ప్రవాహాన్ని పంపారు. ఆ స్ప్రింగ్ -----
ఎ) సాగుతుంది బి) గుండ్రంగా తిరుగుతుంది
సి) సంకోచిస్తుంది డి) ఏదీకాదు

28. 100 w, 200V బల్బు నిరోధం ------
ఎ) 200 Ω బి) 100Ω సి) 150Ω డి) 400Ω

29. మానవుని నిరోధం సుమారు -------
ఎ) 10^2 Ω బి) 10^4 Ω సి) 10^5 Ω డి) 10^6 Ω

30. ఒక అర్ధ వాహకం ఉష్ణోగ్రతను పెంచినపుడు దాని నిరోధం
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) పైవేవీ కాదు

31. 3Ω నిరోధం గల తీగను మూడు సమాన భాగాలుగా కత్తిరించారు. ఆ తరవాత ఈ మూడు భాగాలను వాటి చివరలు కలిసేటట్లు ముడిపెట్టారు. ఈ అనుసంధాన నిరోధం?
ఎ) 3 Ω బి) 1/3 Ω సి) 2/3 Ω డి) 1Ω

32. శక్మాంతరాన్ని -------తో కొలుస్తారు?
ఎ) అమ్మీటర్ బి) గాల్వనా మీటర్
సి) ఓల్టు మీటర్ డి) కెపాసిటర్

33. మేఘాలలోకి గాలి పటాలను ఎగురవేసి అవి విద్యుదావేశంతో ఉంటాయని నిరూపించిన శాస్త్రవేత్త---------
ఎ) ఆంపియర్ బి) ఆయిర్‌స్టెడ్
సి) ఫ్లెమింగ్ డి) ఫ్రాంక్లిన్

34. రేడియో, టార్చిలైట్, టేపు రికార్డర్లలో ఉపయోగించే ప్రాథమిక ఘటం?
ఎ) వోల్టా ఘటం బి) అనార్ద్ర ఘటం
సి) లెక్లాంచి ఘటం డి) బైక్రోమేట్ ఘటం

35. టెలిగ్రాఫ్‌ల్లో ఉపయోగించే కోడ్?
ఎ) పిన్ బి) BCD సి) మోర్స్ డి) టెలి

36. ఎలక్ట్రిక్ బల్బుల్లో నింపే వాయువు?
ఎ) హైడ్రోజన్ బి) ఆర్గాన్
సి) ఆక్సిజన్ డి) నైట్రోజన్

37. కరెంట్ ప్రయాణించడానికి అది ఏ మార్గాన్ని ఎంచుకొంటుంది?
ఎ) గరిష్ఠ నిరోధం బి) మధ్యస్థ
సి) కనిష్ఠ నిరోధం డి) పైవేవీ కాదు

38. షార్ట్ సర్క్యూట్ అయినపుడు వలయంలో కరెంట్?
ఎ) పెరుగుతుంది బి) స్థిరంగా ఉంటుంది
సి) తగ్గుతుంది డి) చెప్పలేం

39. విశిష్ఠ నిరోధానికి ప్రమాణం?
ఎ) ఓం/ మీటర్ బి) మో/ మీటర్
సి) ఓం మీటర్ డి) మీటర్ / మో

40. బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?
ఎ) నిక్రోం బి) టంగ్‌స్టన్
సి) మాంగనీస్ డి) క్రోమియం

41. విద్యుత్ప్రవాహం వల్ల ఉష్ణ ఫలిత అనువర్తనం?
ఎ) విద్యుత్ - ఇస్త్రీ పెట్టె బి) ఇమ్మర్షన్ హీటర్
సి) ఎలక్ట్రిక్ స్టౌ డి) పైవన్నీ

42. విద్యుత్ పని w, కరెంట్ i, నిరోధం R, కాలం t ల మధ్య సంబంధం?
ఎ) $w = iRt$ బి) $w = i^2 R/t$
సి) $w = i^2Rt$ డి) $w = i^2t/R$

43. ఒక విద్యుత్ సాధనం వాటేజ్(P)ను తెలిపే సమీకరణం?
ఎ) $p = vi$ బి) $p = v^2/R$
సి) $p = i^2R$ డి) పైవన్నీ

44. ఇళ్లలోకి సరఫరా చేసే విద్యుత్ పొటెన్షియల్ భేదం?
ఎ) 220v బి) 130v సి) 240v డి) 180v

45. నిత్య జీవితంలో విద్యుత్ శక్తిని కొలిచేందుకు ఉపయోగించే పెద్ద ప్రమాణం
ఎ) వాట్ - గంట బి) కిలోవాట్ - గంట
సి) వాట్ - సెకను డి) జౌల్ / సెకను

46. విద్యుత్ ప్రవాహం వల్ల ఉత్పత్తి అయ్యే ఉష్ణరాశిని కొలిచే సూత్రం?
ఎ) $Q = mst$ బి) $Q = ms/t$
సి) $Q = m/st$ డి) $Q = ms$

47. విద్యుత్ రసాయన తుల్యాంకానికి ప్రమాణాలు?
ఎ) గ్రామ్/ కూలూమ్ బి) గ్రామ్ కూలూమ్
సి) కూలూమ్/ గ్రాం డి) గ్రామ్ / ఆంపియర్

48. విద్యుద్విశ్లేషణం వల్ల కాపర్ సల్ఫేట్ ద్రావణం గాఢత-----
ఎ) పెరుగుతుంది బి) మారదు సి) తగ్గుతుంది
డి) పెరిగి తగ్గుతుంది

49. విద్యుత్ప్రవాహం వల్ల ఏదైనా బిందువు వద్ద ఏర్పడిన అయస్కాంత క్షేత్ర (B) దిశ ఆ బిందువు వద్ద గీసిన ------- దిశలో ఉంటుంది.
ఎ) అభిలంబ రేఖ బి) సరళరేఖ
సి) స్పర్శ రేఖ డి) ఏదీకాదు

50. ప్రాంతీయ ట్రాన్స్‌ఫార్మర్లు------
ఎ) స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్
బి) స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
సి) స్టెప్ అప్, స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
డి) ఏదీ కాదు

సమాధానాలు

1) బి	9) సి	17) ఎ	25) సి	34) బి	43) డి
2) సి	10) డి	18) బి	26) బి	35) సి	44) సి
3) బి	11) బి	19) సి	27) సి	36) బి	45) బి
4) ఎ	12) డి	20) బి	28) డి	37) సి	46) ఎ
5) డి	13) సి	21) బి	29) సి	38) ఎ	47) ఎ
6) బి	14) బి	22) బి	30) బి	39) సి	48) బి
7) బి	15) ఎ	23) ఎ	31) బి	40) బి	49) సి
8) ఎ	16) బి	24) ఎ	32) సి	41) డి	50) బి
			33) డి	42) సి	

ఉద్యోగాలు

డిఎంఇ

ఆంధ్రప్రదేశ్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ) - **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 198
విభాగాలు: అనాటమీ/ ఫిజియాలజీ/ ఫార్మకాలజీ/ మైక్రోబయాలజీ/ ఎమర్జెన్సీ మెడిసిన్/ ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్
అర్హత: (ఎమ్మెస్/ ఎండి)(అనాటమి)/ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (మెడికల్ అనాటమీ) + పిహెచ్‌డి(మెడికల్ అనాటమీ)/ (ఎమ్మెస్సీ + డిఎస్సీ)(మెడికల్ అనాటమీ)/ ఎండి(ఫిజియాలజీ)/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (ఫిజియాలజీ)/ (ఎమ్మెస్సీ+ పిహెచ్‌డి)(మెడికల్ ఫిజియాలజీ)/ ఎండి(బయోటెక్నాలజీ/ మైక్రో బయాలజీ/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ(బ్యాక్టీరియాలజీ/ మెడికల్ బ్యాక్టీరియాలజీ) + పిహెచ్‌డి(మెడికల్ బ్యాక్టీరియాలజీ) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: జూలై 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
ఎంపిక: అకడమిక్ మెరిట్ లిస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కానీ పర్సనల్‌గా గానీ కింది చిరునామాకు పంపుకోవాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Director of Medical Education, AP, Vijayawada
వెబ్‌సైట్: www.dme.ap.nic.in

అడ్మిషన్స్

టాటా మెమోరియల్ హాస్పిటల్

టాటా మెమోరియల్ హాస్పిటల్ - కేన్సర్ పేషెంట్లకు క్లినికల్ కేర్ & సైకో సోషల్ కేర్ అందించేందుకు ఉద్దేశించిన **'పేషెంట్ నేవిగేటర్ సర్టిఫికెట్ కోర్స్'**కు దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు కాల వ్యవధి: ఆరునెలలు
కోర్సు ఫీజు: రూ.18,000
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: https://tmc.gov.in

యూనివర్సిటీ ఆఫ్ లక్నో

యూనివర్సిటీ ఆఫ్ లక్నో - **ఎంబిఎ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు విభాగాలు: ఫైనాన్స్ & కంట్రోల్/ హెచ్‌ఆర్& ఐఆర్/ ఇంటర్నేషనల్ బిజినెస్/ మార్కెటింగ్
అర్హత: 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణ.
ఎంపిక: క్యాట్ 2017 స్కోరు ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా క్యాట్ 2017కు దరఖాస్తు చేసుకొని ఆ తరవాత లక్నో యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవాలి.
క్యాట్ రిజిస్ట్రేషన్: సెప్టెంబరు 20 వరకు
క్యాట్ 2017 ఎగ్జామ్: నవంబరు 26
యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ: 2018 జనవరి 31
వెబ్‌సైట్: www.lkouniv.ac.in

ఐఐటిబి - మోనాష్

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటిబి), ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లోని మోనాష్ యూనివర్సిటీ ఉమ్మడిగా నిర్వహిస్తున్న 'ఐఐటిబి - మోనాష్ రీసెర్చ్ అకాడమీ - **పిహెచ్‌డి ప్రోగ్రామ్**'నకు దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: సైన్స్/ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్/ ఐటి/ ఇంజనీరింగ్/ హ్యూమానిటీస్/ సోషల్ సైన్సెస్/ డిజైన్ / మేథమెటిక్స్
అర్హత: ఫస్టు క్లాస్ మార్కులతో పీజీ/ బిఎస్సీ/ బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి. గేట్/ జిఆర్ఇ/ సిఎస్ఐఆర్- నెట్ / జామ్ ఎగ్జామ్స్‌లో అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.iitbmonash.org

... మొదటి పేజీ తరువాయి

వాహనాల రద్దీ ఎక్కువగా వుంటుంది. ఉదయం, సాయంత్రం మూడేసి గంటల వ్యవధిలో వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఎన్ఏడీ జంక్షన్ మీదుగా మూడు గంటల వ్యవధిలో పాతిక వేల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయని విద్యార్థుల అధ్యయనంలో వెల్లడైంది. వీటిలో ద్విచక్ర వాహనాలు ఎక్కువ కాగా తరువాత ఆటోలు, కార్లు, బస్సులు వున్నాయి. వాటిలో సగం వరకు భారీట్రక్కులు వుంటున్నాయి. ఉదయం, సాయంత్రంపూట రద్దీ సమయాల్లో జంక్షన్లలో ఇరువైపులా వాహనాలు నిలిచిపోవడంతో వాటి హారన్లు, ఇంజన్ శబ్దాలు భరించలేనంతగా వుంటున్నాయి.

హనుమంతువాక, గాజువాకల్లో ప్రమాదకరం

హనుమంతువాక, గాజువాక జంక్షన్‌లలో శబ్ద కాలుష్యం 120 డెసిబిల్స్‌గా నమోదైంది. ఎన్ఏడీ జంక్షన్, మద్దిలపాలెం, తాటిచెట్లపాలెం జంక్షన్‌లలో 105 నుంచి 110 డెసిబిల్స్ నమోదైంది. సాయంత్రంతో పోల్చితే ఉదయం పూట శబ్ద కాలుష్యం ఎక్కువగా వుంటోంది. రద్దీ సమయాల్లో చెవులు చిల్లులు పడేలా హారన్లు మోగిస్తున్నట్టు విద్యార్థుల అధ్యయనంలో తేలింది.

శబ్ద కాలుష్యానికి కారణాలు

విశాఖ నగరం మీదుగా జాతీయ రహదారి వెళుతుంది. పారిశ్రామిక ప్రాంతం కావడంతో సరుకు రవాణా వాహనాల రాకపోకలు ఎక్కువగా వుంటాయి.

చెవులకు చిల్లులు!

నగర శివారుల్లో విద్యాసంస్థలు, పారిశ్రామికవాడలు వున్నాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు, కార్మికులు నగరం నుంచి ఆయా ప్రాంతాలకు వెళ్లివస్తుంటారు. దీంతో ఉత్తరాన హనుమంతువాక జంక్షన్, దక్షిణాన గాజువాక జంక్షన్‌లపై అన్ని రకాలుగా ఒత్తిడి పెరుగుతుంది. మెట్రో నగరాలతో పోల్చితే విశాఖలో ప్రజా రవాణా అతి తక్కువగా వాడతారు. ప్రజారవాణా వ్యవస్థ విస్తృతంగా లేకపోవడంతో ప్రజలు సొంత వాహనాల వినియోగం ఎక్కువగా వుంది. స్కూటీ నుంచి ట్రక్ వరకు నగరంలో 12 లక్షల వాహనాలు వున్నాయి. ఇరవై లక్షల జనాభా వున్న నగరంలో ప్రతి ఇద్దరికీ ఒక వాహనం వుందన్నమాట. సగటున ప్రతి వాహనం రెండురోజులకొకసారి బయటకు తీసినా ట్రాఫిక్ ఇబ్బందులతోపాటు వాయు, శబ్ద కాలుష్యాలు పరిమితికి మించుతాయనేది నిపుణుల విశ్లేషణ. వారి విశ్లేషణకు అనుగుణంగా ఏయూ విద్యార్థుల అధ్యయనానిన ఒక హెచ్చరికగా తీసుకోవాలి. ఇద్దరు, ముగ్గురు విద్యార్థులు ప్రాజెక్టు రిపోర్టు కోసం అధ్యయనం చేసిన నేపథ్యంలో విశాఖలో ఎక్కడెక్కడా ఎంతెంత శబ్ద కాలుష్యం వస్తోందనే అంశంపై విస్తృతమైన పరిశోధనలు చేయాల్సిన అవసరం వుందని నిపుణుల అభిప్రాయం.



ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చు

విశాఖలో శబ్ద కాలుష్యం పరిమితి దాటుతోంది. నివాస ప్రాంతాల్లో శబ్దాలు అదుపులో వున్నప్పటికీ రహదారులు, ప్రధాన కూడళ్లు, పారిశ్రామికవాడల్లో మితి మీరుతున్నాయి. అందుకు అనేక కారణాలున్నాయి. ప్రజారవాణా వ్యవస్థ లేకపోవడంతో ప్రతి ఒక్కరు సొంత వాహనం లేదా ఆటోను ఆశ్రయిస్తున్నారు. మెట్రో నగరాలతో పోల్చితే విశాఖలో ఎక్కువ మంది ఇళ్ల నుంచి పనిచేసేచోటికి వెళ్లేందుకు సొంత వాహనాలపై ఆధారపడుతున్నారు. దీనిని వెంటనే నియంత్రించేలా ప్రభుత్వం ప్రజారవాణా వ్యవస్థ ఏర్పాటుచేయాలి. గాజువాక నుంచి మధురవాడ వరకు ప్రజారవాణా ఏర్పాటుచేస్తే ట్రాఫిక్ ఇబ్బందులు తప్పుతాయి. దాంతో వాయు, శబ్ద కాలుష్యాలు తగ్గుతాయి. ప్రజారవాణా వ్యవస్థ ఏర్పాటుచేసినపుడు నిర్ణీత స్టేషన్‌లలో పార్కింగ్ కేటాయించాలి. విశాఖలో బీఆర్‌టీఎస్ రోడ్డను వెంటనే ఉపయోగంలోకి తీసుకురావాలి. అప్పుడే ట్రాఫిక్ తగ్గి ప్రమాదాలు తగ్గుతాయి.

ఆచార్య పీవీవీ ప్రసాదరావు, ఏయూ పర్యావరణ విభాగం

నరాలు పాడై చెవుడు వచ్చే ప్రమాదం



శబ్ద కాలుష్యం వల్ల నరాలు పాడై శాశ్వత చెవుడు వచ్చే అవకాశముంది. ముఖ్యంగా లారీలు, ఆటో డ్రైవర్లలో ఇటువంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. భారీ శబ్దాల వల్ల కొంతమందిలో కళ్ల తిరగడం, వాంతులు వంటి సమస్యలు కూడా కనిపిస్తుంటాయి. లారీలు అదేపనిగా హారన్‌లు మోగించడం వల్ల నరాలపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశముంది. అతి శబ్దాల వల్ల వయసుతో సంబంధం లేకుండా శాశ్వతంగా వినికిడి శక్తిని కోల్పోవచ్చు. సాధారణంగా 50-60 డెసిబుల్స్ వరకు శబ్దాన్ని వినవచ్చు. 110 వరకూ ఇబ్బందైనా పర్వాలేదు. 110 డెసిబుల్స్ దాటితే మాత్రం తీవ్రమైన శబ్దంగా భావించాలి. ఇది మితిమీరిన శబ్దంగా పరిగణించాల్సి ఉంటుంది. 110 డెసిబుల్స్ దాటితే నరాలపై తీవ్ర ప్రభావాన్ని చూపే అవకాశముంది.

డాక్టర్ సూర్యప్రకాష్, ఈఎన్‌టీ వైద్యులు

త్వరలో రెండుచోట్ల శబ్ద కాలుష్య యంత్రాలు



నగరంలో ప్రస్తుతం జూ, సిరిపురం కూడలి ప్రాంతాల్లో శబ్ద కాలుష్య నిర్ధారణ యంత్రాలు పనిచేస్తున్నాయి. సున్నితమైన ప్రాంతం కావడంతో జంతుప్రదర్శనశాలలో ఒకటి పనిచేస్తోంది. జంతుప్రదర్శనశాలలో 50-60 డెసిబుల్స్ నమోదవుతుంది. కమర్షియల్ ప్రాంతంగా గుర్తించిన దున సిరిపురం జంక్షన్‌లో ఏర్పాటుచేయగా 70-75 డెసిబుల్స్ నమోదవుతుంది. కాగా అధికారులు మాన్యువల్‌గా మద్దిలపాలెం, సీతమ్మధార, ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నెలకు నాలుగైదు పర్యాయాలు శబ్ద కాలుష్యం తీవ్రతను లెక్కిస్తున్నారు. ఆయా చోట్ల సగటును 75 నుంచి 80 డెసిబుల్స్ నమోదవుతున్నాయి. నగరంలో శబ్దాలు పెరుగుతున్నందున మరో రెండు కూడళ్లలో యంత్రాలు ఏర్పాటుచేయాలని ప్రతిపాదించాం. జగదాంబ జంక్షన్‌లో ఒకటి, ఎన్ఏడీ జంక్షన్‌లో రెండో యంత్రం ఏర్పాటుచేస్తాం.

ఆర్.లక్ష్మీనారాయణ, ఈఈ, కాలుష్య నియంత్రణ మండలి

ఉన్నత ప్రమాణాలతో బోధన అవసరం

కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

● ఎంఈవోలు జాబ్‌చార్టు ప్రకారం తనిఖీలు చేయాలి

విశాఖపట్నం, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య అందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండల విద్యా శాఖ అధికారులు జాబ్‌చార్టు ప్రకారం పాఠశాలలను తనిఖీలు చేయాలని సూచించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లో జిల్లా విద్యాశాఖ అధికారులతో పథకాల అమలుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల విద్యా శాఖ అధికారులు వారి జాబ్‌చార్టు ఆధారంగా పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని అభిప్రాయపడ్డారు. మండల విద్యాశాఖ అధికారులు గ్రామాల్లో పల్లె నిద్రలు నిర్వహించి ఆయా పాఠశాలల్లో విద్యాబోధన తీరుతెన్నులను తనిఖీ చేయాలన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రతిరోజూ ఉపాధ్యాయులతో సమావేశమై సిలబస్‌పై చర్చించాలని సూచించారు.

ఒకే ఒక్క పాఠశాలకు ఎల్‌పీజీ సిలిండర్లు :డీఈవో నాగమణి

డీఈవో నాగమణి మాట్లాడుతూ జిల్లాలో 3,867 పాఠశాలలుండగా ఒక్క చంద్రంపాలెం పాఠశాలలో మాత్రమే ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్లు అందజేశారని తెలిపారు. మిగిలిన పాఠశాలలకు అందించాలని కోరారు. జిల్లాలో రేషనలైజేషన్ లోబాగంగా 79 యూపీ స్కూళ్లను, ఐదు ప్రైమరీ స్కూళ్లను దగ్గర స్కూళ్లలో కలిపినట్టు తెలిపారు. ఆర్ఎంఎస్ఏ కింద జిల్లాలో చేపట్టిన ప్రగతిని పీడీ శివప్రసాద్ వివరించారు. జిల్లాలో వివిధ పాఠశాలకు మంజూరైన 126 క్రీడా మైదానాలను ఉపాధిహామీ పథకంతో చేపట్టాల్సివుందన్నారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రమణమూర్తి తదితరులు హాజరయ్యారు.



విద్యాశాఖ అధికారులతో సమావేశమైన కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

ఓఎస్డీగా సిద్ధార్థ కౌశిల్



విశాఖపట్నం, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): జిల్లా పోలీసు ఆపరేషన్స్ ఆన్ స్పెషల్ డ్యూటీ(ఓఎస్డీ)గా సిద్ధార్థ కౌశిల్ నియమితులయ్యారు. ప్రస్తుతం పార్వతీపురం ఏఎస్‌పీగా పనిచేస్తున్న ఆయనను విశాఖ జిల్లా ఓఎస్డీగా నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. గతంలో ఓఎస్డీగా పనిచేసిన అట్టాడ బాబూజీ నెలరోజుల క్రితం పదోన్నతిపై కడప జిల్లా ఎస్పీగా బదిలీ అయిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి సిద్ధార్థ కౌశిల్ విశాఖ ఓఎస్డీగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

సిటీ డైరీ

- ఉదయం తొమ్మిది గంటలకు ఏయూలో స్టీఫెన్ హాకింగ్ హాలులో దివ్యాంగుల హక్కులపై సదస్సు
- ఉదయం పది గంటలకు టీపీటీ కాలనీలో శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల తయారీపై అవగాహన
- ఉదయం 10:15 నిమిషాలకు ఏయూ జర్నలిజం విభాగంలో నాటకం-సినిమాపై ప్రముఖ నాటక ప్రయోక్త ఎంకే రైనా ప్రసంగం
- మధ్యాహ్నం 12:30 గంటలకు ఏయూ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రపంచ పర్యాటక దినోత్సవంపై పోస్టర్ ఆవిష్కరణ

దినఫలాలు



అదృష్టసంఖ్యలు : 4, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సహోద్యోగులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లకు అనుకూలం. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.



మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. బదిలీలు, మార్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు రవాణా అవుతాయి. విద్యా సంస్థల్లో ప్రవేశం లభిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరి సోదరుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బోధన, రవాణా, స్టేషనరీ, కమ్యూనికేషన్ల రంగా వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. విలువైన పత్రాలు చేతికి అందుతాయి.



సింహరాశి: (జూలై24-ఆగస్టు23): పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు.



కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): సినీ, రాజకీయ రంగాల వారు కొత్త ప్రాజెక్టులు ప్రారంభిస్తారు. కొంతకాలంగా వెంటాడుతున్న స్తబ్దత తొలగిపోయి మనసు ప్రశాంతంగా ఉంటుంది. విరామ కాలక్షేపాలు ఉల్లాసం కలిగిస్తాయి.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): దీర్ఘకాలికి పెట్టుబడులకు అనుకూలం. సినీ రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకంగా ఉంటుంది. ఆడిటింగ్, బ్యాంకింగ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. విరాళాలు, చందాలకు వెచ్చిస్తారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బృందకార్యక్రమాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్య సాధనకు పెద్దల సహకారం లభిస్తుంది. సమావేశాల్లో గౌరవ, మన్ననలు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వృత్తి, వ్యాపారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరం. గౌరవ పదవులు అందుకుంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన వ్యూహాలు ఫలిస్తాయి. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి నిధులు సర్దుబాటవుతాయి. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన పత్రాలు అందుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): క్రయవిక్రయాలకు అనుకూలం. బీమా, గ్రాట్యుటీ, పన్నుల వ్యవహారాలు పూర్తి చేస్తారు. భాగస్వామి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): భాగస్వామి సహకారంతో వృత్తిపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్నేహసంబంధాలు బలపడతాయి. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

టంగ్ ట్విస్టర్స్

1. Farrell's features fablous food 'n' fantastic fountain fantasies for frolicking, fun-filled festive families.
2. Thomas Tattamus took two T's to tie two tots to two tall trees.
3. The Final Fixing of the Foolish Fugitive

సూక్తి

మానవుడు ఎంత గొప్పవాడు అయితే.. అంత కఠినమైన పరీక్షలు దాటవలసి ఉంటుంది.

నవ్వుల్ నవ్వుల్

సాంబా : వాస్తు తెలిసిన డాక్టరు దగ్గరకు వెళ్లడం తప్పైపోయింది.

లింగం : ఏమన్నాడేంటి?

సాంబా : వాస్తు బాగాలేదు. గుండె వేరే ప్రదేశానికి మార్చమంటున్నాడు.

లింగం : !!!!!!!!

ముళ్లతో ఉండే గులాబీలు ఎవరికి ఏ హానీ చేయవు.. బురదలో పుట్టే కమలం సుగంధ పరిమళాల్నే వెదజల్లుతుంది. కానీ విషపూరితమైన పువ్వులను, చెట్లను చూశారా? ఆ చెట్లను ముట్టుకున్నా, వాటి గాలి పీల్చినా ప్రాణాలు పోవాల్సిందే. అలాంటి విష పూరిత చెట్లతో ఇంగ్లాండ్‌లో 'పాయిజన్' అనే ఓ పూదోట ఉంది. ఆ విశేషాలు..



పాయిజన్ ప్లాంట్స్

పాయిజన్ గార్డెన్‌లోని రకరకాల రంగు రంగుల పూలు ఇంగ్లాండ్ వాసుల్ని రారమ్మని స్వాగతం పలుకుతాయి. కానీ ఆ పూదోట గేటుపై 'ఈ చెట్లు మిమ్మల్ని చంపేస్తాయి' అని రాసుం టుంది. అంతేకాదు గేటు దాటి లోపలికి అడుగు పెట్టగానే 'ఈ పూలను తుంచకూడదు, ముట్టుకో కూడదు, ఇక్కడి గాలి కూడా పీల్చకూడదు. పిల్లలు ఈ చెట్లకు వీలైనంత దూరంగా ఉండాలి' అంటూ పుర్రె గుర్తుతో ఉన్న ఓ బోర్డు ' డేంజర్ ' అంటూ మిమ్మల్ని హెచ్చరిస్తుంది. ఈ పాయిజన్ గార్డెన్‌లో అనేక ఆకర్షణలున్నాయి. ట్రీ హౌస్,



అందమైన ఫౌంటెయిన్లు, గులాబీ, టోపీరియ పూల వనాలు అందరిని ఆకట్టుకుంటాయి. పూదోట మధ్యలో ఉండే వాటర్ క్యాస్కేడ్ మరో ప్రధాన ఆకర్షణ. ప్రతి సంవత్సరం వేలాది మంది సందర్శకులు ఈ పూదోటను చూడటానికి వస్తుంటారు.

మొక్కలయందు విషపు మొక్కలు వేరు..

దాదాపు 100 విషపూరిత మొక్కలు ఈ పూదోటలో ఉన్నాయి. ఈ మొక్కలున్న చోట ప్రమాద హెచ్చరిక బోర్డుతో పాటు వాటి చుట్టూ కంచె ఉంటుంది. వీటి గురించి వివరాలు తెలప డానికి గైడ్లు ఉంటారు. ఈ విషపూరిత మొక్కలపై పరిశోధనలు కూడా చేస్తుంటారు. వీటిని మెడిసిన్ తయారీలో ఉపయోగిస్తారు. ఈ విషపూరిత మొక్కల గురించి తెలియజేసే పుస్త కాలు ఈ పూదోటలోని బుక్ షాప్‌లో లభిస్తాయి.

ప్రకృతిలో నడక

పూదోటలో వుడ్‌ల్యాండ్ వాక్ బాగుంటుంది. అందమైన ప్రకృతి సాక్షిగా వేవేల వర్ణాల పువ్వుల మధ్యలో వెళ్లడం ఓ మధురానుభూతి. ఈ దారిలోనే ట్రీ హౌస్ ఉంటుంది. ఇది సందర్శకులను ప్రధానంగా ఆకర్షిస్తుంది. చెట్లపై ఉండే ఈ ట్రీహౌస్‌లో ఓ రెస్టారెంట్ ఉంటుంది. చవులూరించే స్థానిక ఆహార పదార్థాలెన్నో ఉంటాయి.





పువ్వుల్లో దాగున్న...

అక్విలిజియా : ఈ మొక్క వేర్లు, విత్తనాలు చాలా విషపూరితమైనవి.

అట్రోపా బెల్లడోన : ఈ మొక్క మరింత విషపూరితమైనది. ఇది చాలా ప్రమాదకరమైన మొక్క. దీని వాసన పీల్చడం వల్ల శ్వాసలో ఇబ్బందులు వస్తాయి. అంతేకాదు హృదయం వేగంగా కొట్టు కుంటుంది.

బ్రగ్మాన్సియా, డిజిటాలిస్, రిసినస్ కొమ్యునిస్, నక్స్ వామిక, హెమ్‌లాక్ వంటి మొక్కలు కూడా ప్రమాదకరమైనవే.


పదాలు కనుక్కోండి

w f a k o i x h p k
a i b r e l l i m f
r z s p i n n i n g
t r i c k d l o g q
s k s d f p o t k h

gold
straw
miller
trick
spinning



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

1. సఆక్తి ► ....
2. డిరాబ ► ....
3. వియంష ► ....
4. క్కుఎవ ► ....


జంబ్లింగ్ వర్డ్స్

1. HNTU ► ....
2. MBOB ► ....
3. WODO ► ....
4. DETI ► ....


రంగులు వేయండి



దారి కనుక్కోండి



ఔనా!



వాహనాలకు సరైన పార్కింగ్ దొరకాలని అమెరికాలో 7 శాతం మంది ప్రార్థన చేస్తారు.


చెప్పగలరా?

విరిలో ఉన్నా
కానీ పురిలో లేను
లుప్తంలో ఉన్నా
కానీ గుప్తంలో లేను
వరిలో ఉన్నా
కానీ గిరిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : విలువ
జంతర్‌మంతర్
1. ఆసక్తి 2. రాబడి
3. విషయం 4. ఎక్కువ
జంబ్లింగ్ వర్డ్స్ :
1.HUNT 2.BOMB
3.WOOD 4.TIDE

మీకు తెలుసా?



తేనె తిన్న తర్వాత కేవలం 20 నిమిషాల్లోనే రక్తంలో కలిసిపోతుంది.

తిరుమల సమాచారం



వసతి గదులు: రూ.500: అక్టోబర్ 23 నుంచి డిసెంబర్ 20 వరకు ఉన్నాయి.
రూ.100 : అక్టోబర్ 23 నుంచి డిసెంబర్ 20 వరకు ఉన్నాయి.
రూ.50: ఖాళీలు లేవు
శ్రీనివాసమ్: అక్టోబర్ 23 నుంచి డిసెంబర్ 20 వరకు ఉన్నాయి.

రూ.300 దర్శనం: సెప్టెంబర్ 6 నుంచి నవంబర్ 30 వరకు ఉన్నాయి. (మధ్యలో సెప్టెంబర్ 19, 23, 27, 28, 29, 30, అక్టోబర్ 1, 7, 14 తేదీల్లో తప్ప)
రూ.50 దర్శనం: ఖాళీలు లేవు.
ఆర్జిత సేవలు : అక్టోబర్ 22న ఉన్నాయి.
టీటీడీ కల్యాణ మండపం: ఆగస్టు నెలలో 23, 24, 25, 26, 27, 28, 30, 31 ఖాళీ ఉంది.

-ఎంవీపీకాలనీ

సిటీ వెదర్

ఉష్ణోగ్రత

	గరిష్ఠం	కనిష్ఠం
వాల్తేర్	31.2	25.4
విమానాశ్రయం	33.6	26.0

మంగళవారం ఆకాశం మేఘావృతమై ఉంటుందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది. వాల్తేర్‌లో గాలిలో తేమ సోమవారం ఉదయం 7.30 గంటలకు 91, ఎయిర్‌పోర్టులో 81, సాయంత్రం ఐదు గంటలకు వాల్తేర్‌లో 85, ఎయిర్‌పోర్టులో 75 శాతంగా నమోదైంది.

నేచురోపతిపై నిర్లక్ష్యం..!



నేచురోపతి విభాగం ఉన్న భవనం

డిమాండ్ ఉన్నా..ఇన్ పేషెంట్ విభాగాన్ని మూసేశారు.. • బూజుపట్టిన వార్డు..తుప్పుపట్టిన సామగ్రి • ఏయూ కర్రపెత్తనంపై విమర్శలు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

ఆంధ్ర విశ్వవిద్యాలయ యోగా విలేజ్‌లో నేచురోపతిపై పాలకులు తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నారు. వర్సిటీలో కొత్త కేంద్రాలు ఏర్పాటు చేస్తున్న పాలకులు... నేచురోపతిని మళ్లీ ప్రారంభించాలనే ఆలోచనలో లేరు. రక్షణ రంగంలో మూడు ప్రధాన విభాగాల అధికారులు, సిబ్బందికి వర్సిటీ యోగాలో ఇప్పటికే స్వల్పకాల కోర్సు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో నేచురోపతి కోర్సును అందిస్తే మంచి స్పందన వస్తోందని తెలిసినా పాలకులు ఆ దిశగా యోచించడం లేదు. రకరకాల వ్యాధులతో సతమతమవుతున్న అనేకమంది యోగా తరగతులకు హాజరవుతున్నారు. ఇటువంటి వారంతా వ్యాధి ఉపశమనం కోసం నేచురోపతి వైద్యం కోసం ఆరా తీస్తున్నారు. అయితే తూతూ మంత్రంగా మసాజ్, స్టీమ్‌బాత్, మడ్ బాత్ వంటి సేవలందిస్తున్నా.. ఇన్ పేషెంట్ వార్డు లేకపోవడంతో ప్రైవేట్ వైద్యానికి మరలుతున్నారు. ప్రైవేట్‌రంగంలో సేవలు పొందాలంటే వేల రూపాయలు వెచ్చించాల్సిందే.



నేచురోపతి, యోగా విలేజ్‌లో అందించే సేవలను వివరిస్తూ ఏర్పాటు చేసిన బోర్డు

రెండు దశాబ్దాల కిందటే నేచురోపతి సేవలు

ఆచార్య కోనేరు రామకృష్ణారావు తొలుత ఏయూలో యోగా కోర్సులు ప్రారంభించారు. అయితే ప్రమీలాషరాప్ అనే మహిళ ఒకరు నేచురోపతి వైద్యం అందించేలా వర్సిటీ పాలకులను ఒప్పించారు. ఆమె దశాబ్ద కాలం పాటు నేచురోపతి విభాగానికి గౌరవ డైరెక్టర్‌గా వున్నారు. యోగా విలేజ్‌లో మౌలిక వసతుల కోసం అనేక మంది దాతల నుంచి విరాళాలు సేకరించారు. యోగా విలేజ్‌లో రీసెర్చి విభాగాన్ని కోనేరు రామకృష్ణారావు, ఎక్స్‌టెన్షన్ విభాగాన్ని ప్రమీలా పర్యవేక్షించేవారు. ప్రధానంగా నేచురోపతికి డిమాండ్ పెరగడంతో ప్రత్యేకంగా పది పడకలతో ఇన్‌పేషెంట్ వార్డును ఏర్పాటు చేశారు. ఇక్కడ ప్రధానంగా మసాజ్, స్టీమ్‌బాత్, మడ్‌బాత్, ఇతర సేవల కోసం కొందరు ఉద్యోగులను తాత్కాలికంగా నియమించారు. ఈలోగా నేచురోపతిలో డిగ్రీ చేసిన డాక్టర్ తులసీరావు నేచురోపతి వైద్యునిగా వచ్చారు. విశాఖ నగరంలో ప్రభుత్వపరంగా నేచురోపతి ఆస్పత్రి ఇదే. తాత్కాలిక ఉద్యోగులు 15 మందికి ఆచార్య బీల సత్యనారాయణ వీసీగా వున్నప్పుడు మసాజర్లుగా హోదా ఇచ్చారు. డిమాండ్ పెరగడంతో అనేక రకాల మౌలిక సదుపాయాలు సమకూర్చారు. కొందరు పేషెంట్లు కొన్ని వస్తువులను విరాళంగా ఇచ్చారు. ప్రైవేటు రంగంతో పోల్చితే తక్కువ ఫీజు వసూలు చేసినా ఆదాయం బాగానే వచ్చేది. రోజుకు 30 నుంచి 40 మంది అవుట్‌పేషెంట్లు వైద్యానికి వచ్చేవారు. దీంతో ఇన్ పేషెంట్ వార్డు ఫుల్‌గా వుండేది. అయితే ఏమైందో ఏమోగాని 2013లో నేచురోపతి ఇన్ పేషంట్ వార్డును అర్థంతరంగా మూసివేశారు. ఏళ్లతరబడి అనుభవం ఉన్న మసాజర్లను వర్సిటీకి బలవంతంగా బదిలీ చేశారు. పదేళ్లపాటు పనిచేసిన తులసీరావును పర్మినెంట్ చేయాలన్న కోర్టు ఆదేశాలను సైతం పక్కన పెట్టిన గత పాలకులు, పూర్తిగా ఈ విభాగాన్ని మూసివేశారు. వర్సిటీలో అనేక మందిని పర్మినెంట్ చేసిన పాలకులు, తులసీరావు విషయంలో న్యాయం చేయలేకపోయారు. చివరకు నేచురోపతి సేవలు అందించే డాక్టర్ తులసీరావును యోగా తరగతుల బోధనకు బదిలీ చేశారు. ప్రస్తుతం ఆయన తాత్కాలిక విధానంలో అసిస్టెంట్ ఆచార్యునిగా సేవలందిస్తున్నారు. ఇన్ పేషెంట్ విభాగం మూతపై అప్పట్లో విమర్శలొచ్చినా గత పాలకులు పట్టించుకోలేదు. ప్రస్తుతం ముగ్గురు, నలుగురు ఆధ్వర్యంలో అవుట్‌పేషెంట్లకు సేవలందిస్తున్నారు. వీరిలో ఒకరిద్దరు తప్ప మిగిలిన వారికి అనుభవం లేకున్నా మసాజ్ సేవలకు వినియోగిస్తున్నారు. యోగా తరగతుల బోధనకు బదిలీ చేసినప్పటికీ అవుట్ పేషెంట్ రోగులకు తులసీరావు సేవలందిస్తున్నారు.



మూతపడిన నేచురోపతి విభాగంలోని ఇన్ పేషెంట్ వార్డు

యోగా విలేజ్‌పై కర్రపెత్తనం!

యోగా విలేజ్‌పై ఆదినుంచి కర్రపెత్తనం కొనసాగుతుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. యోగా విలేజ్ ప్రారంభ దశలో వర్సిటీ నుంచి కొందరు ఆచార్యులను తీసుకువచ్చి గౌరవ డైరెక్టర్‌గా నియమించే సంప్రదాయం వుండేది. ఏయూలో సైకాలజీ విభాగంలో ఆచార్యులకు యోగా, నేచురోపతిపై అవగాహన లేకపోయినా... వారిని తెచ్చి బాధ్యతలు అప్పగిస్తున్నారు. ప్రస్తుతం ఎక్స్‌టెన్షన్ విభాగంలో నిష్ణాతులైన అధ్యాపకలు వున్నారు. అయినా ఇంకా సైకాలజీ విభాగం పెత్తనమే కొనసాగుతుంది. గత డైరెక్టర్ హయాంలోనే 13 మంది నిపుణులైన మసాజర్లను వర్సిటీకి పంపారు. ఇంకా నేచురోపతి ఇన్ పేషెంట్ విభాగం మూతపడింది. నిధుల గోల్‌మాల్ జరిగినా పాలకులు మౌనంగానే వుండిపోయారు. ఇక్కడి నేచురోపతి విభాగాన్ని మూసివేసి తమకు చెందిన పెద్దల సంస్థలో ప్రారంభించాలని అప్పట్లో కుట్ర జరిగింది. యోగా విలేజ్‌నే ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలని యోచిస్తే అప్పట్లో 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తెచ్చింది. దీంతో పాలకులు వెనకడుగు వేశారు. ప్రస్తుతం నెలకు మూడు లక్షల ఆదాయం సమకూరుతుంది. కోర్సులు నిర్వహించే నెలల్లో నెలకు ఆరు లక్షల ఆదాయం వస్తోంది. రక్షణరంగ ఉద్యోగులకు స్వలకాలిక కోర్సులు అందించడంతో ఆదాయం మరింత పెరగనున్నది. ఈ నేపథ్యంలో నేచురోపతి ఇన్ పేషెంట్ విభాగాన్ని తిరిగి ప్రారంభిస్తే వర్సిటీకి పుష్కల ఆదాయం వస్తుంది. ఈ దిశగా ఏయూ పాలకులు చర్యలు చేపట్టాల్సి వుంది.

తుప్పుపట్టిన పరికరాలు

నేచురోపతి ఇన్ పేషెంట్ విభాగం మూతతో గదులకు తాళాలు వేశారు. సముద్రం నుంచి వచ్చే ఉప్పు గాలులకు గదులు బూజు పట్టేశాయి. ఇన్ పెషెంట్ వార్డుకు దాత ఒకరు విరాళంగా ఇచ్చిన ఫ్రిజ్ పూర్తిగా పాడైంది. వార్డులో వుండే స్నానాల టబ్‌లను పక్కన పడేశారు. పాలనా విభాగానికి ఆనుకుని వున్న షెడ్లకు తాళాలేశారు. వినియోగించనప్పుడు మూలపడేసిన సామగ్రిని మరో విభాగానికి తరలించాలనే స్పృహ కూడా అధికారులకు లేకపోవడం విచారకరం. రీసెర్చి విభాగానికి సంబంధించిన వస్తువులు, మిషన్లు, కంప్యూటర్లను కూడా ఒక గదిలో పెట్టి తాళాలు వేయడంతో అవన్నీ తుప్పు పట్టేశాయి.



ఓ దాత ఇచ్చిన ఫ్రిజ్ పాడైపోయిందిలా..

నేడు, రేపు మారిటైమ్ పవర్‌పై సదస్సు

విశాఖ చేరుకున్న నౌకాదళం ప్రధానాధికారి సునీల్ లాంబా

విశాఖపట్నం, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): తూర్పు నౌకాదళం ఏర్పడి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న స్వర్ణోత్సవాల్లో భాగంగా మంగళ, బుధవారాల్లో ఇక్కడ మారిటైమ్ పవర్‌పై జాతీయ సదస్సు నిర్వహిస్తున్నారు. దీనికి భారత నౌకాదళం ప్రధానాధికారి అడ్మిరల్ సునిల్ లాంబా ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. ఇందులో పాల్గొనడానికి ఆయన సోమవారం విశాఖపట్నం రాగా తూర్పు నౌకాదళం ప్రధానాధికారి వైస్ అడ్మిరల్ హెచ్‌సీఎస్ బిస్త్ స్వాగతం పలికారు. జాతీయ సదస్సుకు గతంలో నౌకాదళానికి చీఫ్‌లుగా పనిచేసిన అరుణ్‌ప్రకాశ్, ఆర్‌కే ధోవన్ కూడా వస్తున్నారు. సదస్సులో జరిగే ప్రతి సెషన్‌కి తూర్పు నౌకాదళానికి గతంలో ప్రాతినిధ్యం వహించిన చీఫ్‌లు సారథ్యం వహిస్తారు. కోస్టుగార్డు, కోస్టల్ సెక్యూరిటీ...ఇలా సముద్రంతో సంబంధం కలిగిన వారంతా సదస్సుకు హాజరై కీలక అంశాలపై చర్చిస్తారు.



నేవీ చీఫ్ సునీల్ లాంబాకు స్వాగతం చెబుతున్న ఈఎన్‌సీ చీఫ్ బిస్త్

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... ఇతర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

ఎంవీపీ కాలనీ	7386551742
వెంకోజీపాలెం	7794831614
బీచ్ రోడ్డు	9393394747
పెదవాల్తేరు	8341850044
ఆరిలోవ	9247894287
విశాలాక్షినగర్	9246778829
రామ్‌నగర్	8341632746
ఆశీల్‌మెట్ట	9394123457
సిరిపురం	9705295939
మద్దిలపాలెం	9704995599

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243 ikm.krishnamurty@gmail.com

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నంబర్: 7013642413

● విరిగిన విద్యుత్ స్తంభం స్థానే కొత్తది

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



ఎంవీపీ కాలనీ నుంచి డాక్టర్ కాలనీకి వెళ్లే రోడ్డులో విరిగిన విద్యుత్తు స్తంభం స్థానే కొత్త స్తంభాన్నిఈపీడీసీఎల్ అధికారులు వేశారు. ఇనుప విద్యుత్తు స్తంభం అడుగు భాగాన తుప్పు పట్టి విరిగిపోయి ఒక పక్కకు వాలి పోయింది. దీనివల్ల రోడ్డు నుంచి ప్రయాణించే వారికి ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని 'క్లిక్ పోస్ట్ శీర్షికన' ఆంధ్రజ్యోతిలో సమాచారం వెలుగులోకి రావడంతో ఈపీడీసీఎల్ అధికారులు స్పందించారు. విరిగిన స్తంభాన్ని తొలగించి దాని స్థానంలో కొత్త సిమెంట్ పోల్ ను ఏర్పాటు చేశారు. సమస్యను వెలుగులోనికి తెచ్చిన 'ఆంధ్రజ్యోతి'కి, సకాలంలో స్పందించిన ఈపీడీసీఎల్ అధికారులకు ధన్యవాదాలు.

- మండ హనుమంతరావు, ఎంవీపీ కాలనీ

ముగిసిన జిల్లా పోలీస్ స్పోర్ట్స్ మీట్

● ఓవరాల్ చాంపియన్ అనకాపల్లి ● రన్నర్స్‌గా నిలిచిన విశాలాక్షినగర్ ఏఆర్ జట్టు




అనకాపల్లి కెప్టెన్‌కు బహుమతి అందిస్తున్న ఎస్పీ సతీమణి సాక్షిశర్మ, ట్రోఫీ అందుకుంటున్న ఏఆర్ జట్టు

విశాలాక్షినగర్: విశాఖ జిల్లా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2017 సోమవారంతో ముగిసింది. కైలాసగిరి పోలీసు క్రీడా మైదానంలో మూడు రోజులుగా ఈ పోటీలు జరుగుతున్న విషయం తెలిసిందే. జిల్లాలోని నాలుగు సబ్ డివిజన్లు అనకాపల్లి, నర్సీపట్నం, పాడేరు, చింతపల్లి పరిధిలోని సివిల్ పోలీసులు, ఆర్మ్‌డ్ రిజర్వ్ సిబ్బంది, మినిస్టీరియల్ సిబ్బంది ఈ పోటీల్లో పాల్గొన్నారు. మొత్తం 150 మంది పోటీపడగా అనకాపల్లి జట్టు ఓవరాల్ చాంపియన్ షిప్ గెల్చుకుంది. ఈ జట్టుకు కెప్టెన్‌గా ఎస్ఐ ఎస్.సూర్యప్రకాష్, కోచ్‌గా ఎస్.వి.రామకష్ణ వ్యవహరించారు. విశాలాక్షినగర్‌లోని ఏఆర్ జట్టు రన్నర్స్‌గా నిలిచింది. మినిస్టీరియల్ విభాగంలో ఎస్‌పీసీసీఎం వి.శ్రీనివాస్ వందమీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానంలో నిలిచారు. అలాగే ఇతను షటిల్ బ్యాడ్మింటన్‌లోసింగిల్స్,డబుల్స్‌విభాగాల్లో బి.శ్రీనివాసరావుతో కలిసి ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. విజేతలకు ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ సతీమణి సాక్షి శర్మ, ఓఎస్‌డీ మేఘాకార్యాల్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ జి.శ్రీకాంత్, ఓఎస్‌డీ సిద్ధార్థ కౌసల్, సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ అనిల్‌ప్రసాద్, చింతపల్లి డీఎస్పీ అనిల్‌పులపాటి, అనకాపల్లి డీఎస్పీ కె.వి.రమణ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో రేడియో పాఠాలు



రేడియో పాఠాలు వింటున్న తోటగరువు విద్యార్థులు

ఆరిలోవ: చినగదిలి మండలం తోటగరువు మండల ప్రాథమిక పాఠశాలలో సోమవారం నుంచి విద్యార్థులకు రేడియో పాఠాలు ప్రారంభించారు. ఉదయం 11 గంటలకు తొలుత మూడో తరగతి విద్యార్థులకు బోధించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు రాష్ట్ర వ్యాప్తంగా రేడియో పాఠాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా హెచ్‌ఎం అప్పారావు మాట్లాడుతూ రేడియో పాఠాలవల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత పెరుగుతుందని, సందేహాలుంటే మేము నివారణ చేస్తామన్నారు. ఈ ప్రాం తం అన్ని పాఠశాలల్లోనూ ఈ విధానం అమల్లోకి వచ్చింది.

శివాలయాల్లో అమావాస్య పూజలు



శివునికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఆరిలోవ: ఆరిలోవ వైద్యశాల సమీపంలోని బాల త్రిపుర సుందరి సహిత మల్లేశ్వర స్వామి ఆలయంలో అమావాస్య సందర్శంగా సోమవారం ప్రత్యేక పూజలు న్విహించారు. తెల్లవారు జాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు. శివునికి జలం, విభూతి, నారికేల, సుగంధద్రవ్యాలతో అభిషేకించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు కృష్ణంరాజు భక్తులందరికీ ప్రసాద వితరణ చేశారు.అలాగే, పెదగదిలి కాశీ విశ్వేశ్వర సహిత అన్నపూర్ణ దేవాలయంలోను, ఆఖరి బస్టాప్ శివాలయంలోను పూజలు జరిగాయి.

హిడెన్స్ స్ప్రౌట్స్‌లో 'భాష్యం' మదర్‌థెరిసా జయంతి

ఎంవీపీ కాలనీ: ఎంవీపీకాలనీ భాష్యం పాఠశాల విద్యార్థులు ఆధ్వర్యంలో సోమవారం మదర్‌థెరిసా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భాష్యం విద్యార్థులు హిడెన్‌స్ప్రౌట్స్ మానసిక వికలాంగ విద్యార్థులకు సేవలందించారు. వారికి భోజనం అందించి వారితో కలసి ఆటలాడారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జి ఆంజనేయులు, ప్రిన్సిపాల్ రమణ, వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, హెచ్‌ఎం పావని తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అన్నసమారాధన జరుగుతున్న దృశ్యం

తడి-పొడి చెత్తపై అవగాహన కార్యక్రమం



మాట్లాడుతున్న జెడ్సీ సత్యవేణి

ఆరిలోవ: గ్రేటర్ ఒకటో వార్డు పైనాపిల్ కాలనీ సమీపంలోని జేఎన్‌ఎన్ యూఆర్‌ఎం కాలనీలో సోమవారం తడి,పొడి చెత్తపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కాలనీ అధ్యక్షుడు లంక గోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జెడ్సీ సత్యవేణి పాల్గొని అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్తను వేర్వేరు సంచుల్లో వేసి గృహిణులు కార్మికులకు అందించాలని ఆమె సూచించారు. భూమిలో కలిసిపోయే వాటిని ఒకవైపు, కలవని అనగా ప్లాస్టిక్ వ్యర్థాలు, కవర్లు వంటి వాటిని వేర్వేరుగా అందించాలన్నారు. కాలనీవాసులంతా ఈ కార్యక్రమానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు, సూపర్‌వైజర్ లక్ష్మి, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక సీమంతాలు

వెంకోజీపాలెం: గ్రేటర్ పదో వార్డులోని రజకవీధి అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం సామూహిక సీమంతాలు జరిగాయి. కార్యకర్త మాధవి గర్భిణులకు పసుపు, కుంకుమ, జాకెట్, గాజులు, మిఠాయిలను బహూకరించారు. ఐసీడీఎస్ కార్యక్రమంలో భాగంగా వీటిని నిర్వహించామని సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి తెలిపారు. స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం...సరఫరాలో లోపాలు...సమస్యలకు చేయాల్సిన ఫోన్ నంబర్

టోల్ ఫ్రీ : 18004255333

జనం కరువు...తెరుచుకోని దుకాణాలు





సముద్రం లోపలికి వెళ్లడంతో కనిపిస్తున్న రాళ్లు

● సందర్శకులు లేక బోసిపోయిన సాగరతీరం

నిత్యం సందర్శకులతో కళకళలాడే రామకృష్ణ బీచ్ సోమవారం బోసిపోయి కనిపించింది. వేళ్లపై లెక్కపెట్టే స్థాయిలోనే సందర్శకులు అక్కడక్కడా కనిపించారు. సోమవారం అమావాస్య కారణంగా కోస్టల్ బ్యాటరీ దగ్గర నుంచి వైఎంసీఏ వరకు సముద్రం వెనక్కువెళ్లింది. అలల అలజడి, కెరటాల సవ్వడి అంతగా కనిపించలేదు. మరోవైపు సెంటిమెంట్ కారణమో ఏమో సందర్శకులు లేరు, సందర్శకులు లేకపోవడంతో దుకాణాలు వెలియలేదు. మొత్తమ్మీద జనసందోహంతో కళకళలాడాల్సిన బీచ్ కళావిహీనంగా కనిపించింది.

- బీచ్ రోడ్డు



ఆర్కే బీచ్‌లో వందమంది కూడా లేని దృశ్యం

శ్రీ కనక మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం 24 గంటలు తెరిచే వుంటుంది. ఫోన్ నంబర్లు: 0891- 2731250, 2711725



దారుణ మేళా

- ఉదయం 10 గంటల నుంచి వేచి ఉన్న దరఖాస్తుదారులు
- సాయంత్రం ఐదు గంటలకు చేరుకున్న అధికారులు
- గందరగోళంగా దరఖాస్తుల స్వీకరణ
- నిర్వహణ తీరుపై విమర్శలు
- బ్యాంకర్లతో సమావేశం ఊసేలేదు

విశాఖపట్నం : అధికారుల నిర్లక్ష్యం కారణంగా జీవీఎంసీ నాలుగో జోన్ కార్యాలయంలో సోమవారం చేపట్టిన బీసీ, కాపు రుణమేళా గందరగోళంగా మారింది. ఉదయం నుంచి సాయంకాలం వరకూ కార్యాలయం వద్ద నిరీక్షించి వెనుదిరగాల్సి రావడంతో దరఖాస్తుదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమేళా కోసం ఉదయం 10 గంటలకే దరఖాస్తుదారులు జ్ఞానాపురంలో గల జోనల్ కార్యాలయానికి చేరుకున్నప్పటికీ వారిని పట్టించుకునే నాథుడే కరువయ్యారు. బీసీలు, కాపులకు రుణాలు ఇస్తామంటూ రెండు నెలల కిందట అర్హుల నుంచి అధికారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించారు. సోమవారం దరఖాస్తుదారులతో జీవీఎంసీ యూసీడీ అధికారులు, బ్యాంకర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ విషయాన్ని వివరిస్తూ అధికారులు సమాచారం అందించడంతో దరఖాస్తుదారులు ఉదయం పది గంటలకే జోనల్ కార్యాలయానికి పెద్ద ఎత్తున తరలి వచ్చారు. అయితే ఇక్కడ అధికారులు ఎవరూ లేకపోవడంతో ఏం చేయాలో తెలియని పరిస్థితి దరఖాస్తుదారులకు ఎదురైంది. ఉదయం నుంచి సాయంత్రం వరకూ వేచి అసహనంతో వెనుదిరుగుతున్న తరుణంలో సాయంత్రం ఐదు గంటలకు కొందరు అధికారులు వచ్చారు. అప్పటికప్పుడు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను తీసుకోవడంతో ఒక్కసారిగా తోపులాట జరిగింది. ఉదయం నుంచి వేచి ఉన్న దరఖాస్తుదారులు ఒక్కసారిగా దరఖాస్తుల సమర్పణకు పోటీ పడడంతో పరిస్థితి గందరగోళంగా మారింది. అయినప్పటికీ అధికారులు అదేమీ పట్టించుకోకుండా కొన్ని దరఖాస్తులను స్వీకరించి కార్యక్రమాన్ని ముగించారు. అనంతరం నిర్వహించాల్సి ఉన్న బ్యాంకర్ల సమావేశాన్ని కూడా నిర్వహించలేదు. దీంతో దరఖాసుదారులు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. రుణమేళాలో రుణాలు మంజూరు చేస్తామని చెప్పి, అధికారులు ఇలా తమను ఇబ్బందులకు గురి చేయడం ఏం న్యాయమని మండిపడ్డారు. జీవీఎంసీ ఉన్నతాధికారులు దృష్టిని సారించి రుణమేళా సక్రమంగా నిర్వహించి అర్హులకు రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



దరఖాస్తులు ఇచ్చేందుకు పోటీ పడుతున్న దృశ్యం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

30న తునిలోని ఆలయానికి పాదయాత్ర

వన్‌టౌన్: తునిలోని బాబా రాందేవ్ గుణిచే ఆలయానికి ఈ నెల 30న భక్తులంతా విశాఖ నుంచి పాదయాత్రగా వెళ్లనున్నట్టు భక్త కమిటీ ప్రతినిధి డి.ఎస్.అగర్వాల్ తెలిపారు. వన్‌టౌన్‌లోని శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ టర్నర్ చౌల్ట్రీ నుంచి ఆ రోజు యాత్ర ప్రారంభమవుతుందని, 1వ తేదీ నాటికి ఆలయానికి చేరుకుని ఘనంగా మహా ఉత్సవం నిర్వహిస్తామన్నారు. ఈ ఉత్సవానికి దేశ నలుమూలల నుంచి భక్తులు వస్తారని చెప్పారు. వచ్చే నెల 2వ తేదీన తిరుగు యాత్ర ఉంటుందని వెల్లడించారు. పాదయాత్రలో పాల్గొనే భక్తులు 30వ తేదీన చౌల్ట్రీకి చేరుకోవాలని కోరారు. ఈ సమావేశంలో భక్తులు కైలాస్‌శర్మ, చౌదరి తదితరులు పాల్గొన్నారు.

24న ఎర్నిమాంబ ఆలయంలో చీరల వేలం

జ్ఞానాపురం: దేవాదాయధర్మాదాయశాఖ పరిధిలోని జ్ఞానాపురం ఎర్నిమాంబ అమ్మవారి ఆలయంలో ఈ నెల 24న భక్తులు సమర్పించిన చీరలు, జాకెట్ ముక్కలను వేలం వేయనున్నట్టు ఆలయ ఈవో కీర్తి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు వేలం నిర్వహిస్తామని, ఆసక్తి గలవారు దేవస్థానం కౌంటర్ వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.



ఏసీపీ కింజరాపు ప్రభాకర్‌ను సత్కరిస్తున్న దృశ్యం

ఏసీపీ ప్రభాకర్‌కు సన్మానం

మహారాణిపేట: నగర ట్రాఫిక్ ఏసీపీ కింజరాపు ప్రభాకర్‌ను ఉత్తరాంధ్ర తెలుగుదేశం శిక్షణ విభాగం కన్వీనర్ కలిశెట్టి అప్పలనాయడు సత్కరించారు. స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలలో ఐపీఎం సాధించిన ప్రభాకర్‌ను సోమవారం ఆయన చాంబర్‌లో కలిసి దుశ్శాలువతో సత్కరించారు. కె. భాస్కరనాయుడు, చెల్లంనాయుడు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సినీ సంగీత విభావరి

డాబాగార్డెన్స్, ఆగస్టు 21: నగరానికి చెందిన శ్రీశారదా కళానికేతన్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ప్రేమ సమాజం ఆడిటోరియంలో ఘంటసాల సినీ సంగీత విభావరిని నిర్వహించారు.

'అర్హులందరికీ ప్రభుత్వ గృహాలు'

మహారాణిపేట: అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం గృహాలను అందిస్తుందని టీడీపీ అర్బన్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ తెలిపారు. సోమవారం నిర్వహించిన డయల్ యువర్ ఎమ్మెల్యేకు 49 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని ఎమ్మెల్యే ఫోన్ ద్వారా స్వీకరించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు బి.రామురెడ్డి, బొట్టా పరదేశి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఫోన్‌లో వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

మరమ్మతుల బాధ్యత లబ్ధిదారులదే..

జ్ఞానాపురం: ప్రభుత్వ గృహ సముదాయాల్లో లబ్ధిదారుల ఇళ్లల్లోని చిరు సమస్యలకు వారే బాధ్యత వహించాని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ తెలిపారు. ఆయా ఇళ్లను పలువురు ఎవరిష్టానుసారం వారు అభివృద్ధి చేసుకుంటున్నారన్నారు. అదే రీతిలో ఇళ్ల మరమ్మతులు, డ్రైనేజీలు, ప్లంబింగ్ లాంటి చిరు పనులు ఎవరికి వారే బాగు చేసుకోవాలని స్పష్టం చేశారు. అపార్ట్‌మెంట్ల రీతిలో సంఘాలుగా ఏర్పడి గృహ సముదాయాల్లో నిర్వహణ పనులు చూసుకోవాలని సూచించారు.

మెగా రక్తదాన శిబిరం

జగదాంబ సెంటర్: మెగా స్టార్ చిరంజీవి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని యూత్ ఫోర్స్ సభ్యులు ఆది, సోమవారాల్లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. గొల్లవీధి భజన కోవెల వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ఆర్గనైజర్ శంగవరపు వెంకటకనక సత్యమణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బ్లడ్ బ్యాంకు సహాయ సహకారాలు అందించగా ఫోర్స్ ప్రతినిధులు ఎం.సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ విద్యార్థులకు రేడియో పాఠాలు

మహారాణిపేట: జీవీఎంసీ 21వ వార్డు అఫీషియల్ కాలనీలోని జీవీఎంసీ అచ్యుతరామ పాఠశాలలో నాల్గవ తరగతి విద్యార్థులకు రేడియో ద్వారా పాఠాలు వినిపించే కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. రోజూ ఉదయం 11 నుంచి 11.30 వరకు ఈ కార్యక్రమం ఉంటుంది. ప్రారంభ కార్యక్రమంలో భాగంగా వినాయక చవితిపై విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా స్కూల్స్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ సువర్ణకుమారి మాట్లాడుతూ ఒకటి నుంచి ఐదవ తరగతి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో రేడియో ద్వారా పాఠాలు వినిపిస్తామన్నారు. వారానికి ఒకసారి ఉపాధ్యాయులకు కూడా ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సూపర్‌వైజర్ రమణకుమారి. ప్రధానోపాధ్యాయిని సీహెచ్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం రాష్ట్ర పదాధికారిగా విశ్వతేజ

వన్‌టౌన్: భారతీయ జనతా యువ మోర్చా(బీజేవైఎం) ఆంధ్ర రాష్ట్ర పదాధికారిగా పాతనగరానికి చెందిన నేమాలి విశ్వతేజ నియమితులయ్యారు. రాష్ట్ర బీజేపీ యువజన విభాగానికి చెందిన యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి నియమక ఉత్తర్వులను జారీ చేశారు. పార్టీ నగర అధ్యక్షుడు ఎం.నాగేంద్ర చేతుల మీదుగా నియామక పత్రాన్ని విశ్వతేజ అందుకున్నారు.



నియామక పత్రం అందుకుంటున్న విశ్వతేజ

సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలి

- ఉద్యోగులకు పెన్షన్ విధానాన్నే అమలు చేయాలి
- ఏపీటీఎఫ్ ఉత్తరాంధ్ర గౌరవాధ్యక్షుడు సింహాద్రప్పడు

విశాఖపట్నం : ఉద్యోగులకు పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, కొత్తగా అమలులో తెచ్చిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ (సీపీఎస్) విధానాన్ని రద్దు చేయాలని ఏపీటీఎఫ్ ఉత్తరాంధ్ర గౌరవాధ్యక్షుడు జి.సింహాద్రప్పడు కోరారు. సీతమ్మధార పీ అండ్ టీ కాలనీలో గల ఎన్ఎంసీ హెచ్ పాఠశాలలో గ్రేటర్ విశాఖ ఏపీసీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం మిలియన్ మార్చ్ పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సింహాద్రప్పడు మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 1న విజయవాడలో 1.87 లక్షల ఉద్యోగులతో మిలియన్ మార్చ్‌ను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎన్జీవోలు, ఉద్యోగులంతా పాల్గనాలని పిలుపునిచ్చారు. ఈ మిలయన్ మార్చ్‌కు ఏపీ ఎన్‌జీఎంఎస్, ఏపీ జేఏసీ, అమరావతి, ఎఫ్ఎఎఫ్‌టీవో అండ్ జేఏసీటీవో ఇతర అన్ని ఉద్యోగ సంఘాలు మద్దతు ప్రకటించాయన్నారు. సీపీఎస్ విధానం రద్దు చేసి ఉపాధ్యా, ఉద్యోగులదరికీ పాత పెన్షన్ విధానం కొనసాగించాలని ఉపాధ్యాయులంతా ఏకకంఠంతో కోరారు. ఏపీసీపీఎస్ఈఎ విశాఖ అర్బన్ అధ్యక్షుడు బి.దేముడుబాబు, ప్రధాన కార్యదర్శి ఎస్.కరణాకర్, ఎన్ఎంసీహెచ్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు డి.రాం ప్రసాద్, ఇతర పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సింహాద్రప్పడు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు

సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలి

- ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలి
- ఏపీటీఎఫ్ ఉత్తరాంధ్ర గౌరవాధ్యక్షుడు సింహాద్రప్పడు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సింహాద్రప్పడు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు

సీతమ్మధార : ఉద్యోగులకు పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, కొత్తగా అమలులో తెచ్చిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ (సీపీఎస్) విధానాన్ని రద్దు చేయాలని ఏపీటీఎఫ్ ఉత్తరాంధ్ర గౌరవాధ్యక్షుడు జి.సింహాద్రప్పడు కోరారు. సీతమ్మధార పీ అండ్ టీ కాలనీలో గల ఎన్ఎంసీహెచ్ పాఠశాలలో గ్రేటర్ విశాఖ ఏపీసీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం మిలియన్ మార్చ్ పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సింహాద్రప్పడు మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 1న విజయవాడలో 1.87 లక్షల ఉద్యోగులతో మిలియన్ మార్చ్‌ను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎన్జీవోలు, ఉద్యోగులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మిలయన్ మార్చ్‌కు ఏపీ ఎన్‌జీఎంఎస్, ఏపీ జేఏసీ, అమరావతి, ఎఫ్ఎఎఫ్‌టీవో అండ్ జేఏసీటీవో ఇతర అన్ని ఉద్యోగ సంఘాలు మద్దతు ప్రకటించాయన్నారు. సీపీఎస్ విధానం రద్దు చేసి ఉపాధ్యా, ఉద్యోగుల దరికీ పాత పెన్షన్ విధానం కొనసాగించాలని ఉపాధ్యాయులంతా ఏకకంఠంతో కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీసీపీఎస్ఈఏ విశాఖ అర్బన్ అధ్యక్షుడు బి.దేముడుబాబు, ప్రధాన కార్యదర్శి ఎస్.కరణాకర్, ఎన్ఎంసీహెచ్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు డి.రాంప్రసాద్, ఇతర పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు రేడియో పాఠాలు



కార్యక్రమంలో పాల్గొన్న సువర్ణకుమారి తదితరులు

కంచరపాలెం : జీవీఎంసీ 21వ వార్డు అఫీషియల్ కాలనీలోని జీవీఎంసీ అచ్యుతరామ పాఠశాలలో నాలుగో తరగతి విద్యార్థులకు రేడియో ద్వారా పాఠాలు వినిపించే కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. రోజూ ఉదయం 11 నుంచి 11.30 వరకు ఈ కార్యక్రమం ఉంటుంది. ప్రారంభ కార్యక్రమంలో భాగంగా వినాయక చవితిపై విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా స్కూల్స్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ సువర్ణకుమారి మాట్లాడుతూ ఒకటి నుంచి ఐదవ తరగతి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో రేడియో ద్వారా పాఠాలు వినిపిస్తామన్నారు. వారానికి ఒకసారి ఉపాధ్యాయులకు కూడా ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ సూపర్‌వైజర్ రమణకుమారి. ప్రధానోపాధ్యాయిని సీహెచ్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

కొళాయి ఏర్పాటు కోరుతూ ఎమ్మెల్యేకు వినతి

అక్కయ్యపాలెం : స్థానిక శ్రీనివాసనగర్‌లో విరిగిపోయిన మంచి నీటి కుళాయిని ఏర్పాటు చేయించాలని బీజేపీ, టీడీపీ 32వ వార్డు అధ్యక్షులు మోకిని సత్తిబాబు, బొడ్డేటి మోహన్‌రావు సోమవారం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజును కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యేను ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. శ్రీనివాసనగర్‌లో స్థానికులు తగాదాల కారణంగా తాగునీటి వీధి కుళాయిని విరగ్గొట్టారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కొళాయి విరిగిపోవడంతో నీరు రాకుండా పోయిందని చెప్పారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు వెంటనే తాగునీటి కొళాయిని ఏర్పాటు చేయాలని నీటి సరఫరా అధికారులను ఆదేశించారు.

పారిశుధ్య కార్మికులదే శుభ్రత బాధ్యత



రైన్‌కోట్లు అందజేస్తున్న మురళీమోహన్

తాటిచెట్లపాలెం : వార్డుల్లో పేరుకుపోయిన చెత్తచెదారాలను ఎప్పటికప్పుడు తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా వుంచాల్సిన బాధ్యత పారిశుధ్య కార్మికులపైవుందని జోన్-4 అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ మురళీమోహన్ అన్నారు. సోమవారం సాయంత్రం తాటిచెట్లపాలెంలోని వేంకటేశ్వర సామాజిక భవనంలో 33వ వార్డు పారిశుధ్య కార్మికులకు తడి-పొడి చెత్తపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులకు ఆయన రైన్‌కోట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్,దేముడు, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఉపాధ్యాయులకు శిక్షణ



సీతమ్మధార : శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు

సీతమ్మధార : ప్రాథమిక స్థాయిలో బోధించే ఉపాధ్యాయులకు జాతీయ విద్యా పరిశోధన సంస్థ (ఎస్‌సీఈఆర్‌టీ) ఆచార్యులు, విద్యా నిపుణులతో సోమవారం పీ అండ్ టీ కాలనీలో గల ఎన్ఎంసీహెచ్ పాఠశాలలో శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమం మన టీవీ ద్వారా టెలీ కాన్ఫరెన్స్ విధానంలో అందజేస్తున్నారు. సోమవారం 50 శాతం ఉపాధ్యాయులు హాజరైయ్యారు. మిగిలిన 50 శాతం ఉపాధ్యాయులు మంగళవారం జరిగే ఎస్‌సీఈఆర్‌టీ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ నెల 23న ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణ ఉంటుందని ఎన్ఎంసీహెచ్ పాఠశాల హెచ్ఎం డి.రామ్‌ప్రసాద్ తెలిపారు. 22న తెలుగు, గణితం, పరిసరాల విజ్ఞానం, 23న తెలుగు, గణితం, సైన్స్, సోషల్ ఆయా విషయాలపై శిక్షణ ఉంటుందన్నారు.

కంచరపాలెంలో..

కంచరపాలెం : జీవీఎంసీ ఆర్పీపేట ఉన్నత పాఠశాలలో సోమవారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం రాపేటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు మరిన్ని బోధన మెలకువలు నేర్చుకో వచ్చని, తద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య లభించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పీపేట ఉన్నత పాఠశాల క్లస్టర్ పరిధిలో గల జీవీఎంసీ, ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులు, క్లస్టన్ సీఆర్పీ ఎల్.చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో బోధనపై అధ్యయనం

విశాఖ బాలల హక్కుల వేదిక ఆధ్వర్యంలో సందర్శించిన వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు



హెచ్ఎంతో మాట్లాడుతున్న సంస్థల ప్రతినిధులు

అక్కయ్యపాలెం : విద్యాహక్కు చట్టంలో పలు సవరణలు చేస్తూ ఇంగ్లీష మాధ్యమాన్ని అమలు చేస్తూ పలు సంస్కరణలు చేపడుతున్న నేపథ్యంలో విశాఖ బాలల హక్కుల వేదిక ఆధ్వర్యంలో వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు సోమవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి సర్వే నిర్వహించారు. పాఠశాలల్లో స్కూలు మేనేజ్‌మెంట్ కమిటీలు పూర్తిస్థాయిలో సామర్థ్యంగా పనిచేయకపోవడం, ఉన్నత పాఠశాలస్థాయిలో కేవలం ఇంగ్లీష మీడియం ఉండడం వల్ల పిల్లల్లో పఠనాసామర్థ్యాలు తగిన స్థాయిలో లేకపోవడం, హైస్కూలు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పూర్తిగా అందకపోవడం, పాఠశాలల్లో కంప్యూటర్ విద్య, లైబ్రరీ సరిగ్గా అందుబాటులో లేకపోవడం తదితర అంశాలను వారు గుర్తించారు. విద్యార్థులు ముఖ్యంగా ఉన్నత పాఠశాల స్థాయి నుంచి ఆంగ్ల భాష, తెలుగు భాష రెండింటిలోనూ వెనుకబడి ఉండడాన్ని గమనించారు. అర్హత గల ఉపాధ్యాయులు అన్ని పాఠశాలల్లో ఉన్నా విద్యా ప్రమాణాల పెరుగుదల వెనుకబడి ఉండడంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. త్వరలో ఈ అంశాలను ఒక నోట్ రూపంలో విద్యాశాఖ, మున్సిపల్ శాఖల మంత్రులు, మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్టు తెలిపారు. పాఠశాలలను సందర్శించిన వారిలో బాలల హక్కుల వేదిక కన్వీనర్ బి.హరి, బాలమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మానవ్, వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ ప్రతినిధి ఎంవీ సత్యకుమారి, ఎస్.గుప్తా, చైల్డ్‌రైట్స్ ఫౌండేషన్ ప్రతినిధి గంట్యాడ శంకరరావు, వృక్షమిత్ర చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కన్నం వెంకటరమణారావు తదితరులు ఉన్నారు.



కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహిస్తున్న మహిళలు

మద్యం దుకాణాలు తొలగించండి

- మునసబు వారి వీధి మహిళల డిమాండ్

విశాఖపట్నం : రహదారికి ఇరువైపులా మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ రెడ్డి కంచరపాలెంలోని మునసబు వారి వీధికి చెందిన పలువురు మహిళలు సోమవారం కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ తమ వీధిలోకి వెళ్లే రహదారికి ఇరువైపులారెండు మద్యం దుకాణాలను ఏర్పాటు చేయడంతో అటువైపుగా రాకపోకలు సాగించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం దుకాణాల వద్ద తాగుబోతుల బెడదతో అటుగా వెళ్లాలంటేనే భయం వేస్తున్నదన్నారు. వెంటనే ఈ దుకాణాలను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ ప్రాంత మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బాలిక అపహరణ కేసులో యువకుడి అరెస్టు

సీతంపేట : సీతమ్మధార ప్రాంతంలో నివాసం ఉంటున్న బాలికను మాయమాటలు చెప్పి బయటకు తీసుకువెళ్లిన యువకుడిని సోమవారం అరెస్టు చేశారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి.

సీతమ్మధార వుడా అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న ఓ వ్యక్తి ఈ నెల 18న తన కుమార్తె ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని ద్వారకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం విచారణ చేపట్టిన పోలీసులు సదరు బాలిక, అదే ప్రాంతానికి చెందిన రాజు అనే యువకుడు ప్రేమించుకున్నారని, వీరిద్దరూ కలిసి వెళ్లారని తెలిసింది. పోలీసులు సెల్ ఫోన్ ఆధారంగా రాజు ఎక్కడ ఉన్నాడో కనిపెట్టి అతడితో పాటు బాలికను పట్టుకున్నారు. బాలికను వారి తల్లిదండ్రులకు అప్పగించారు. బాలికను మాయమాటలు చెప్పి బలవంతంగా తీసుకువెళ్లినందుకు రాజుపై కేసు నమోదు చేశారు. ఆ కేసులో రాజును సోమవారం అరెస్టు చేశారు.

సిట్‌కు అందిన ఫిర్యాదులపై నివేదికలు ఇవ్వండి

వీఆర్వోలకు తహసీల్దార్ రామారావు ఆదేశం

సబ్బవరం,రూరల్ : మండలం నుంచి సిట్‌కు అందిన ఫిర్యాదులకు సంబంధించిన నివేదికను త్వరితగతిన ఇవ్వాలని తహసీల్దార్ పైల రామారావు వీఆర్వోలను ఆదేశించారు. తన చాంబర్‌లో సోమవారం నిర్వహించిన వీఆర్వోల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిట్ ఫిర్యాదులకు సంబంధించి రికార్డుల్లో ఉన్న సమాచారం వీఆర్వోలు ఇచ్చే నివేదికతో సరిపోవాలన్నారు. స్వయంగా దర్యాప్తు చేసి నివేదికలు ఇవ్వాలని సూచించారు. వీఆర్వోలు ప్రభుత్వ భూములపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత వీఆర్వోలదేనన్నారు. అవసరమైతే ప్రభుత్వ భూములు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలన్నారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. వీఆర్వోలు గ్రామాల్లో ఉండి సమస్యలు పరిష్కరించి ప్రజలు నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూములకు జియోట్యాగ్ చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. జియోట్యాగ్ పూర్తయితే ఎక్కడ ఆక్రమణలు జరిగినా యాప్‌లో అలర్ట్ మెసేజ్ వస్తుందన్నారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్‌కుమార్, ఆర్‌ఐ వేణుగోపాలరాజు, వీఆర్వోలు రామకాసు, శేషు, రామకోటి, సురేష్, రవి తదితరులు పాల్గొన్నారు.


వీఆర్వోలతో మాట్లాడుతున్న తహసీల్దార్ రామారావు


ప్రహ్లాదపురం షిర్డీసాయి ఆలయం వెనుక పూడికలు తొలగించిన దృశ్యం

పూడికలు తొలగింపు

వేపగుంట: ప్రహ్లాదపురం వంద అడుగుల రోడ్డును ఆనుకొని ఉన్న ప్రధాన డ్రైనేజీల్లో పూడికలు తొలగింపు కార్యక్రమం చురుగ్గా సాగుతోంది. ఇందులో భాగంగా ఇక్కడ ఉన్న షిర్డీ సాయిబాబా ఆలయం వెనుక ఉన్న తుప్పలు తొలగించి, ప్రధాన డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తచెదారాన్ని మినీ క్రేన్ సహాయంతో తొలగించారు. వర్షాలు పడుతున్నందున మురుగనీరు రోడ్డుమీదకు రాకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా పూడికల తొలగింపు పనులు చేపడుతున్నట్టు పారిశుధ్యం అధికారులు తెలిపారు.

కిటకిటలాడిన శివాలయాలు..

వేపగుంట : శ్రావణమాసం అమావాస్య, సోమవారాన్ని పురస్కరించుకుని వేపగుంట, నాయుడుతోట పరిసర ప్రాంతాల్లోని శివాలయాలు ఉదయం నుంచే భక్తులతో కిటకిటలాడాయి. శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు చేయించారు. ముఖ్యంగా వేపగుంట కొండపై ఉన్న శివాలయం, నాయుడుతోట వెంకటసాయినగర్‌లో ఉన్న ఉమా నీలకంఠేశ్వరాలయం, దుర్గానగర్‌లోని శివాలయం భక్తులతో నిండిపోయాయి. ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.


యువత శ్రమదానం

గణేష్‌నగర్ యువత శ్రమదానం

పెందుర్తి : ఎవరో వస్తారని...ఏదో చేస్తారని ఎదురు చూడకుండా చేయి చేయి కలిపారు. అధికారులపై ఆధారపడకుండా కాలనీ యువకులు శ్రమదానంతో రహదారిని శుభ్రపరిచి ఆదర్శప్రాయంగా నిలిచారు. చినముషిడివాడలో గల గణేష్ నగర్‌గర్‌లో సామాజిక భవనం రహదారిపై డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో మురుగు నీరు నిలిచిపోయి చిత్తడిగా మారింది. దీంతో పాటు వర్షం నీరు పోయే మార్గంలేక బురదమయమవుతోంది. వినాయకచవితి పండగకు కాలనీ పరిశుభ్రంగా ఉండాలని యువత భావించింది. దీంతో సోమవారం గణేష్‌నగర్ కాలనీ అధ్యక్ష, కార్యదర్శి గంగరాజు, భాస్కరరావు ఆధ్వర్యంలో స్థానిక యువత శ్రమదానం చేసి రహదారిని శుభ్రపరిచారు. సామాజిక భవనం ప్రాంగణం స్థలాన్ని గ్రావెల్‌తో నింపి బురద లేకుండా చేశారు. కాలనీ నివాసులు వారిని అభినందించారు.

గవర జగ్గయ్యపాలెంలో సిట్ బృందం పర్యటన


ఫిర్యాదులు అందిన భూముల పత్రాలు పరిశీలిస్తున్న సిట్ బృందం

నరవ : గ్రేటర్ పరిధి 57వ వార్డు గవర జగ్గయ్యపాలెం గ్రామంలో పలు భూములకు సంబంధించి రికార్డుల ట్యాంపరింగ్ జరిగినట్టు సిట్ బృందానికి అందిన ఫిర్యాదు మేరకు బృందం సభ్యులు సోమవారం గ్రామంలో పర్యటించారు.గ్రామంలోని సర్వే నంబరు 394/13,394/14,460,481/5,403,407లోని పలు భూములకు సంబంధించి రికార్డుల ట్యాంపరింగ్‌తో పాటు ప్రభుత్వ భూములు ఆక్రమణ జరిగినట్టు గుర్తించారు. అదేవిధంగా నిబంధనలకు విరుద్ధంగా డీ పట్టా భూములను కూడా లేఅవుట్‌లుగా మార్చి విక్రయాలు జరిగినట్టు అధికారులు గుర్తించారు.ఈ సందర్భంగా సిట్ డీఎస్పీ కృష్ణ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో భూముల ట్యాంపరింగ్‌తో పాటు డీపట్టా భూముల విక్రయాలపై వచ్చిన ఫిర్యాదులపై పరిశీలించామన్నారు. దీనిపై దర్యాప్తు చేసి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సిట్ సీఐ ఈశ్వరరావు, సర్వేయర్ వెంకటన్న, ఆర్‌ఐ వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

పెందుర్తి : విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ చైర్మన్ సాయిరమేష్ ఆకాంక్షించారు. జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ ఆధ్వర్యంలో చినముషిడివాడ శాంతినగర్ పాఠశాల విద్యార్థులకు సోమవారం పుస్తకాలు, సామగ్రి పంపిణీ చేశారు. సినీ నటుడు, వినియోగదారుల హక్కుల కమిషన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సుదర్శనరావు విద్యార్థులకు వినియోగదారుల హక్కుల గురించి వివరించారు. కార్యక్రమంలో భానుచంద్ర, బి.నరేష్, బి.కుమార్, డి.చేతన్, కమల్, వై.నాయుడు పాల్గొన్నారు.


పుస్తకాలు పంపిణీ చేస్తున్న సాయిరమేష్, సుదర్శనరావు

ఆర్‌అండ్‌బీ స్థలం ఆక్రమణకు యత్నం


ఆక్రమణకు ప్రయత్నిస్తున్న ఆర్‌అండ్‌బీ స్థలం

సబ్బవరం,రూరల్ : మండల కేంద్రం ఆర్టీసీ సమీపంలో సీతారామ కల్యాణమండపం వద్ద విలువైన ఆర్‌అండ్‌బీ స్థలం ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందుకు ముందస్తు ప్రయత్నంగా ఫ్లయాష్ బ్రిక్స్, ఇసుకను సిద్ధం చేశారు. గతంలో ఇక్కడ రాయప్ప పేరుతో తాగునీటి నుయ్యి ఉండేది. చుట్టు పక్కల నివాసులు ఈ నుయ్యి నుంచే తాగునీటిని తోడుకునేవారు. కాలక్రమేణ ఈ నుయ్యిని వినియోగించకపోవడం, తరువాత రోడ్డు విస్తీర్ణం జరగడంతో ఆర్‌అండ్‌బీ, పంచాయతీ అధికారులు నుయ్యిని పూడ్చేశారు. ప్రస్తుతం విలువైన సదరు స్థలాన్ని ఒకరు ఆక్రమించి అక్కడ షాపు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నట్టు తెలిసింది. షాపు నిర్మాణం జరిగితే ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడే అవకాశం ఉంది. ఇప్పటికే ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో రోడ్డు ఇరుకుగా ఉండడంతో షాపు నిర్మాణం జరిగితే మరింత ట్రాఫిక్కు అంతరాయం కలిగే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి షాపు నిర్మాణాన్ని అడ్డుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

'రైతుల భూమిని ఇప్పించాలి'

అక్కయ్యపాలెం : పరవాడ మండలంలో రైతులకు చెందిన జిరాయితీ భూమిని ఆ మండల తహసీల్దారు విక్టీస్ మెరిట్రబ్ ప్రైవేటు కంపెనీకి అక్రమంగా వద్దెనిమిదెకరాలకు పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేశారని సిట్‌కు రైతులు సోమవారం కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశారు. పరవాడ మండలం చీపురుపల్లి తూర్పు ఖండం, ముత్యాలమ్మపాలెం గ్రామ పంచాయతీ తిక్కవాని పాలెం రెవెన్యూ గ్రామంలో ఉన్న సర్వే నంబరు 321/1 రైతులకు చెందిన భూమికి ఎటువంటి సర్వే చేయకుండా ఆ కంపెనీకి ధారాదత్తం చేశారని పేర్కొన్నారు. తక్షణమే స్పందించి విచారణ చేపట్టి రైతులకు చెందిన భూమిని ఇప్పించాలని కోరారు. సిట్‌ను కలిసిన వారిలో గ్రామ రైతులు గంగిరి ఈశ్వరరావు, అర్జల మసేను, చేపల శివాజీ తదితరులు ఉన్నారు.

గ్రీవెన్స్‌కు 8 వినతులు

వేపగుంట: వేపగుంట జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు 8 వినతులు అందాయి. వీటిలో ముఖ్యంగా 72వ వార్డు అప్పన్నపాలెంలో విద్యుత్తు స్తంభాలు వేయాలని, లక్ష్మీనరసింహనగర్‌లో వీధి దీపాలు వెలగడం లేదని, అప్పన్నపాలెం జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం హౌసింగ్ కాలనీలో డ్రైనేజీలు, సీసీ రోడ్డు నిర్మించాలని, 71వ వార్డు రాతి చెరువు వద్ద వినాయక అప్పయ్యనగర్‌లో విద్యుత్తు దీపాల సమస్యలను పరిష్కరించాలని, 67వ వార్డు బాజీ జంక్షన్‌లో జనవాసాలకు ఇబ్బందిగా ఉన్న స్క్రాప్ దుకాణాన్ని ఎత్తివేయాలని తదితర ఫిర్యాదులు అందాయి. వీటిని సంబంధిత శాఖాధిపతులకు పంపించి చర్యలు చేపడతామని జడ్సీ నల్లి శివాజీ తెలిపారు.

సినిమా గైడ్

నటరాజ్ పిక్చర్ ప్యాలెస్ (లక్ష్మీకాంతం)

స్క్రీన్ 1 : జయజానకీ నాయకా: 10.45; 1.45; 5.45, 8.45

స్క్రీన్ 2 : ఆనందో బ్రహ్మ - 10.45; 5.45, 1.45; 8.45

జడ్పీ స్థలంలో వ్యాపార సముదాయాలు

- వసతి గృహాల స్థలాన్ని పరిశీలించిన జడ్పీ అధికారులు
- త్వరలో పూర్తిస్థాయిలో సర్వే

గోపాలపట్నం: సింహాచలం రైల్వే స్టేషన్ సమీపంలో గల జిల్లా పరిషత్‌కు చెందిన రూ.కోట్లు విలువ చేసే స్థల పరిరక్షణ కోసం ఎట్టకేలకు దృష్టిసారించారు. ఈ మేరకు జిల్లా పరిషత్ స్థలాన్ని జడ్పీ అధికారులు, పెందుర్తి ఎండీవో సోమవారం పరిశీలించారు. సింహాచలం రైల్వే స్టేషన్ సమీపంలోని సుమారు రెండు ఎకరాల జిల్లా పరిషత్ స్థలం ఉంది. దీనిలో కొంత భాగంలో సుమారు నాలుగు దశాబ్దాల క్రితం అప్పన్న దర్శనానికి వచ్చే భక్తుల కోసం వసతి గృహాలు నిర్మించారు. అయితే రెండు దశాబ్దాలపాటు ఈ వసతి గృహాలను వినియోగించినా కాలక్రమేణా శిథిలం కావడంతో రెండు దశాబ్దాలుగా నిరుపయోగంగా మారాయి. దీంతో స్థానికంగా గల కొందరు ఈ వసతి గృహాలను ఆక్రమించి అద్దెలకు ఇవ్వసాగారు. ఇక కొన్ని గదులు అసాంఘిక కార్యకలాపాలకు వినియోగిస్తున్నారు. దీంతో చాలా కాలంగా ఈ ప్రాంతంలో నివసించే వారు కూడా చాలా ఇబ్బందులుపడుతున్నారు. ఇదిలావుండగా వసతి గృహాలకు ఆనుకుని ఉన్న చాలా స్థలం మెల్లమెల్లగా ఆక్రమణలకు గురైంది. ప్రస్తుతం సుమారు కేవలం 500 గజాల స్థలం మాత్రమే మిగిలిఉంది. అయితే ఇటీవల ఈ స్థలంను కూడా ఆక్రమణలు చేయడానికి యత్నాలు జరగడంతో ఎట్టకేలకు జిల్లా పరిషత్ శాఖ అధికారులు సోమవారం ఈ ప్రాంతాన్ని పరిశీలించి ఈ ప్రాంతంలో జరుగుతున్న ఓ ఆక్రమణను అడ్డుకున్నారు. అనంతరం స్థలం మొత్తాన్ని సర్వే చేశారు. దీనిపై నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు సమర్పించి ఈ స్థలాన్ని అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకోవడానికి సన్నాహాలు చేస్తున్నారు.


గోపాలపట్నం జిల్లా పరిషత్ స్థలంలో శిథిలమైన వసతి గృహాలు

అభివృద్ధి చేస్తే ఎంతో మేలు

గోపాలపట్నానికి నడిబొడ్డున ప్రధాన మార్కెట్‌కు ఆనుకుని ఉన్న కోట్లాది రూపాయల విలువ చేసే జిల్లా పరిషత్ స్థలాన్ని అభివృద్ధి చేయాలని చాలా కాలంగా ప్రతిపాదనలు ఉన్నాయి. గతంలో కూడా పలుమార్లు జడ్పీ అధికారులు ఈ ప్రాంతాన్ని పరిశీలించి వెళ్లారు. అయితే ఎటువంటి అభివృద్ధి పనులుగాని పరిరక్షణ చర్యలు గాని చేపట్టలేదు. అయితే ఈ స్థలాన్ని వ్యాపార సముదాయాలుగా అభివృద్ధి చేస్తే జిల్లా పరిషత్‌కు మంచి ఆదాయం చేకూరుతుంది. ఎంతో విలువైన ఈ స్థలంలో వ్యాసార సముదాయాల నిర్మాణం చేపడితే జడ్‌సీకి ఆదాయంతో పాటు పలువురికి ఎంతో ఆసరాగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.

స్థానికుల సమస్య కూడా తీరినట్టే..

చాలా కాలంగా నిరుపయోగంగా ఉన్న జిల్లా పరిషత్ వసతి గృహాల్లో అసాంఘిక కార్యకలాపాలు చేపట్టడంతో స్థానికంగా నివశించేవారితోపాటు ఈ మార్గంలో రాకపోకలు సాగించేవారితో పాటు రైల్వే స్టేషన్‌కు వచ్చే ప్రయాణీకులు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు. గంజాయి అమ్మకాలు, జూద క్రీడలతో పాటు ఎన్నో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి. దీనిపై ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం శూన్యం. ఈ క్రమంలో చాలా కాలంగా స్థానికులు ఈ వసతి గృహాలు ఎప్పుడు తొలగిస్తారోనని ఆసగా ఎదురు చూస్తున్నారు. అయితే ఈ శిథిలమైన వసతి గృహాలను తొలగించడంతో పాటు ఈ స్థలాన్ని పరిరక్షించడానికి అధికారుల్లో కదలిక రావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



మందుబాబుల అడ్డాగా నరవ రోడ్డు

కొత్తపాలెం నుంచి నరవ వెళ్లే రోడ్డు మందుబాబులకు అడ్డాగా మారింది. సాయంత్రం అయ్యేసరికి మందుబాబులు బీరు, బ్రాందీ, విస్కీ వంటి వాటిని కొనుక్కొని జట్లుగా రోడ్డు పక్కనున్న దిమ్మల మీదకు, కల్వర్టుల మీదుకు పోయి అక్కడ తాగుతున్నారు. రాత్రి ఏడు నుంచి పది గంటల వరకు ఈ వ్యవహారం కొనసాగుతున్నది. ఖాళీ సీసాలు అక్కడే వదిలేయడం, కొన్ని బాటిళ్లు రోడ్డుమీదే పగులగొట్టడంతో రోడ్డులో గాజుపెంకులు ఉంటున్నాయి. రోడ్డు నుంచి ప్రయాణించే పాదచారులు, వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు, రాత్రి సమయంలో ఈ రోడ్డులో మహిళలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో ఈ రోడ్డులో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించి మందుబాబులకు చెక్ పెట్టాలని కోరుతున్నాం.

- రామచంద్రరావు, కొత్తపాలెం

షిప్‌యార్డులో స్ర్కాప్ అక్రమ తరలింపునకు యత్నం?

మల్కాపురం: షిప్‌యార్డులో సోమవారం రాత్రి చోరీ యత్నం జరిగినట్టు సమాచారం. అయితే విజిలెన్స్ అధికారులకు సకాలంలో సమాచారం అందడంతో వారు నిఘా పెట్టడంతో ఈ చోరీ సొత్తు సంస్థ ప్రధాన గేటు దాటి వెళ్లలేదని తెలిసింది. వివరాలిలా ఉన్నాయి.. షిప్‌యార్డులో పనికిరాని కలపను బయటకు తరలించేందుకు ఓ కాంట్రాక్టర్‌కు అప్పగించారు. అయితే తరలించే వ్యక్తులు వాహనం కిందభాగంలో ఇనుప సామగ్రిని.. దానిపైన కలపను వేసి వేయింగ్ కూడా చేయించుకొని బయటకు తరలించేందుకు సిద్ధమయ్యారు.

ఈ విషయం సంస్థ విజిలెన్స్, సెక్యూరిటీ విభాగాలకు పక్కా సమాచారం అందడంతో.... వారు షిప్‌యార్డు మెయిన్ గేటు వద్ద కాపుకాశారు. నిఘా పటిష్టంగా ఉందని పసిగట్టిన డ్రైవర్ ఇనుప సామగ్రి తరలింపు యోచనను విరమించుకున్నట్టు తెలిసింది. లారీలో వున్న ఇనుప సామగ్రిని సమీపంలో పడవేసి, కలప లోడుతో వెళ్లిపోయినట్టు తెలిసింది. ఈ విషయమై సంస్థ విజిలెన్స్ అధికారులు దర్యాప్తు చేస్తున్నట్టు సమాచారం.

45వ వార్డులో ఎమ్మార్ వ్యాక్సిన్ పంపిణీ రేపు

సింధియా: తట్టు , రుబెల్లా వ్యాధుల నియంత్రణకు ఎమ్మార్ వ్యాక్సిన్‌లను జీవీఎంసీ 45వ వార్డు పరిధి కాకరలోవ, ఏకేసీ కాలనీల్లో ఈ నెల 23న బుధవారం అంగన్‌వాడీ కేంద్రాల్లో పంపిణీ చేయనున్నారు. ఈ సూది మందును 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికీ ఇప్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తున్నారు.



ప్రధానోపాధ్యాయుడిని సన్మానిస్తున్న విద్యాకమిటీ ప్రతినిధులు

మల్కాపురం హెచ్ఎంకు సన్మానం

మల్కాపురం: విద్యార్థులకు మంచి భవిష్యత్‌ను అందించినప్పుడు ఉపాధ్యాయులకు ఎంతో సంతోషంగా ఉంటుందని మల్కాపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు అన్నారు. ఆయనకు ఉత్తమ పాలక ఉపాధ్యాయుడిగా అవార్డు వచ్చిన సందర్భంగా పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కొరిబిల్లి రాము ఘనంగా సన్మానించారు.

మేదర వీధిలో చెత్త కుండీ లేక ఇబ్బందులు

గోపాలపట్నం: స్థానిక మేదర వీధిలో చాలా కాలంగా చెత్త కుండీ ఏర్పాటు చేయకపోవడంతో స్థానికులు ఈ మార్గంలో గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద చెత్త వేసి ఈ ప్రాంతాన్ని దుర్భరంగా మారుస్తున్నారు. రోడ్డుపైన చెత్తతో పాటు ప్రమాదకరమైన వస్తువులు గాజు వ్యర్థాలు, పగిలిన సీసాలు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు ఆనుకునే వేయడంతో చెత్తను జీవీఎంసీ సిబ్బంది తొలగించే వరకూ రోజంతా ఈ మార్గంలో పోయేవారు ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా వుండగా చెత్తకుప్పలపై పందుల గుంపులు స్వైరవిహారం చేయడంతో స్థానికలకు మరిన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. దీంతోపాటు విద్యుత్ సమస్యలు తలెత్తితే ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వచ్చే విద్యుత్ శాఖ సిబ్బంది కూడా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టిసారించి మేదరవీధిలో డస్ట్‌బిన్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.


విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద వేసిన వ్యర్థాలు


బలిహరణ పూజలు చేస్తున్న అర్చకులు

సంప్రదాయబద్ధంగా బలిహరణ పూజలు

సింహాచలం : వరాహలక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో సోమవారం శ్రావణ మాస అమావాస్యను పురస్కరించుకుని ప్రత్యేక గ్రామ బలిహరణ పూజలు చేశారు. దీనిలో భాగంగా మధ్యాహ్నం రాజబోగం నివేదన సమయంలో ఆలయ ప్రాంగణంలోని హోమకుండంలో విశేష హోమాన్ని దేవాలయ ఇన్‌చార్జి ప్రధానార్చకుడు గొడవర్తి గోపాల కృష్ణమాచార్యుల పర్యవేక్షణలో నిర్వహించారు. అనంతరం సుదర్శన పెరుమాళ్‌ను పల్లకీలో ఉంచి సింహగిరి మాడవీధుల్లో తిరువీధి నిర్వహించారు. ఇదే సమయంలో మాడవీధులోని అష్టదిక్పాలకులకు ఆరాధనలు చేసి గ్రామబలిహరణ జరిపారు.

సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలి

విశాఖపట్నం : ఉద్యోగులకు పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, కొత్తగా అమలులో తెచ్చిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ (సీపీఎస్) విధానాన్ని రద్దు చేయాలని ఏపీటీఎఫ్ ఉత్తరాంధ్ర గౌరవాధ్యక్షుడు జి.సింహాద్రప్పడు కోరారు. సీతమ్మధార పీ అండ్ టీ కాలనీలో గల ఎన్ఎంసీహెచ్ పాఠశాలలో గ్రేటర్ విశాఖ ఏపీసీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం మిలియన్ మార్చ్ పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సింహాద్రప్పడు మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 1న విజయవాడలో 1.87 లక్షల ఉద్యోగులతో మిలియన్ మార్చ్‌ను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎన్జీవోలు, ఉద్యోగులంతా పాల్గనాలని పిలుపునిచ్చారు. ఈ మిలయన్ మార్చ్‌కు ఏపీ ఎన్‌జీఎంఎస్, ఏపీ జేఏసీ, అమరావతి, ఎఫ్ఎఫ్‌టీవో అండ్ జేఏసీటీవో ఇతర అన్ని ఉద్యోగ సంఘాలు మద్దతు ప్రకటించాయన్నారు. సీపీఎస్ విధానం రద్దు చేసి ఉపాధ్యాయ, ఉద్యోగులదరికీ పాత పెన్షన్ విధానం కొనసాగించాలని ఉపాధ్యాయులంతా ఏకకంఠంతో కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీసీపీఎస్ఈఎ విశాఖ అర్బన్ అధ్యక్షుడు బి.దేముడు బాబు, ప్రధాన కార్యదర్శి ఎస్.కరణాకర్, ఎన్ఎంసీహెచ్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు డి.రాంప్రసాద్ పాల్గొన్నారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
7386125891 ikm.krishnamurty@gmail.com

అధ్వానంగా రహదారి

బీసీ రోడ్డు కాకతీయ జంక్షన్ నుంచి సింహగిరికాలనీ మీదుగా అంబేడ్కర్ నగర్ వరకు ఉన్న రోడ్డు అధ్వానంగా తయారైంది. రోడ్డు మొత్తం ఎక్కడికక్కడే గోతులుపడింది. రోడ్డుకు ఇరువైపులా అంచులు కొట్టుకుపోయాయి. జీవీఎంసీ 62, 63 వార్డులకు విభజన రేఖగా ఉన్న ఈ రోడ్డు నుంచి అంబేడ్కర్‌నగర్, సింహగిరికాలనీ, నవాబునగర్, శివాజీ నగర్, ఇందిరానగర్ కాలనీలకు చెందిన వారు రాకపోకలు సాగిస్తున్నారు. రోడ్డుపై ప్రయాణించేందుకు పాదచారులు, వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిసార్లు రోడ్డు ప్రమాదానికి గురవుతున్నారు. జీవీఎంసీ అధికారులు చర్యలు తీసుకొని రోడ్డును బాగు చేయాలని కోరుతున్నాం.

పి.హరీశ్, సింహగిరికాలనీ

ఎఫ్‌ఎండీ విభాగం కీలకమైనది

గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్



మాట్లాడుతున్న మంత్రి రాజశేఖర్

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్‌లో ఎఫ్‌ఎండీ విభాగం ఎంతో కీలకమైనదని, ఈ విభాగంలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యలపై యాజమాన్యం స్పందించి పరిష్కరించేందుకు కృషి చేయాలని గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. విభాగంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇన్సెంటివ్ చెల్లించాలని, విభాగంలో కార్మికుల సంఖ్యను పెంచి సమస్యలు పరిష్కరించాలని కోరారు. వర్క్‌షెడ్, స్కూటర్ షెడ్ ఏర్పాటు చేయాలని, భద్రతపై అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం విభాగాధిపతి లక్రాకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గంధం వెంకటరావు, నీరుకొండ రామచంద్రరావు, నీలాపు సైనికుడు, వేణువర్మ, బొట్టా అప్పలస్వామి, బొట్టా సూర్యనారాయణ, నమ్మి రాము, ప్రభాకర్, దయానంద్, అప్పలరాజు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

దళిత నాయకుల ఆందోళన

అక్కిరెడ్డిపాలెం: రాష్ట్రమంత్రి ఆదినారాయణరెడ్డి దళితులపై చేసిన వ్యాఖ్యాలను నిరసిస్తూ జిల్లా మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో తుంగ్లాం ఎస్సీ కాలనీలో సోమవారం దళిత నాయకులు నిరసన తెలిపారు. తుంగ్లాంలోని అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించిన ఎంఈఎఫ్ నాయకులు మంత్రి వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం చేశారు. దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని జిల్లా మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు పెట్లి వెంకటరమణ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అతనిని మంత్రి పదవినుంచి తొలగించాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ నాయకులు పెట్లి అర్జునరావు, ఈతలపాక మంగరాజు, పెట్లి వెంకటలక్ష్మి, చెవ్వేటి సూర్యనారాయణ, కన్నారావు, అప్పలనరసమ్మ, పి కుంచారావు పాల్గొన్నారు.

చలో విజయవాడను విజయవంతం చేయాలి

గాజువాకటౌన్: మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ మంగళవారం విజయవాడలో జరగనున్న ధర్నాలో కార్మికులు పాల్గొనాలని జీవీఎంసీ కాంట్రాక్టు వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు జి.సుబ్బారావు పిలుపునిచ్చారు. గాజువాకలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మట్లాడుతూ కార్మిక సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గోలగాని అప్పారావు, వెంకటేష్, పద్మ, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

కర్ణవానిపాలెం నిర్వాసితుల పునరావాసానికి చర్యలు

ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

అగనంపూడి: కర్ణవానిపాలెం నిర్వాసితులకు పునరావాసం కల్పించేవిధంగా చర్యలు తీసుకుంటానని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఉక్కు నిర్వాసిత సమస్యలపై సోమవారం సీడబ్ల్యూసీలో ఉక్కు భూసేకరణ స్పెషల్ డిప్యూటి కలెక్టర్ గోవిందరాజు సమక్షంలో ఎమ్మెల్యే చర్చించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాసరావు మాట్లాడారు. ఉక్కు భూసేకరణలో భూములు కోల్పోయిన కర్ణవానిపాలెం నిర్వాసితులకు ప్రస్తుతం నివాసముంటున్న చోటే పట్టాలిచ్చి పునరావాసం కల్పించనున్నట్టు చెప్పారు. ఉక్కు కార్మాగారం కొసం విలువైన భూములు, ఇళ్లు ధారాదత్తం చేయగా ఇచ్చిన 107 గజాల ఇళ్ల పట్టాల జాబితాను 22ఏ నుంచి తొలగించి రిజిస్ట్రేషన్ చర్యలు చేపడుతున్నట్టు వెల్లడించారు. డౌట్‌ఫుల్ ఆర్‌కార్డులను పరిశీలించి అర్హులైన నిర్వాసితులకు అందజేస్తామన్నారు. నిర్వాసిత నిరుద్యోగులకు ఉక్కు కార్మాగారంలో ఉపాధి కల్పించనున్నట్టు చెప్పారు. నిర్వాసిత కాలనీల్లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో లంకెలపాలెం సబ్‌రిజిస్ట్రార్ రవిశంకర్‌శేష్, స్థానిక నాయకులు బలిరెడ్డి నాగేశ్వరరావు, చిత్తా కనకరాజు, నెల్లి శ్రీనివాసరావు, బలిరెడ్డి సత్యనారాయణ, మామిడి నర్సింగరావు, కర్రి దశేంద్ర, గంతకోరు అప్పారావు, కరణం సత్యారావు, దానబాల పైడికొండ, ప్రకాశ్, కత్తి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

'ప్రజా సమస్యలపై సీపీఐ పోరాటం'


పతాకావిష్కరణ చేస్తున్న సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగేశ్వరరావు

గాజువాకటౌన్: ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై సీపీఐ పోరాటం చేస్తుందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగేశ్వరరావు అన్నారు. పాత గాజువాకలో పార్టీ జెండాను ఆయన సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యలపై నిత్యం సీపీఐ పోరాడి పరిష్కరించే వరకు కృషి చేస్తుందన్నారు. గాజువాక పారిశ్రామిక ప్రాంతంలో సీపీఐ బలంగా ఉందని, మరింత బలపర్చాల్సిన అవశ్యకత ఉందన్నారు. కార్యకర్తలు ప్రజల సమస్యలపై పోరాడాలన్నారు. కార్యక్రమంలో ఎజె.స్టాలిన్, జి.బోసుబాబు, బి.వెంకటరావు, యేల్లేటి శ్రీనివాసరావు, సాంభమూర్తి, విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సివిల్స్ ర్యాంకర్‌కు సన్మానం


సివిల్స్ ర్యాంకర్ రిషబ్‌దేవ్‌ను సత్కరిస్తున్న దృశ్యం

ఉక్కుటౌన్‌షిప్: సివిల్ సర్వీస్‌కు ఎంపికైనా ఉక్కు అసిస్టెంట్ మేనేజర్ (సిగ్నలింగ్) రిషబ్‌దేవ్‌ను ఉక్కు అధికారులు, ఉద్యోగులు సత్కరించారు. ట్రాఫిక్ విభాగంలో సోమవారం జరిగిన సత్కార సభలో పలువురు మాట్లాడుతూ ప్లాంట్‌లో ఉద్యోగం చేస్తూనే, సివిల్స్‌లో ర్యాంక్ సాధన కోసం రిషబ్‌దేవ్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. సన్మాన గ్రహిత రిషబ్‌దేవ్ మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగం చేయటం ఎంతో గర్వంగా ఉందని, దేశంలో ఎక్కడ లేని ప్రేమాభిమానం విశాఖ ప్రజల్లో ఉన్నాయని, జీవితంలో తాను దీనిని మర్చిపోలేనన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి శ్రీధర్, విభాగం అధికారులు, కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.



వార్డుల్లో జెడ్సీ విస్తృత పర్యటన

గాజువాకటౌన్: గాజువాక జోనల్ పరిధిలోని పలు వార్డుల్లో జోనల్ కమిషనర్ సోమన్నారాయణ సోమవారం విస్తృతంగా పర్యటించారు. వార్డుల్లో పర్యటించి ప్రజల నుంచి సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా పారిశుధ్యంపై ప్రజలు శ్రద్ధ వహించాలన్నారు. సిబ్బందికి సహకారం అందించాలన్నారు. ఆయన వెంట పలు విభాగాల అధికారులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు పాల్గొన్నారు.

ఘనంగా వృద్ధుల దినోత్సవం


వృద్ధులకు చీరలకు అందజేస్తున్న దృశ్యం

అగనంపూడి: అగనంపూడి సీడబ్ల్యూసీలో జాగృతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం వృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అగనంపూడి, ఉక్కు నిర్వాసిత కాలనీల్లో వయోవృద్ధులకు ట్రస్ట్ చైర్మన్ ఎల్‌వీ. రమణయ్య చీరలు, దుప్పట్లు, పండ్లను పంపిణీ చేశారు. వారందరికి మధ్యాహ్న భోజన సదుపాయాన్ని కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని సూచించారు. ఒడిశా రాష్ట్రం మాదిరిగా వృద్ధులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో భోజన సదుపాయం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్, నాయకులు బలిరెడ్డి నాగేశ్వరరావు, జి.పూర్ణానందశర్మ, శీరంశెట్టి గోవిందరావు, గిరిజ, లతాదేవి, ఎం. వెంకటేశ్వరరావు, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ వెళ్లిన బీఎంఎస్ నాయకులు

ఉక్కుటౌన్‌షిప్: బీఎంఎస్ కేంద్ర కమిటీ పిలుపు మేరకు నీతి ఆయోగ్‌ను వ్యతిరేకిస్తూ రాష్ట్ర రాజధానిలో సోమవారం నిర్వహించిన ధర్నాలో ఉక్కు బీఎంఎస్ నాయకులు పాల్గొన్నారు. నీతీ ఆయోగ్‌ను కేంద్ర ప్రభుత్వం పునర్ వ్యవస్థీకరించాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని ఉక్కు బీఎంఎస్ నాయకులు కొమ్మినేని శ్రీనివాసరావు, ఎస్.రాధాకృష్ణన్, వెన్నా శ్రీరామ్మూర్తి, త్రినాథ్, జగన్ తదితరులు డిమాండ్ చేశారు.

పారిశుధ్య పనుల పరిశీలన


పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న ఏఎంహెచ్‌వో

అగనంపూడి: గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా సిబ్బంది పారిశుధ్య పనులు చేయాలని గాజువాక జోనల్ ఏఎంహెచ్‌వో జయరామ్ సూచించారు. అగనంపూడి ఉక్కు నిర్వాసిత కాలనీల్లో సోమవారం ఆయన పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. పారిశుధ్య పనుల నిర్వాహణలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించినా ఊరుకునేదిలే దని హెచ్చరించారు. సులభ్ కాంప్లెక్స్‌లను పరిశీలించి పనితీరును సూపర్‌వైజర్లను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరుపట్టికను తనిఖీ చేశారు. ఆయన వెంట వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ బీవీ.రామారావు, సూపర్‌వైజర్లు నాయుడు, పైడిరాజు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎం నర్సింగరావుకు సన్మానం

అగనంపూడి: విధినిర్వహణలో అకింత భావంతో పనిచేస్తే సమాజంలో ఎల్లప్పుడు మంచి గుర్తింపు ఉంటుందని జిల్లా ఎస్సీ సెల్ నాయకులు యల్లపు సాంబశివరావు అన్నారు. డొంకాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంగా పనిచేసి బదిలీపై వెళ్లిన ఎం.నర్సింగరావును సోమవారం పాఠశాలలో ఘనంగా సత్కరించారు.

సినిమా గైడ్

కన్య స్ర్కీన్ 1: జయ జానకీ నాయక
స్ర్కీన్-2: దర్శకుడు
శ్రీకన్య స్ర్కీన్-3: జయ జానకీ నాయక
విశేష్: దండుపాళ్యం-2;
లక్ష్మి: నేనే రాజు.. నేనే మంత్రి
లక్ష్మీకాంత్: నేనే రాజు.. నేనే మంత్రి
మోహిని(70ఎంఎం): జయ జానకీ నాయక
మోహిని (35 ఎంఎం): లై
మోహిని (మినీ): నక్షత్రం
అరుణ(పెదగంట్యాడ): నేనే రాజు నేనే మంత్రి (మ్యాట్నీ, సెకెండ్ షో); జయ జానకీ నాయక(మార్నింగ్ షో, ఫస్ట్ షో
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం): జయ జానకీ నాయక(మార్నింగ్ షో, ఫస్ట్ షో) నేనే రాజు నేనే మంత్రి (మ్యాట్నీ, సెకెండ్ షో)
ఎస్‌వీసి లిఖిత (శ్రీహరిపురం): జయ జానకీ నాయక **ఎస్‌టీబీఎల్ స్ర్కీన్1:** నేనేరాజు.. నేనే మంత్రి (ఫస్ట్ షో, సెకెండ్ షో); **స్ర్కీన్2:** జయ జానకీ నాయక (ఆల్ షోస్) **స్ర్కీన్3:** లై

ఏయూలో నేడు దివ్యాంగ విద్యార్థుల హక్కులపై వర్క్‌షాప్

ఎంవీపీ కాలనీ: ఆంధ్రవిశ్వవిద్యాలయం సెల్ ఫర్ డిఫరెంట్లీ ఏబుల్డ్ పర్సన్స్ ఆధ్వర్యంలో 'రైట్స్ ఆఫ్ డిఫె రెంట్లీ ఏబుల్డ్ పర్సన్స్' అనే అంశంపై ఏయూలోని స్టీఫెన్ హాకిన్స్ సమావేశ మందిరంలో ఒక రోజు వర్క్‌షాప్ నిర్వ హించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వర్క్‌షాప్‌తో పాటు దివ్యాంగ విద్యార్థుల ప్రెషర్స్ డే కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకుల పతి జి.నాగేశ్వరరావు, రిజిస్ట్రార్ వి.ఉమామహేశ్వరరావు, అంతర్జాతీయ దివ్యాంగ క్రీడాకారులు టి.సంజీవయ్య, వై.సత్తిబాబు, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎస్.వెంకటే శ్వరరావు హాజ రు కానున్నారని తెలిపారు.

ఆరిలోవ పరిధిలో అలజడి

- వరుస ఘటనలతో స్థానికుల్లో ఆందోళన
- శాంతిభద్రతల పరిస్థితిపై అనుమానాలు
- సజావుగానే ఉందంటున్న పోలీసులు
- రౌడీషీటర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టీకరణ



ఆరిలోవ: అక్కడ అంతా వలసల జీవులే ఎక్కు వ... కాయకష్టం నమ్ముకుని బతుకీడుస్తున్న వారు... ఉదయం పనిలోకి వెళ్లిపోతే ఏ రాత్రికో ఇంటికి చేరుకుని నాలుగు మెతుకులు తిని హాయిగా నిద్ర పోతారు. అటువంటి ప్రాంతంలో వరుసగా రెండు రోజుల్లో రెండు తీవ్ర సంఘటనలు కలకలానికి కారణమయ్యాయి. తొలిరోజు ఒక రౌడీషీటర్ హత్య, మరునాడు రెండు వర్గాలు పరస్పరం దాడులు. ఆరిలోవ ప్రాంతంలో శాంతిభద్రతలు దారితప్పు తున్నాయనేందుకు సాక్ష్యమని స్థానికులు వ్యాఖ్యా నిస్తున్నారు. ఇదే విషయాన్ని పోలీసు అధికారుల వద్ద ప్రస్తావిస్తే సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, ఉన్నవారితోనే అన్ని బాధ్యతలు నెట్టుకు రావాల్సి వస్తోందని, అయినప్పటికీ శాంతిభద్రతలు కాపా డేందుకు అన్నిజాగ్రత్తలు తీసుకుంటున్నామని చెబుతున్నారు. విషయంలోకి వెళితే... శనివారం రాత్రి ఆరిలోవ ఆఖరి బస్టాప్ వద్ద వినయ్ అనే రౌడీషీటర్‌ను ప్రత్యర్థులు దారుణంగా హత్యచేశా రు. దాదాపు కిలోమీటరు దూరం వీధుల్లో వెంటాడి మరీ ఈ దారుణానికి ఒడిగట్టారు. నిందితులు ఆరిలోవ ప్రాంతానికి చెందిన వారుగానే భావిస్తుం డగా, వినయ్ కూడా గతంలో ఈ ప్రాంతంలోనే నివాసం ఉండేవాడు. ఇక ఆదివారం ముడసర్లోవ పార్క్‌లో రెండు వర్గాల మధ్య జరిగిన కొట్లాటలో పలువురు గాయపడగా ఇద్దరికి తీవ్రగాయాల య్యాయి. వీరిలో ఒక వర్గం వారు ఆరిలోవ ప్రాంతానికి చెందిన వారు. రెండు రోజుల్లో రెండు ప్రధాన సంఘటనలు చోటు చేసుకోవడంతో స్థానికుల్లో ఆందోళన మొదలైంది.

సిబ్బంది కొరత...

వసతి సమస్య

ఆరిలోవలో పోలీస్ స్టేషన్ ఉన్నా ఇరుకు గదిలో నెట్టుకు వస్తున్నారు. మరోవైపు సిబ్బంది కొరత కూడా తీవ్రంగా ఉంది. మొత్తం 44 మంది సిబ్బం ది పనిచేస్తున్నారు. ఒక సీఐ, ముగ్గురు ఎస్‌ఐలు ఉండగా సీఐని సిట్‌కి వేయడంతో ప్రస్తుతం ఇన్‌చార్జి బాధ్యతలను షణ్ముఖరావు చూస్తున్నారు. ముగ్గురు ఎస్‌ఐలుఉండగా ఇద్దరు సెలవులో ఉండ డంతో ఒకరితోనే నెట్టుకు వస్తున్నారు. జోడుగుళ్ల పాలెం ఔట్ పోస్టు వద్ద ఒక ఎస్ఐ, ఇద్దరు కానిస్టేబుళ్లు విధులు నిర్వహించాలి.మరో పది మం ది వివిధ విభాగాల్లో సేవలందిస్తున్నారు. వీరిలో సిట్‌కి వెళ్లిన సీఐతోపాటు ఐదుగురు కానిస్టేబుళ్లు ఉన్నారు. దీంతో మిగిలిన సిబ్బందితోనే ఇక్కడి పోలీసులు నెట్టుకు వస్తున్నారు. స్టేషన్ పరిధిలో రౌడీషీట్ ఉన్న వారి సంఖ్య గణనీయంగానే ఉంది. ఈ ప్రాంతంలో నాలుగు మద్యంషాపులు ఉన్నాయి. నిత్యం మందుబాబుల ఆగడాలకు ఈ ప్రాంతంలో లోటు లేదు. రోడ్డుపైనే మద్యం సేవిస్తూ కనిపిం చేవారు నిత్యం తారసపడుతుంటారు. ఇటువంటి చర్యలను నియంత్రించేందుకు పోలీసులెవరూ ఆ ప్రాంతంలో కనిపించక పోవడంతో మందుబాబుల ఆగడాలకు అడ్డే ఉండడం లేదు. స్టేషన్ కూడా ఇరుకు గదిలో కొనసాగుతుండడంతో సిబ్బందే నానాపాట్లు పడుతున్నారు. ఏదైనా కేసుకు సం బంధించి పది మంది వస్తే నిలబడేందుకు చోటు కూడా ఉండదు. ఇన్‌చార్జి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పాల నలో స్టేషన్ ఉండడంతో ఆయన ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి. దీంతో సిబ్బం ది పై సరైన పర్యవేక్షణ కూడా కరువవుతోందన్న ఆరోపణలున్నాయి. ఈ పరిస్థితులే ఈ ప్రాంతంలో రౌడీలు పెట్రేగి పోవడానికి కారణమవుతోందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. పోలీసుల సంఖ్యను పెంచి కఠిన పర్యవేక్షణ చేయకుంటే పరిస్థితి మరింత దిగజారడం ఖాయమని, ఈ ప్రాంతం రౌడీ రాజ్యంగా మారిపోయినా ఆశ్చర్యపోనవసరం లేదని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.

నేరగాళ్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం



స్టేషన్‌లో సిబ్బంది కొరత ఉన్న మాట వాస్తవమే. అయినా ఉన్నవారి తోనే శాంతిభద్రతల పరిరక్షణ చేస్తాం. ఉన్నవారిని సమర్థవంతంగా వినియోగించుకోగలిగితే పరిస్థితులు అదుపులోనే ఉంటాయి. నేరగాళ్ల విషయం కఠినంగా వ్యవహరిస్తాం. ఆకతాయిల అలజడి ఉందని గుర్తించాం. అటువంటి వారిని సోమవారం గుర్తించి 25 మందిపై పెట్టీ కేసులు పెట్టాం. రోడ్డుపైన, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే ఊరు కునేది లేదు. ఇన్‌చార్జి బాధ్యతలైనా అన్నివేళలా అందుబాటులోనే ఉంటున్నాను. ఎస్‌ఐలు వ్యక్తిగత పనులపై సెలవు పెట్టారు.

- సిహెచ్.షణ్ముఖరావు, ఆరిలోవ ఇన్‌చార్జి సీఐ

నేషనల్ మజ్దూర్ యూనియన్ కార్మిక పక్షపాతి



మాట్లాడుతున్న వై.శ్రీనివాసరావు

పెదవాల్తేరు: నేషనల్ మజ్దూర్ యూనియన్ కార్మిక పక్షపాతి అని, కార్మి కుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.శ్రీని వాసరావు అన్నారు.ఎన్ఎంయూ 50సంవత్సరాల వేడుకలు సోమవారం సాయం త్రం పెదవాల్తేరు డిపోవద్ద జరిగాయి. తొలుత కార్మికులు ర్యాలీ నిర్వహించాక జరిగిన సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మిక సమస్యల పరిష్కా రానికి ఎన్ఎంయూ నిరంతరం శ్రమిస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా యూని యన్ పూర్వ నాయ కులు 25 మందిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్‌యూ ప్రాంతీయ కార్యదర్శి పి.ఎన్.రావు, సంఘం ప్రతినిధులు పి.వి.వి.మోహన్, ఆర్.వసంతరావు, పి.జి.ప్రతి, నందగోపాల్, పి.పి.ఎం.రాజు, ఎం.వి.ఆర్.మూర్తి, ఎ.కె.శివాజి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వైవీఎస్ మూర్తికి ఘనంగా నివాళి



వైవీఎస్ విగ్రహానికి పూలమాల వేస్తున్న వీసీ నాగేశ్వరరావు

ఎంవీపీ కాలనీ: ఏయూ పూర్వ విద్యార్థి, ఆడిటోరియం దాత వై.వి.ఎస్. మూర్తి 90వ జయంతి సందర్భంగా ఆయనకు వర్సిటీ సిబ్బంది ఘనంగా నివా ళులర్పించారు. వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో సోమవారం సాయంత్రం జరి గిన కార్యక్రమానికి వీసీ జి.నాగేశ్వరరావు హాజరై మూర్తి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తాను చదువుకున్న వర్సిటీకి మేలు చేయా లన్నది వైవీఎస్ సంకల్పమని, దాన్ని నెరవేర్చిన కుటుంబ సభ్యులకు కృతజ్ఞత లన్నారు. రిజిస్ట్రార్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ దూరదృష్టితో పనిచేసి వర్సిటీకి మౌలిక సదుపాయాల కల్పనలో మూర్తి సహకారం నిరుపమానమని చెప్పారు. అనంతరం వర్సిటీ విద్యార్థిని శ్రావ్య నృత్యం, ఉద్యోగి రామ్మోహనరావు నిర్వ హించిన ఏకపాత్రాభినయం, డాక్టర్ మీగడ రామలింగ స్వామి సంగీత యువ నవావధానం అందరిని అలరిం చాయి. ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పి.ఎస్.అవధాని, వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఎస్.ప్రసాదబాబు పాల్గొన్నారు.

ఉపాధి కోర్సులకు దరఖాస్తులు

మద్దిలపాలెం: పిఠాపురం కాలనీలోని జనశిక్షణ సంస్థాన్‌లో స్వయం ఉపాధి కోర్సుల్లో ప్రవేశాలకు దరఖా స్తులు కోరుతున్నామని సంస్థాన్ డైరెక్టర్ కె.సత్యనారా యణ ఒక ప్రకటనలో తెలిపారు. చదువుతో నిమిత్తం లేకుండా అందరికీ అర్హతగల కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నామ న్నారు. తక్కువ ఫీజులతో స్వయం ఉపాధి కోర్సుల్లో శిక్షణ ఇచ్చి వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 25లోపు సంస్థ కార్యాలయంలో సంప్ర దించాలని కోరారు.

కల నిజమాయెగ..



తాత్కాలిక షెడ్లలో కూరగాయలు విక్రయిస్తున్న చిరు వ్యాపారులు

రామకృష్ణా రైతుబజార్‌కు మహర్దశ

దుకాణాల ఏర్పాటుకు జీవీఎంసీ గ్రీన్ సిగ్నల్

రూ. 5.39 కోట్ల నిధులు మంజూరు

వారం రోజుల్లోగా పనులకు శ్రీకారం

హామీ నిలబెట్టుకున్న ఎమ్మెల్యే వాసుపల్లి

రైతులు, చిరువ్యాపారుల్లో ఆనందం

జ్ఞానాపురం: రామకృష్ణా రైతుబజార్‌కు మహర్దశ పట్టనుంది. ఇక్కడున్న చిరు వ్యాపారులు, రైతులకు ఈ జంక్షన్‌లో దుకాణాల ఏర్పాటుకు జీవీఎంసీ సుమారు మూడు వేల గజాల స్థలాన్ని కేటాయించింది. టెండర్ కూడా ఖరారు చేసింది. దీనికి రూ.5.39 కోట్ల నిధులు మంజూరు చేసింది. వీటితో అర్హులకు దుకాణాలు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తోంది. నూతనంగా నిర్మించనున్న ఈ దుకాణాలకు సంబంధించిన భూమి పూజ కార్యక్రమాన్ని ఈవారం రోజుల్లోగా పూర్తి చేయనున్నారు. దీనిపై ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఇప్పటికే సంబంధిత అధికారులతో చర్చించారు. దుకాణాల ఏర్పాటు విషయంలో కృషి చేసిన ఎమ్మెల్యే వాసుపల్లికి రైతులు, చిరువ్యాపారులు ధన్యవాదాలు తెలిపారు.

ఏడాదిగా రోడ్డే గతి

కోర్టు వివాదం కారణంగా గత ఏడాది జూన్‌లో ఈ జంక్షన్‌లోని రైతుబజార్‌ను తొలగించి ఆ స్థలాన్ని చిల్డ్రన్ పార్కుకు కేటాయించిన విషయం తెలిసిందే. రైతులు, చిరు వ్యాపారులు రోడ్డున పడడంతో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ వారిని ఆదుకుని సొంత నిధులతో షెడ్లు ఏర్పాటు చేసి వసతి కల్పించారు. వారి నుంచి ఎటువంటి రుసుము వసూలు చేయకుండా జీవీఎంసీ కమిషనర్‌తో చర్చించారు. నాటి నుంచి నేటి వరకు వీరంతా అదే రోడ్డు మీద ఆయన కల్పించిన నీడలోనే వ్యాపారాలు చేసుకుంటున్నారు.

మూడు వేల గజాలు కేటాయింపు

చిరు వ్యాపారులకు దుకాణాల ఏర్పాటుకు సుమారు మూడు వేల గజాల స్థలాన్ని కేటాయించేలా కమిషనర్‌తో ఎమ్మెల్యే చర్చించారు. అలాగే దుకాణాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయించి టెండర్ ఖరారు చేసేలా శ్రద్ధ తీసుకున్నారు. ఏడాదిగా ఆయన చేసి కృషి ఫలించింది. జీవీఎంసీ గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో ఈ నెల 24న భూమిపూజ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

సరుకు నిల్వ చేసుకునే అవకాశం



చిరు వ్యాపారులకు శాశ్వత దుకాణాలు నిర్మిస్తే కూరగాయలు విక్రయించగా మిగిలితే నిల్వ చేసుకునే అవకాశం ఉంటుంది.

- జి.రాజు

వ్యాపారాలు జోరందుకుంటాయి



చిరు వ్యాపారులకు శాశ్వత దుకాణాలు ఏర్పాటు చేస్తే వ్యాపారాలు మరింత జోరందుకునే వీలుంటుంది. రోడ్డు పక్కన దుకాణాలుండడం వల్ల వినియోగదారులకు ఎంతగానో ప్రయోజనకరం.

- పరపతి కనకరాజు

ట్రాఫిక్ సమస్యకు తెర



చిరువ్యాపారులకు శాశ్వత దుకాణాలు మంజూరు చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యకు తెర పడే వీలుంది. ప్రస్తుతం రోడ్డును ఆనుకుని దుకాణాలుండడం వల్ల కొన్ని సందర్భాల్లో ట్రాఫిక్ సమస్య వస్తోంది.

- నాయుడు

ఉచితంగా దుకాణాల కేటాయింపు



ఈ జంక్షన్‌లోని చిరువ్యాపారులకు ఉచితంగా దుకాణాలు కేటాయిస్తున్నాం. గతంలో కొంత మంది సంఘ సభ్యులు చిరువ్యాపారులను నమ్మించి అనధికార వసూళ్లకు పాల్పడిన సందర్భాలున్నాయి. టీడీపీలో అటువంటి అక్రమాలకు తావులేదు. అనుకున్న ప్రకారం అర్హులకు దుకాణాలు నిర్మించి కేటాయిస్తామం. అంతవరకు సహకరించాలి.

- వాసుపల్లి గణేష్ కుమార్, ఎమ్మెల్యే

ఎమ్మెల్యే కృషి ప్రశంసనీయం



చిరువ్యాపారులకు దుకాణాలు కేటాయించడంలో ఎమ్మెల్యే వాసుపల్లి చేసిన కృషి ప్రశంసనీయం. వ్యాపారులకిచ్చిన మాట నిలబెట్టిన ఆయనకు ధన్యవాదాలు.

- బుచ్చ రాముురెడ్డి,
శ్రీలక్ష్మీగణపతి చిల్లర వర్తక సంఘం గౌరవ అధ్యక్షుడు

మంచి రోజులు రానున్నాయి



ఏడాదిలోగా మాకు దుకాణాలు నిర్మించి ఇస్తామని ఎమ్మెల్యే ఇచ్చిన హామీ నెరవేర్చడంతో వ్యాపారులకు మంచి రోజులు రానున్నాయి. ఇంత వరకు రోడ్డు మీద ఉన్న మాకు శాశ్వత నీడ కల్పించనుండడం అభినందనీయం.

- నిమ్మ సూర్యనారాయణ,
వర్తక సంఘం అధ్యక్షుడు



విద్యార్థికి స్కాలర్‌షిప్ అందజేస్తున్న దృశ్యం

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ

జ్ఞానాపురం: స్థానిక సెయింట్ పీటర్స్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న కొంత మంది విద్యార్థులకు ఈ స్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఇదే స్కూల్లో 1987-88లో చదివిన కొంత మంది విద్యార్థులు సోమవారం ఈ స్కూల్‌ను సందర్శించారు. స్కూల్ స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. పూర్వ విద్యార్థులు నగేష్, ఇబ్రహీం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేజీహెచ్‌లో ఆటోల నిలుపుదలపై నిషేధం

మహారాణిపేట: కేజీహెచ్ ఆవరణలో ఆటోల నిలుపుదలను పూర్తిగా నిషేధిస్తున్నట్టు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.అర్జున్ ప్రకటించారు. దీనిపై ఆస్పత్రి సెక్యూరిటీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు.ఆస్పత్రి ఆవరణలో ఆటోలు నిలుపరాదంటూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. ఒకవేళ అత్యవసర పరిస్థితుల్లో లోపలకు వచ్చిన ఆటోలను తక్షణమే బయటకు తరలించాలని సెక్యూరిటీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినట్టు ఒక ప్రకటనలో ఆయన తెలిపారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజా దర్బార్‌పై అవగాహన ర్యాలీ

జగదాంబ సెంటర్, ఆగస్టు 21 : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌ను అందరూ వినియోగించుకోవాలని 27వ వార్డు టీడీపీ అధ్యక్షుడు దొడ్డి బాపుఆనంద్ కోరారు. సోమవారం వార్డులోని కృష్ణా గార్డెన్స్ డౌన్, చాకలిపేట తదితర ప్రాంతాల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతి మంగళవారం ఎంవీడీఎం స్కూల్‌లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

44వ వార్డులో సీఎంఓహెచ్ పర్యటన

జ్ఞానాపురం: జీవీఎంసీ 44వ వార్డు పరిధికి చెందిన జ్ఞానాపురం, బాబూకాలనీ, జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ తదితర ప్రాంతాల్లో సోమవారం ప్రజారోగ్యశాఖ ముఖ్య ప్రధాన వైద్యాధికారి హేమంత్ పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య పరిస్థితిని గమనించారు. ముఖ్యంగా తడి, పొడి చెత్త సేకరణ వివరాలు ఆరా తీశారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.శివకుమార్ తదితరులు ఉన్నారు.

నాల్గవ జోన్‌కు 9 వినతులు

జ్ఞానాపురం: స్థానిక నాల్గవ జోన్ జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌డేకు 31 నుంచి 49 వార్డుల తరఫున 9 వినతులు అందాయి. జోనల్ కమిషనర్ ఎస్. రమణమూర్తి వీటిని స్వీకరించారు.



దరఖాస్తులు సమర్పించేందుకు పోటీ పడుతున్న దరఖాస్తుదారులు

ఉదయం 10 గంటల నుంచి వేచివున్న దరఖాస్తుదారులు

- సాయంత్రం ఐదు గంటలకు చేరుకున్న అధికారులు
- గందరగోళంగా దరఖాస్తుల స్వీకరణ
- నిర్వహణ తీరుపై విమర్శలు
- బ్యాంకర్లతో సమావేశం ఊసేలేదు

దారుణమేళా

కంచరపాలెం : అధికారుల నిర్లక్ష్యం కారణంగా జీవీఎంసీ నాలుగో జోన్ కార్యాలయంలో సోమవారం చేపట్టిన బీసీ, కాపు రుణ మేళా గందరగోళంగా మారింది. ఉదయం నుంచి సాయంకాలం వరకూ కార్యాలయం వద్ద నిరీక్షించి వెనుదిరగాల్సి రావడంతో దరఖాస్తుదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

రుణమేళా కోసం ఉదయం 10 గంటలకే దరఖాస్తుదారులు జ్ఞానాపురంలో గల జోనల్ కార్యాలయానికి చేరుకున్నప్పటికీ వారిని పట్టించుకునే నాథుడే కరువయ్యారు. బీసీలు, కాపులకు రుణాలు ఇస్తామంటూ రెండు నెలల కిందట అర్హుల నుంచి అధికారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించారు. సోమవారం దరఖాస్తుదారులతో జీవీఎంసీ యూసీడీ అధికారులు, బ్యాంకర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ విషయాన్ని వివరిస్తూ అధికారులు సమాచారం అందించడంతో దరఖాస్తుదారులు ఉదయం పది గంటలకే జోనల్ కార్యాలయానికి పెద్ద ఎత్తున తరలి వచ్చారు. అయితే ఇక్కడ అధికారులు ఎవరూ లేకపోవడంతో ఏం చేయాలో తెలియని పరిస్థితి దరఖాస్తుదారులకు ఎదురైంది. ఉదయం నుంచి సాయంత్రం వరకూ వేచి అసహనంతో వెనుదిరుగుతున్న తరుణంలో సాయంత్రం ఐదు గంటలకు కొందరు అధికారులు వచ్చారు.

అప్పటికప్పుడు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను తీసుకోవడంతో ఒక్కసారిగా తోపులాట జరిగింది. ఉదయం నుంచి వేచి ఉన్న దరఖాస్తుదారులు ఒక్కసారిగా దరఖాస్తుల సమర్పణకు పోటీ పడడంతో పరిస్థితి గందరగోళంగా మారింది. అయినప్పటికీ అధికారులు అదేమీ పట్టించుకోకుండా కొన్ని దరఖాస్తులను స్వీకరించి కార్యక్రమాన్ని ముగించారు. అనంతరం నిర్వహించాల్సి ఉన్న బ్యాంకర్ల సమావేశాన్ని కూడా నిర్వహించలేదు. దీంతో దరఖాస్తుదారులు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. రుణమేళాలో రుణాలు మంజూరు చేస్తామని చెప్పి, అధికారులు ఇలా తమను ఇబ్బందులకు గురి చేయడం ఏం న్యాయమని మండిపడ్డారు. జీవీఎంసీ ఉన్నతాధికారులు దృష్టిని సారించి రుణమేళా సక్రమంగా నిర్వహించి అర్హులకు రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఎయిర్‌పోర్టు పోలీసుస్టేషన్‌కు కొత్త వాహనం కేటాయింపు



పీఎస్‌కు కేటాయించిన నూతన వాహనం

తాటిచెట్లపాలెం : ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్‌కు నూతన వాహనాన్ని కేటాయించారు. ఎయిర్‌పోర్టు జోన్ పరిధిలో విశాఖ విమానాశ్రయం ఉండడంతో నగర పోలీస్ కమీషనర్ యెగానంద్ ఈ వాహనాన్ని కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీంతో కేసుల దర్యాప్తు, తదితర అంశాల్లో మరింత చురుగ్గా పని చేయగలుగుతామని ఎయిర్‌పోర్టు సీఐ ప్రభాకర్ పేర్కొన్నారు.

భర్త అదృశ్యంపై ఫిర్యాదు



ఎ.వెంకటరమేష్ (ఫైల్‌పోటో)

తాటిచెట్లపాలెం : అచూకీ తెలియని భర్త కోసం ఓ మహిళ కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కంచరపాలెం ఆశోక్‌నగర్‌కు చెందిన ఎ.వెంకటరమేష్ ఈ నెల 13న కేటరింగ్ పనులకు వెళ్లి ఇంటికి చేరుకోలేదంటూ అతడి భార్య ఉమామహేశ్వరి కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన భర్త కోసం అన్నిచోట్లా గాలించామని, ఎక్కడా అచూకీ తెలియలేదని ఆమె పేర్కొన్నారు. హెచ్‌సీ ఎన్.సత్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దాడి చేశారంటూ ఫిర్యాదు

తాటిచెట్లపాలెం : పాత కక్షల నేపథ్యంలో కొందరు తమ ఇంటిపై దౌర్జన్యం చేశారంటూ బాధితుడు కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మురళీనగర్‌లోని తమ ఇంటిపైకి కె.కృష్ణవేణి, రమణి, మరికొందరు వచ్చి తనపై దౌర్జన్యం చేశారంటూ కుప్పిలి గోవిందరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కంచరపాలెం సీఐ చంద్రశేఖర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హిజ్రాలపై దాడి కేసులో ఇద్దరి అరెస్టు

తాటిచెట్లపాలెం : హిజ్రాలపై దాడి చేసి గాయపరిచిన కేసులో సురాడ యల్లాజీతో పాటు అతడి అనుచరుడు బండ కిషోర్‌ను సోమవారం అరెస్టు చేసినట్టు కంచరపాలెం సీఐ చంద్రశేఖర్ తెలిపారు. శనివారం అర్ధరాత్రి కంచరపాలెంలోని ధర్మానగర్‌లో వుంటున్న కొందరు హిజ్రాలపై వీరు దాడిచేసి గాయపరిచారంటూ పి.గోపిక అనే హిజ్రాతో పాటు మరికొంత మంది హిజ్రాలు కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో యల్లాజీ, కిషోర్‌ను అరెస్టు చేసినట్టు సీఐ తెలిపారు.



మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న మేడపాటి కృష్ణారెడ్డి

మట్టి వినాయకుల పంపిణీ

సీతమ్మధార : నగర పరిధి సీతమ్మధారలో గల స్మార్ట్ ప్లే స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులకు మట్టి వినాయక ప్రతిమలను స్వాతి ప్రమోటర్స్ చైర్మన్, టీడీపీ నాయకులు మేడపాటి కృష్ణారెడ్డి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారి విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే క్రమంలో పాఠశాలల్లో ప్రతిమలను అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్, ఎస్ఎల్ఎన్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



చెత్తాచెదారాలను తొలగిస్తున్న రైతులు

రైతుబజార్‌లో స్వచ్ఛ భారత్

మర్రిపాలెం : స్థానిక రైతుబజార్‌లో రైతులు సోమవారం స్వచ్ఛ భారత్ నిర్వహించారు. బజార్ అవరణ లో చెతాచెదారాలను, బజార్ వెనక గల ఖాళీస్థలంలో ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించి ఆ ప్రాంతాన్ని శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో రైతుబజార్ రైతులతో పాటు ఎస్టేట్ అధికారి ప్రసాద్, సహాయకుడు చిన్నా తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ 40వ వార్డు కార్యకర్తల సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న సోమయాజులు

మర్రిపాలెం : బీజేపీ 40వ వార్డు కార్యకర్తల సమావేశాన్ని సోమవారం వార్డు బీజేపీ అధ్యక్షుడు కాళ్ల ఆదిబాబు నివాసంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆ పార్టీ ఉత్తర నియోజవర్గ కన్వీనర్ డాక్టర్ సురేష్‌సోమయాజులు మాట్లాడుతూ వార్డులో పార్టీని మరింత బలోపేతం చేయాలని, అందుకు ప్రతి కార్యకర్త కృషిచేయాలన్నారు. త్వరలో జరగనున్న గ్రేటర్ ఎన్నికలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ నగర కమిటీ నాయకుడు అప్పలకొండ, వార్డు కార్యదర్శి సదరం రామారావు, రాజు, గణేష్, మహిళ నాయకులు మాణిక్యమ్మ, గౌరి, సుశీల తదితరులు పాల్గొన్నారు.

బురదమయంగా పాఠశాల మైదానం

విద్యార్థులకు తప్పని ఇబ్బందులు



మైదానంలో నిలిచిన వర్షం నీరు

అక్కయ్యపాలెం : ఎన్జీజీవోస్ కాలనీలోని ప్రాథమిక పాఠశాల మైదానం వర్షపు నీటితో నిండిపోయింది. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత రెండు రోజుల నుంచి కురిసిన వర్షాలకు పాఠశాల ప్రాంగ ణంలో ఎక్కడ చూసినా నీరు నిలిచి పోవడంతో పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థులకు కష్టంగా మారింది. మైదానం అంతా బురదగా తయారవడంతో మరికొన్ని రోజులు ఆడుకునే అవకాశం కూడా లేదని విద్యార్థులు వాపోతున్నారు. పాఠశాల మైదానాన్ని ఆధునీకరి స్తామని ప్రజాప్రతినిధులు, అధికారు లు ఎప్పటిక ప్పుడు చెబుతున్నారే తప్ప ఆచరణలో మాత్రం చూపడం లేదని విద్యార్థులు, తల్లిదండ్రులు అసం తృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గోతులుగా ఉన్న గ్రౌండ్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

పెందుర్తి	7396660208	లంకెలపాలెం	9160903339
సబ్బవరం	9885969119	నరవ	7396557667
పరవాడ	9866787641	సబ్బవరం రూరల్	9885323135
వేపగుంట	9963949649		

విఘ్నాలు తొలగించే గణనాథుడి ప్రతిమలను తయారు చేసేందుకు విద్యార్థులు ముందుకు వచ్చారు. స్కూల్ టీచర్ల పర్యవేక్షణలో ఏకంగా నాలుగు వందల ప్రతిమలను తయారు చేసి ఔరా.. అనిపించుకున్నారు. సింహాద్రి ఎన్టీపీసీ దీపాంజలినగర్‌కు చెందిన బాల భారతి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఎంతో శ్రమించారు. పర్యావరణ పరిరక్షణకు మేము సైతం...అంటూ మట్టి వినాయక ప్రతిమలను తయారు చేశారు. వారం రోజుల పాటు శ్రమించి 400 ప్రతిమలను సిద్ధం చేశారు. వాటిని బుధవారం స్కూల్‌లో పంపిణీ చేసేందుకు యాజమాన్యం చర్యలు చేపట్టింది.

మట్టి గణపయ్యా...
నిన్ను కొలిచేమయ్యా..


మట్టి వినాయక ప్రతిమలు తయారు చేస్తున్న విద్యార్థులు

400 ప్రతిమలు తయారు చేసిన బాలభారతి విద్యార్థులు

స్కూల్‌లో పంపిణీకి సిద్ధం చేసిన యాజమాన్యం

పరవాడ: వినాయక చవితి సందడి మరో మూడు రోజుల్లో ప్రారంభం కానుంది. వినాయక పండగలో చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొంటారు. అయితే వినాయక చవితి పేరుతో గణనాథుల ప్రతిమలను ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసి వ్యాపారులు అమ్ముకాలు సాగిస్తున్నారు. వీటి వల్ల పర్యావరణానికి ఎంతో హాని కలుగుతోంది. పర్యావరణాన్ని కాపాడేందుకు తమ వంతు కృషిగా సింహాద్రి ఎన్టీపీసీకి చెందిన దీపాంజలినగర్‌లోని బాల భారతి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు మట్టితో వినాయక ప్రతిమలను తయారు చేశారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలంటున్నారు. మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలని కోరుతున్నారు.

స్కూల్లో తయారు చేసిన మట్టి వినాయక ప్రతిమలను బుధవారం పాఠశాల ఆవరణలో స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.పద్మజ చేతుల మీదుగా పంపిణీ చేస్తామని చిత్రలేఖనం ఉపాధ్యాయుడు కామేశ్ వెల్లడించారు. స్కూల్లో చదువుతున్న విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులందరికీ అందజేస్తామన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవడానికి తమ కృషిగా మట్టి వినాయక ప్రతిమలను తయారు చేయడం పట్ల పలువురు విద్యార్థులను అభినందిస్తున్నారు.

వినాయక ప్రతిమల పంపిణీ రేపు..

రావాడ నుంచి మట్టి తీసుకొచ్చి...

వినాయక చవితికి 15 రోజుల ముందు నుంచే మట్టి వినాయక ప్రతిమలను తయారు చేయడానికి పాఠశాలలోని 7,8,9,10 తరగతుల విద్యార్థులు నడుం బిగించారు. సింహాద్రి ఎన్టీపీసీకి సమీపంలో గల రావాడ గ్రామం నుంచి ప్రతిమల తయారీకి అవసరమైన మట్టిని కూలీలచే రప్పించారు. పాఠశాలలోని చిత్రలేఖనం ఉపాధ్యాయుడు కేవీఎస్ కామేశ్‌తో పాటు కొంత మంది ఉపాధ్యాయులు సహాయ, సహకారం అందించారు. దీంతో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా మట్టి వినాయక ప్రతిమలను తయారు చేశారు. తమ సృజనాత్మకతను జోడించి పర్యావరణానికి హాని కలిగించని విధంగా గణనాథుల విగ్రహాలను రూపొందించారు. రెండేళ్లుగా మట్టి వినాయక ప్రతిమలను తయారు చేస్తున్నామని విద్యార్థులు 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. మొత్తం 400 విగ్రహాలను తయారు చేసి పంపిణీకి సిద్ధం చేశారు.


తయారు చేసిన ప్రతిమలతో విద్యార్థినులు

'బ్యాంకు ఉద్యోగుల సమ్మె విజయవంతం చేయాలి'

సబ్బవరం: దేశవ్యాప్తంగా మంగళవారం నిర్వహిస్తున్న బ్యాంకు ఉద్యోగుల సమ్మెను విజయవంతం చేయాలని బ్యాంకు సంఘం జోనల్ కార్యదర్శి డీఎస్ఆర్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం స్థానిక ఎస్‌బీఐ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజావ్యతిరేక బ్యాంకింగ్ సవరణలను వెంటనే ఎత్తివేయాలని, పెరిగిన బ్యాంకు సర్వీస్ చార్జీలు వెంటనే తగ్గించాలని, ఎఫ్ఆర్‌డీఐ బిల్లును వెంటనే వెనక్కు తీసుకోవాలని తదితర అంశాలతో కూడిన సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో స్థానిక కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, స్టేట్ బ్యాంకు మేనేజర్ సీహెచ్ చిరంజీవి, ఎస్ గంగాధర్, ప్రదీప్, ఆదిబాబు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో నిఘా కెమెరాలు ఏర్పాటు

పెందుర్తి : నగరంలో గల ప్రధాన జంక్షన్లలో పూర్తిస్థాయిలో నిఘా కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్టు డీసీపీ రవికుమార్ మూర్తి తెలిపారు. చినముషిడివాడ, నరవలో గల ముఖ్య కూడళ్లలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిఘా కెమెరా కంట్రోల్ వ్యవస్థను డీసీపీ సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిఘా కెమెరాల ఏర్పాటుతో నేరాలు నియంత్రణ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏసీపీ అర్జున్, సీఐ మురళి, ఎస్ఐ మన్మధరావు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల బిల్లు చెల్లింపుల్లో అక్రమాలు


వినతి పత్రం అందిస్తున్న సర్పంచ్ రమణమ్మ

పరవాడ: ఐఎస్ఎల్ పథకంలో భాగంగా నిర్మించుకున్న మరుగుదొడ్ల బిల్లుల చెల్లింపుల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయని నాయుడుపాలెం సర్పంచ్ కూండ్రపు రమణమ్మ ఎంపీడీవో కరుణకుమారికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సోమవారం సర్పంచ్ వినతిపత్రం అందజేశారు. ఒకరికి చెల్లించాల్సిన బిల్లులు మరొకరి పేరున చెల్లింపులు జరిగాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులను నిలదీసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లు చెల్లింపుల్లో అక్రమాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. మరుగుదొడ్డను పూర్తిస్థాయిలో నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లు చెల్లింపులు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. ఎంపీడీవోను కలిసిన వారిలో మాజీ సర్పంచ్ కూండ్రపు సన్యాసినాయుడు తదితరులు వున్నారు.

ప్రభుత్వ స్థలాల్లో హెచ్చరిక బోర్డుల ఏర్పాటు

పరవాడ: మండల గ్రామాల్లో గల ప్రభుత్వ స్థలాల్లో రెవెన్యూ సిబ్బంది సోమవారం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. దేశపాత్రునిపాలెం రెవెన్యూ పరిధి సర్వే నంబర్ 215లో గల 2.10 ఎకరాలు రైతుల ఆధీనంలో ఉండేది. ఇటీవల రెవెన్యూ అధికారులు రికార్డుల తనిఖీ భాగంగా ఈ స్థలం ప్రభుత్వానికి చెందిం దిగా గుర్తించారు. ఈ మేరకు వీఆర్వో సన్యాసిరాజు ఆ స్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. వెంటనీమ బోనంగి రెవెన్యూ పరిధి సర్వే నంబరు4లో గల 2.18 ఎకరాలు, సర్వే నంబరు 7/1 లో గల 1.02 ఎకరాల ప్రభుత్వ స్థలంలో వీఆర్వో సీహెచ్ అప్పారావు, సిబ్బందితో కలిసి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఆయా స్థలాలు ప్రభుత్వానికి చెందినవని, వాటిలో నిర్మాణాలు, వ్యవసాయ పనులు చేపట్టరాదని పేర్కొన్నారు.


మట్టి విగ్రహాలకు రంగులు అద్దుతున్న కళాకారుడు

చవిత పందిళ్లలో పూజలకు గణనాథులు సిద్ధం

సబ్బవరం: చవితి పందిళ్లలో కొలువుదీరనున్న గణనాథులు అందమైన ఆకృతుల్లో సిద్ధమయ్యారు. సబ్బవరం మూడు రోడ్ల కూడలి అతి సమీపంలో కోల్‌కత్తా, రాజస్థాన్ నుంచి రెండు నెలల కిందట వచ్చిన కళాకారులు గణపతి విగ్రహాలను సిద్ధం చేశారు. అలాగే సబ్బవరం మండలం ఇరువాడ గ్రామంలో గల సుమారు 25 మంది కుల వృత్తిదారు(కుమ్మర్లు) మట్టి గణపతులను సిద్ధం చేశారు. చవితి పందిళ్ల నిర్వాహకుల ఆర్డరు మేరకు వివిధ రూపాల్లో, వివిధ సైజుల్లో గణపతి విగ్రహాలు రూపుదిద్దుకున్నాయి.

యోగా పోటీలకు చింతలగ్రహారం విద్యార్థులు

పెందుర్తి : మండలంలో గల చింతలగ్రహారానికి చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు అర్హత సాధించారు. ఇటీవల నగరంలోని సీతమ్మధారలో 14,17 ఏళ్ల వయసు విద్యార్థులకు నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీల్లో గ్రామానికి చెందిన విద్యార్థులు పి.షణ్ముఖకుమార్, టి.వంశీ, బి.జగన్‌లు అద్వితీయ ప్రతిభ చూపి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారని యోగా గురువు దాడి సురేష్ తెలిపారు. సెప్టెంబర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు అర్హత సాధించారన్నారు.

పాడి రైతులకు బోనస్ పంపిణీ

పరవాడ: వెన్నెలపాలెం గ్రామానికి చెందిన హెరిటేజ్ డెయిరీ పాడి రైతులకు డెయిరీ సమకూర్చిన బోనస్, స్టీల్ బిందెలను పంపిణీ చేసింది. గ్రామంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు చేతుల మీదుగా రైతులకు రూ.10వేల బోనస్, స్టీల్ బిందెలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెరిటేజ్ డెయిరీ పాడి రైతులకు అన్ని విధాలా సాయం చేస్తుందన్నారు. హెరిటేజ్ డెయిరీ ఏజెంట్ రెడ్డి ఎర్నాయుడు, డి.భారతి, పాడి రైతులు పాల్గొన్నారు.

పారిశుధ్యం పనుల్లో అలసత్వం వద్దు

ఏఎంహెచ్‌వో జయరామ్


డ్రైనేజీలను పరిశీలిస్తున్న ఏఎంహెచ్‌వో జయరాం

లంకెలపాలెం: గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సిబ్బంది పారిశుధ్య పనులు చేపట్టాలని గాజువాక జోనల్ ఏఎంహెచ్‌వో జయరామ్ సూచించారు. జీవీఎంసీ 56వార్డు పరిధి లంకెలపాలెంలో సోమవారం ఆయన పర్యటించారు. ఈసందర్భంగా శ్రీరామ్‌నగర్, శ్రీరంగనగర్ కాలనీల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, వీధుల్లో ఎక్కడా చెత్త కుప్పలు లేకుండా చూడాలని చెప్పారు. తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించాలని చెప్పారు. పారిశుధ్య పనుల నిర్వహణలో ఎటువంటి అలసత్వం వహించినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ బీవీ రామారావు, సూపర్‌వైజర్ నాయుడు, పైడిరాజు, నాగమణి పాల్గొన్నారు.

పందుల నియంత్రణకు చర్యలు...

పందుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఏఎంహెచ్‌వో ఎస్. జయరాం తెలిపారు. జీవీఎంసీ 56వార్డు పరిధి లంకెలపాలెం, శ్రీరామ్‌నగర్, శ్రీరంగ నగర్‌లో పందులు పెరిగిపోయాయి. నిత్యం పందుల కారణంగా స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈక్రమంలో ఈవిషయాన్ని ఏఎంహెచ్‌వో జయరాం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన సోమవారం కాలనీల్లో పర్యటించారు.

విలేకరుల ఫోన్ నంబర్లు

గోపాలపట్నం	7396557667
ఎన్ఏడీ జంక్షన్	9985403297
మల్కాపురం/శ్రీహరిపురం	9553235551
సింధియా	9985411688

పోలీస్ స్టేషన్ల ఫోన్ నంబర్లు

గోపాలపట్నం ట్రాఫిక్: 2760264

లా అండ్ ఆర్డర్: 2520933

అధ్వానంగా గెడ్డలు

సమీప ఇళ్లలోకి మురుగు నీరు | పూడికలు తొలగింపులో అలసత్వం | సమస్య పట్టని అధికారులు



గెడ్డలో కూరుకుపోయిన మట్టి



గెడ్డలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలు

మల్కాపురం/శ్రీహరిపురం: పారిశ్రామిక ప్రాం తంలో గెడ్డలు అధ్వానంగా ఉన్నాయి. దీంతో వర్షాకాలంలో గెడ్డలు నిండిపోయి...గెడ్డకు సమీ పంలో ఉన్న ఇళ్లలోకి మురుగునీరు ప్రవేశిస్తున్నది. అనేకసార్లు గెడ్డల పరిస్థితిని అధికారులకు తె లియజేసినా ఫలితం మాత్రం శూన్యమే అవుతుంది. ముఖ్యంగా శ్రీహరిపురం ప్రాంతంలో గెడ్డలు అత్యంత దారుణంగా ఉన్నాయి. శ్రీహరి పురానికి ఆనుకొని ఉన్న దిగువ గుల్లలపాలెం గెడ్డతో స్థానికులు ఇబ్బందిపడుతున్నారు. వర్షం వస్తే చాలు ఈ గెడ్డ పరిసర ప్రాంతాలలో ఉన్న వారికి కంటిపై కునుకు పడదు. ఈ గెడ్డ పొంగి పోయే మురుగునీరు ఎక్కడ ఇళ్లలోకి వస్తుందా...? అని భయంభయంగా ప్రజలు కాలం గడుపుతు న్నారు. ఇదిలావుండగా శ్రీహరిపురం మార్కెట్‌కు అనుకొ ని ఉన్న గెడ్డలో గతం నుంచి వేసిన వ్యర్థాల వలన ఇప్పుడు ఆ గెడ్డలో మట్టితో నిండిపోయింది. ఈ మట్టిని గత కొన్నేళ్లుగా తీయకపోవడం వలన ఇప్పుడు ఆ ప్రాంతం అంతా నేలలా తయారైపోయింది. దీని వలన భవిష్యత్‌లో ఇబ్బంది ఉంటు ందని పలువురు అనుమానిస్తున్నారు. ఈ మట్టిదిబ్బల ను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

మద్యం దుకాణాల వ్యర్థాలు గెడ్డలోనే..

శ్రీహరిపురం, మల్కాపురం ప్రాంతంలో గెడ్డపక్కనే ఉన్న మద్యం దుకాణాలతోపాటు పరిసర ప్రాంతాలలో ఉన్న మద్యం దుకాణాలలో వాడిపారేసిన గ్లాస్‌లు ఇతరాత్ర వ్యర్థాలన్నీ ఈ గెడ్డలోనే పడవేస్తున్నారు. దీంతో ఈ గెడ్డ అంతా ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపో తున్నది. దీని వలన ఎప్పటికప్పుడు ఇబ్బందులు తలెత్తు తున్నాయి. ఈ వ్యర్థాలన్నింటిని జీవీఎంసీ వాహనానికి అందజేయాల్సి ఉండగా రాత్రి సమయంలో మద్యం దుకాణదారులు గ్లాస్‌లన్నింటిని గెడ్డలో పడవేస్తున్నారు దీనిపై జీవీఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలి.



విద్యార్థులకు వ్యాధినిరోధక టీకాలు వేస్తున్న సిబ్బంది

విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్‌లు

గోపాలపట్నం: రుబెల్లా, మీజెల్స్ వ్యాక్సిన్‌లు విధిగా పిల్లలకు వేయించాలని రాష్ట్ర యువశక్తి అవార్డు గ్రహీత ఎన్.సోములు పిలుపునిచ్చారు. స్థానిక పద్మనాభనగర్ అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు రుబెల్లా, మీజెల్స్ వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సోములు మాట్లాడుతూ మీజి ల్స్(తట్టు)వ్యాధి ఎంతో ప్రాణాంతకమైనదని న్యూమెనియా, అతి సారం వంటి సమస్యలతో ఇబ్బందులు పడతారని తెలిపారు. ఇటువంటి వ్యాధుల బారిన పడకుండా అన్ని వ్యాక్సినేషన్ కేం ద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ వ్యాక్సిన్‌లు వేయడం జరుగు తుందని తెలిపారు. పిల్లల తల్లిదండ్రులు విధిగా ఈ వ్యాధినిరో ధకాలు వేయించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా సంఘాల సభ్యులు ఎం.విమల, కె.కనకలక్ష్మి, కె.నాగమణి, సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఇండస్ట్రియల్ కాలనీ పాఠశాలలో..



విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న సిబ్బంది

మల్కాపురం: తట్టు, రుబెల్లా వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు స్థానిక ఇండస్ట్రి యల్ కాలనీలో గల జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో సోమ వార వ్యాక్సిన్లు వేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు పెద్దాడ హరికృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ఈ కార్యక్రమం వలన ప్రజలందరూ ఎంతో ఆరోగ్యవం తులుగా ఉంటారని ఆయన అన్నారు. తొమ్మిది నెలల పిల్లల నుంచి 15 సంవత్సరాల వయస్సు కలిగిన వారు తప్పనసరిగా ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



యారాడ గ్రామం

ఇళ్ల పట్టాల కోసం ఎదురుచూపులు

యారాడ వాసులకు దక్కని పట్టాలు

స్థల వివాదంలో పట్టాల పంపిణీకి బ్రేక్

యారాడ: యారాడ గ్రామం భూములకు పట్టాలు లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పట్టాలను అందరికీ మంజూరుచేసింది. కానీ ఒక్క యారాడ గ్రామానికి మాత్రం మంజూరు చేయలేదు. అయితే యారాడ గ్రామానికి సంబంధించిన కేసు హైకోర్టులో ఉండడం వలన భూ ములను ఇవ్వలేని పరిస్థితిలో అధికారులు ఉన్నారు. ఈ గ్రామం ఇద్దరు ఎమ్మెల్యేల పరిధిలోకి వస్తుంది. వార్డు 45 కావడం వలన వార్డు పరంగా నిధులు కేటాయిస్తే ఎమ్మెల్యే గణబాబు ఈ గ్రామంలో శంకుస్థాపన పనులు చేస్తుంటారు. అదే రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే, ఎంపీ నిధుల ద్వారా పనులు జరిగితే గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీను అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తుంటారు. ఈ ఇద్దరు ఉండి కూడా గ్రామంలో పట్టాల సమస్యను పరిష్కరించలేకపోయారని పలువురు ఆవేదన చెందు తున్నారు. యారాడ గ్రామం సర్వే నంబర్ 1లో ఉన్న భూములన్నీ ముస్లింలకు చెంది నవని, అందువలనే ఈ భూములు తమకు దక్కాలని ముస్లిం పెద్దలు కోర్టును ఆశ్రయించారు. అయితే దిగువ కోర్టులో ఈ కేస ను కొట్టేస్తూ 2007లో తీర్పునిచ్చింది. ఆ వెంటనే ముస్లింలు హైకోర్టును ఆశ్రయించారు. ఇప్పుడు ఈ కేసు కోర్టులో ఉంది. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని యారాడ గ్రామస్థులు కోరుతున్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

మల్కాపురం: బాలల పాలిట శాపంగా మారుతున్న బాల్య వివాహాలను వెంటనే నియంత్రిచాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఈపీఎస్ బాగ్యల క్ష్మి పేర్కొన్నారు. బాల్య వివాహాల వలన వచ్చే అనర్థాలపై అవగహన కల్పిస్తూ 48వ వార్డు ఇందిరా కాలనీలో కార్యక్రం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల చదువు ఆగిపోవడంతోపాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు. అనంతరం బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవ స్థ, బాలల అక్రమ రవాణ తదితర అంశాలపై జాతీయ సేవా పథకం వలంటీర్లు నాటికలు ప్రదర్శించి స్థానికులను చైతన్యపరిచారు. ఈ కార్యక్ర మంలో యునిసెఫ్ ప్రతినిధులు ఇసాక్, సందీప్, పూజ, జాతీయ సేవా పథకం అధికారులు అనసూయదేవి, నాగమణి, సెయింట్ ఆన్స్ నవజ్యోతి మహిళా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



వీధి నాటిక ప్రదర్శిస్తున్న విద్యార్థినులు

పారిశుధ్య కార్మికులకు రెయిన్ కోట్‌లు పంపిణీ

శ్రీహరిపురం: గ్రేటర్ విశాఖ 47, 48 వార్డుల పారిశుధ్య కార్మికులకు రెయిన్ కోట్‌లను జీవీఎంసీ జోన్-4 కమిషనర్ రమణమూర్తి, ఏఎంహెచ్‌వో మురళీమోహన్ సోమవారం శ్రీహరిపురంలో గల శానిటరీ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం వద్ద అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య శాఖ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

మున్సిపల్ స్థలాల రక్షణకు చర్యలు

● ఆక్రమణలు తొలగించి ఫెన్సింగ్ ఏర్పాటు ● వినియోగంలోకి తెచ్చేందుకు అధికారుల యోచన

గాజువాకటౌన్: జోనల్‌పరిధిలో ఉన్న మున్సిపల్ ఖాళీ స్థలాల రక్షణతోపాటు వాటిని వినియోగంలోకి తెచ్చేందుకు అధికారులు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే జోనల్‌పరిధిలో ఎక్కడెక్కడ ఖాళీ స్థలాలు ఉన్నాయి, వాటిలో ఏవైనా ఆక్రమణలు ఉన్నాయా అన్న దానిపై జెడ్సీ సోమన్నారాయణ ఇతరవిభాగాల అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రతివార్డులోను నాలుగైదు స్థలాలు ఉన్నట్టు గుర్తించారు. వీటిలోని కొన్ని స్థలాల్లో ఉన్న చిన్న,చిన్న ఆక్రమణలను తొలగించాలని జెడ్సీ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశించారు. సంబంధిత స్థలాల చుట్టూ ఫెన్సింగ్ వేయాలని సూచిం చారు. అవసరాన్ని బట్టి సంబంధిత స్థలాలను జీవీఎంసీ అవసరాలకు విని యోగించేవిధంగా అధికారులు ఆలోచన చేస్తున్నారు. అదేవిధంగా రహదారులకిరువైపులా వున్న స్థలాల్లో మొక్కలు నాటేలా చర్యలు తీసుకుంటున్నారు. జెడ్సీ ఆదేశాల మేరకు టౌన్‌ప్లానింగ్ అధికారులు ఆ స్థలాల చుట్టూ ఫెన్సింగ్ వేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు.



తుప్పలు తొలగించి మట్టితో పూడ్చుతున్న దృశ్యం

జీవీఎంసీ స్థలాల రక్షణకు చర్యలు



గాజువాక జోనల్‌పరిధిలో ఉన్న జీవీఎంసీ స్థలాలు ఆక్రమణకు గురి కాకుండా రక్షణచర్యలు తీసుకుం టున్నాం. స్థలాలు ఆక్రమణకు గురి కాకుండా చుట్టూ ఫెన్సింగ్ వేస్తాం. గాజువాక జోన్‌లో ప్రతి వార్డుల్లోనూ జీవీఎంసీ స్థలాలను గుర్తించాం. ఈస్థలాల ఆక్రమణకు పాల్పడితే చర్యలు తీసుకుంటాం. రోడ్లకు ఇరువైపుల ఆక్రమణలు తొలగించి భారీ ఎత్తున చెట్లు నాటుతాం.

సోమన్నారాయణ, జెడ్సీ

సీఐటీయూ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు ప్రారంభం

ఉక్కుటౌన్‌షిప్: కార్మిక వర్గంపై ప్రభుత్వాలు దాడు లకు దిగుతున్నాయని, వీటిని కార్మిక వర్గం సమర్థ వంతంగా ఎదుర్కోవాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్.నర్సింగరావు అన్నారు. సీఐటీయూ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను సోమవారం ఉక్కు సీఐటీయూ కార్యాలయంలో ఆయన ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సమస్య లపై పోరాటాలు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ లను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందని, దీనిని కార్మిక వర్గం ఐక్యంగా ఉండి ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాల్లో మార్పులు చేసి కార్మిక వర్గాన్ని విచ్చినం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇటువంటి కార్మిక వ్యతిరేక చర్యలను ప్రభుత్వం తక్షణం విరమిం చుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 24వరకు శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయని నర్సింగరావు తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కె.సుబ్బారామవర్మ, జగ్గు నాయుడు, ఎస్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్.నర్సింగరావు

ఉక్కు ఉద్యోగులకు లాంగ్ సర్వీస్ అవార్డులు

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్ ఎఫ్ఎండీ విభాగంలో 25సంవత్సరాల పాటు విధులు నిర్వహించిన ఉద్యోగు లకు లాంగ్ సర్వీసు అవార్డులను సోమవారం విభాగాధిపతి లక్రా అంద జేశారు. విభాగంలో విధులు నిర్వహి స్తున్న 57మంది ఉద్యోగులకు లాంగ్ సర్వీసు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాంట్‌లో 25ఏళ్ల పాటు విధులు నిర్వ హించడం అభినందనీయమన్నారు. ఉద్యోగుల సమష్టి కృషి వల్లనే ప్లాంట్ ప్రగతి పథంలో పయనిస్తోందని పేర్కొన్నారు. కార్యక్ర మంలో ఉక్కు డీజీఎంలు ఎస్‌వీఎన్.గోపిచంద్, ఎంఎస్ఎన్. మూర్తి, కార్మిక నాయకులు బలిరెడ్డి సత్యనారాయణ, సీహెచ్.వెంకటరావు, వేణువర్మ, సన్యాసిరావు, వరసాల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



అవార్డులు పొందిన ఉద్యోగులు

స్ర్కాప్ చోరీకి పాల్పడిన నలుగురి అరెస్ట్

కూర్మన్నపాలెం: స్ర్కాప్ చోరీకి పాల్పడిన నలుగురు నిందితులను సోమవారం దువ్వాడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. దువ్వాడ క్రైమ్ పోలీ సులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అగనంపూడి దరి విశాఖ ట్రేడ్స్ ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఈ నెల 16న రాత్రి గాజువాకకు చెందిన గొరిసి కృష్ణ, బగంట్రా వేణు, అడగర్ల హరి, లంకా చంటి సంస్థ గోడ వున్‌పై కప్పును తొలగించి లోనికి ప్రవేశించారు. కంపెనీ కి సంబందించిన లక్షా అరవై వేల రూపాయలు విలువైన ఇత్తడి, రాగి పైప్‌లు, వాల్వ్‌లు చోరీ చేశారు. చోరీ సొత్తును ఆటోలో తరలించేందుకు ప్రయత్నం చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించడంతో క్రైం సిబ్బంది ఎస్ఐ పాపారావు, ఏఎస్ఐ సూరిబాబు వారిని స్టేషన్‌కు తీసుకువచ్చి విచారణ చేపట్టారు. వారు నేరం అంగీకరించడంతో సరుకును స్వాధీనం చేసుకుని వారిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.



ర్యాలీ నిర్వహిస్తున్న అగ్రిగోల్డ్ బాధితులు

అగ్రిగోల్డ్ బాధితుల ర్యాలీ

అక్కిరెడ్డిపాలెం: అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం అగ్రిగోల్డ్ బాధితులు షీలానగర్ నుంచి గాజువాక వరకు ర్యాలీ నిర్వహించారు. దేశంలోవున్న 32 లక్షల మంది బాధితులకు న్యాయం చేసేవరకు ఉద్యమం విరమించమన్నారు. ర్యాలీలో ముప్పల నాగేశ్వరరావు, విశ్వనాథరెడ్డి, ఎం.తిరుపతిరావు, ఏజే స్టాలిన్, ఎస్.కోటీశ్వరరావు పాల్గొన్నారు.



నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తున్న దృశ్యం

మురళీకృష్ణ సేవా సంఘం చేయూత

పెదగంట్యాడ: జీవీఎంసీ 51వవార్డు మొల్లివా నిపాలెం గ్రామానికిచెందిన శ్రీమురళీకృష్ణ సేవా సంఘం ఆధ్వర్యంలో 50వవార్డు వెంకన్నపాలెంలో వున్న థెరిస్సా స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ పిల్లలకు భోజనం, నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. సుమారు 50 మంది పిల్లలకు భోజనం ఏర్పాటుచే శామని సంఘం సభ్యులు తెలిపారు. సంఘం ఆధ్వర్యంలో సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామ న్నారు. కార్యక్రమంలో పెంటిరాజు, నమ్మి రమణ, ఉరుకూటి శ్రీను, మొల్లి సురేష్, వెంకటేష్, సింహా ద్రి, రవి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వినాయకుని మట్టి విగ్రహాల పంపిణీ



మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

గాజువాకటౌన్: రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో విభూతి బ్రదర్స్, కల్చరల్ ఆర్గనైజేషన్ నేతృత్వంలో సోమవారం గాజువాకలో వినాయకుని మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాజాత వీధి నాటిక ప్రదర్శిం చారు. నాటిక ప్రదర్శనలతో ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని బృంద నాయకుడు వి.శివశంకర్ తెలిపారు. కార్యక్రమంలో నిర్మలారెడ్డి పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

అక్కిరెడ్డిపాలెం: అక్కిరెడ్డిపాలెం హైస్కూల్ లో అక్కిరెడ్డిపాలెం యూత్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో గణపతి ఉత్సవాల పోస్టర్‌ను సోమవారం ఉత్సవ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. పర్యావ రణ పరిరక్షణ బాధ్యతలో భాగంగా ఈ ఏడాది మట్టితో తయారు చేసిన 35 అడుగులు గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నామని తెలిపారు.

ఆరాధన

ఘనంగా సత్తెమ్మ అనుపు ఉత్సవం



అమ్మవారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

పెదగంట్యాడ: జీవీఎంసీ 50వవార్డు బానోజీ కాలనీ గ్రామ దేవత సత్తెమ్మ అనుపు ఉత్సవం వైభవంగా జరిగింది. ఉత్సవంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంటకరామయ్య పాల్గొని అమ్మవారిని దర్శించుకు న్నారు. సాయంత్రం అమ్మవారి ఘటాలను ఊరేగించారు. పలు సాంసృతిక కార్యక్రమాలు, పరస నిర్వహించారు. కమిటీ సభ్యులు దొడ్డి రమణ, శివ, నాయుడు, కోటి, నర్సింగరావు, హరినాథ్, సింహా చలం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

శ్రావణ అమావాస్య పూజలు

కూర్మన్నపాలెం: శ్రావణ మాసం అమావాస్యను పురస్కరించు కొని శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జీవీఎంసీ 53వ వార్డు కూర్మన్నపాలెం సంపత్ వినాయక ఆలయంలో, సంతమా మిడి తోట శివాలయంలో, శ్రీనగర్ కాల భైరవ ఆలయంలో ప్రధాన అర్చకులు శివాజీ శర్మ, నరేష్ శర్మ పర్యవేక్షణలో చండీ సహిత రుద్ర హోమం, కాల భైరవ అభిషేకం, అష్ట భైరవ హోమం, విశేష పూజలు, పంచామృత అభిషేకాలు, అష్టోత్తర శత నామ పూజలు చేశారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

జేఎన్ఎన్‌యూఆర్ఎం ఇళ్లు పేదలకు కేటాయించాలి



జోనల్‌కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నేతలు

పెదగంట్యాడ: జీవీఎంసీ 55వవార్డు మదీనాబాగ్‌లో జేఎన్ఎన్ యూఆర్ఎం ఇళ్లను పేదలకు మాత్రమే కేటాయించాలని బీజేపీ నేతలు సోమవారం గ్రీవెన్స్‌లో జోనల్‌కమిషనర్ సోమన్నారాయణను కలిసి వినతిపత్రం అందజేశారు. జేఎన్ఎన్‌యూఆర్ఎం ఇళ్ల కోసం శ్రీరామాబాయి అంబేడ్కర్ దళిత యువజన సేవాసంఘం ఆధ్వర్యం లో 2013లో 76మంది నిరుపేదలు దరఖాస్తు చేసుకున్నారన్నారు. అప్పటి ఎమ్మెల్యే, హ్యూమన్‌రైట్స్ కమిషన్‌కు, మంత్రి వెంకయ్యానా యుడు, ఎంపీ హరిబాబు దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లామని వివ రించారు. ఇప్పటివరకు 76మందిలో నిరుపేదలెవరికీ ఇవ్వలేదని వివ రించారు. దీనిపై విచారణ జరిపి అర్హులైనవారికి ఇళ్లు కేటాయించా లని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో చిన్నారావు, శంకర రావు, తులశీదాస్, అప్పలరాజు, ప్రసాద్, ఈశ్వరరావు వున్నారు.

శ్రీకృష్ణ దేవరాయ సంక్షేమ సంఘం జిల్లా సమన్వయకర్తగా సత్యవతి

అక్కిరెడ్డిపాలెం: శ్రీకృష్ణదే వరాయ కాపునాడు సంక్షేమ సంఘం జిల్లా సమన్వయక ర్తగా నియమితులైన గొంతిన సత్యవతిని సోమవారం 65వ వార్డుకి చెందిన మహిళా సంఘాల సభ్యులు అభినం దించారు. గంగాపార్వతి, పూడి శాంతి, కె.చంద్రమ్మ, కె.లక్ష్మి తదితరులు ఆమెను అభినందించారు. సత్యవతి మాట్లాడుతూ సంఘ అభివృద్ధితోపాటు మహిళా సంక్షేమానికి కృషిచేస్తానని అన్నారు.



సత్యవతిని అభినందిస్తున్న మహిళలు